ప్రజాభూమి

ఆదివారం, మే 24, 2026


## ప్రభుత్వ విప్ పదవికి జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా

ఈ మేరకు డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు తన రాజీనామా లేఖను సమర్పించారు. మరోవైపు రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో పవన్ కళ్యాణ్ శనివారం సమావేశమైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా తమపై వస్తున్న ఆరోపణలపై ఇద్దరు ఎమ్మెల్యేలు తమ వివరణ వినిపించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే శాసన సభలో విప్‌గా ఉన్న అరవ శ్రీధర్ తన విప్ పదవికి రాజీనామా పత్రాన్ని అందచేశారు. వ్యక్తిగత కారణాలతో విప్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు అరవ శ్రీధర్ తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలు, నెలకొన్న వివాదాలపై పవన్ కళ్యాణ్‌కు వివరణ ఇచ్చినట్లు తెలిసింది. కొన్ని రోజులుగా రైల్వేకోడూరుకు చెందిన ఓ మహిళ సామాజిక మాధ్యమాల్లో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మీద చేస్తున్న ఆరోపణల వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. తనను పెళ్లి చేసుకుంటానని అరవ శ్రీధర్ తనను నమ్మించి మోసం చేశారంటూ సామాజిక మాధ్యమాల్లో పలు సంచలన వీడియోలు విడుదల చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే కేసు నమోదై విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై మరికొన్ని రాజకీయపరమైన ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే అసెంబ్లీలో విప్ పదవికి అరవ శ్రీధర్ రాజీనామా చేసినట్లు తెలిసింది. అయితే రాజీనామా లేఖలో వ్యక్తిగత కారణాలతో అని పేర్కొన్నారు.

## గ్రీన్ కార్డ్ దరఖాస్తులకు కొత్త నిబంధనలు

ఇప్పటి వరకు విద్యార్థి, పర్యాటక, తాత్కాలిక ఉద్యోగ వీసాలపై అమెరికాలో ఉన్న విదేశీయులు అక్కడే ఉండి గ్రీన్ కార్డ్ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం ఉండేది. అయితే సవరించిన విధానం ప్రకారం, ఇకపై వారు తమ దేశాలకు తిరిగి వెళ్లి అక్కడి యూఎస్ కాన్సులేట్‌ల ద్వారా వలస ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అత్యవసర పరిస్థితులు లేదా ప్రత్యేక మినహాయింపులు ఉన్న సందర్భాల్లో మాత్రమే అమెరికాలో నుంచే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల ముఖ్యంగా విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు మరియు తాత్కాలిక వీసాలపై అమెరికాలో నివసిస్తున్న వేలాది మంది భారతీయులపై ప్రభావం పడే అవకాశం ఉందని వలస నిపుణులు పేర్కొంటున్నారు. గ్రీన్ కార్డ్ ప్రక్రియ మరింత సమయం తీసుకునే అవకాశముండటంతో పాటు, ప్రయాణ వ్యయాలు కూడా పెరిగే అవకాశం ఉందని వారు అంటున్నారు.

## బొగ్గు గనిలో గ్యాస్ పేలుడు




షాంగ్జీ ప్రావిన్స్‌లోని క్విన్యువాన్ కౌంటీలోని లిషునేయు బొగ్గు గనిలో శుక్రవారం తెల్లవారుజామున గ్యాస్ పేలుడు సంభవించింది, ఈ సమయంలో 247 మంది కార్మికులు భూగర్భంలో పని చేస్తున్నట్లు రాష్ట్ర బ్రాడ్కాస్టర్ సిసిటివి దృశ్యాల ఆధారంగా శనివారం సవరించిన టోల్స్ లో ధ్రువీకరించింది. '' ఈ ప్రమాదంలో 82 మంది మృతి చెందగా, తొమ్మిది మంది గల్లంతయ్యారు. మొదట రాష్ట్ర మీడియా సంస్థ జిన్హువా ప్రారంభంలో ఎనిమిది మంది చనిపోయినట్లు నివేదించింది. అయితే 200 మందికి పైగా కార్మికులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రస్తుతం మరణాల సంఖ్య పెరిగింది.చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ ఈ విపత్తుపై స్పందిస్తూ .... ఈ విషాదం మళ్లీ జరగకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిన్హువా ప్రకారం .... ప్రమాదానికి కారణాలేమిటి, కఠినమైన జవాబుదారీతనంపై సమగ్ర దర్యాప్తును ఆదేశించారు. గాయపడినవారికి చికిత్స చేయడంలో, శోధన, రెస్క్యూ కార్యకలాపాలను నిర్వహించడంలో అధికారులు "ఏ ప్రయత్నాన్ని విడిచిపెట్టవద్దు" అని పిలుపునిచ్చారు. శనివారం రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. గత రెండు దశాబ్దాలుగా బొగ్గు గని మరణాలను తగ్గించడంలో చైనా గణనీయమైన పురోగతిని సాధించింది. 2000ల ప్రారంభం నుండి మరింత కఠినమైన భద్రతా నిబంధనలు మెరుగైన కార్యాచరణ పద్ధతుల ద్వారా గ్యాస్ పేలుళ్లు, వరదలు వల్ల మరణాలలో గణనీయమైన తగ్గింపులను సాధించింది. అయితే, లిషేన్యు పేలుడు మిగిలి ఉన్న ప్రమాదాల బలమైన రిమైండర్ను సూచిస్తుంది. ఈ సంఘటన గత పదేళ్లలో చైనాలో నివేదించబడిన అత్యంత ఘోరమైన బొగ్గు గని విపత్తులలో ఒకటిగా పరిగణించబడుతుంది.

# రామచంద్రుడి లీలలే వేరుగా...?

ఆ ఆలయంలో ఇటీవల జరిగిన మహా కుంభాభిశేఖములో ఆలయ కార్యనిర్వహణాధికరి చేసిన కార్యం పై అనేక రకాల కబుర్లు అనోట ఈ నోట వింటుంటే కలికాలం అప్పుడే అంతము కానుందా అన్న సందేహం తో కన్నీటి పర్యంతం అవతున్నారు ఈశ్వరార్చకులు. ఈ క్షేత్రం సుమారు 2600 సంవత్సరాల నాటి చరిత్రను కలిగి ఉన్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారా తెలుస్తుంది.ఇక్కడ గర్భగుడిలో ఉన్న శివలింగం సుమారు క్రీ.పూ. 2వ-3వ శతాబ్దానికి చెందినది. ఈ లింగం సుమారు 5 అడుగుల ఎత్తు ఉండి, ఏడు వైపులా చెక్కబడి ఉంటుంది.ఈ లింగంపై రుద్రుడు (శివుడు) ఒక వేటగాడి రూపంలో, యక్షుడి భుజాలపై నిలబడి ఉన్నట్లు పురుషుని లింగ ఆకారంలో అరుదైన శిల్పం చెక్కబడి ఉంటుంది.పరశురాముడు ఈ ప్రదేశంలో శివుని పూజించాడని, అందుకే దీనికి పరశు రామేశ్వరాలయం అని పేరు వచ్చిందని ప్రతీతి.: ఈ ఆలయం శాతవాహన, చోళ, విజయనగర రాజుల కాలంలో పునర్నిర్మిం చబడిందని పురాణాల ద్వారా తెలియవస్తోంది.గుడిమల్లం, చరిత్ర, పురాణాలు మరియు ప్రత్యేకమైన శిల్పకళను చూడాలనుకునే వారికి ఒక అద్భుతమైన ప్రదేశం.. గుడిమల్లం ఒక చిన్న గ్రామం అయినప్పటికీ, ముందు భాగంలో శివుని నిలువెత్తు శిల్పం చెక్కబడి, స్పష్టంగా పురుషాంగ ఆకారంలో ఉన్న అతి పురాతనమైన లింగం ఇక్కడ ఉండటం వలన ఇది బాగా ప్రసిద్ధి చెందింది. ఇది శివునికి అంకితం చేయబడిన హిందూ దేవాలయమైన పరశురామేశ్వర ఆలయ గర్భగృహంలో ఉంది. ఇప్పటివరకు కనుగొనబడిన శివునికి సంబంధించిన లింగాలలో ఇది బహుశా రెండవ అతి పురాతనమైనది, మరియు దీని కాలాన్ని క్రీ.పూ. 2వ/1వ శతాబ్దం, లేదా క్రీ.పూ. 3వ శతాబ్దం, లేదా చాలా తరువాత, క్రీ.శ. 2వ శతాబ్దం, క్రీ.శ. 3-4వ శతాబ్దం గా నిర్ధారించారు .

హార్లే ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దం నుండి పల్లవ రాజవంశం కింద చేసిన శిల్పకళకు ముందు, ప్రాచీన దక్షిణ భారతదేశం నుండి మిగిలి ఉన్న "ఏకైక ప్రాముఖ్యత కలిగిన శిల్పం" 1954 నుండి భారత పురావస్తు శాఖ దీనిని సంరక్షిస్తోంది.

ఈ ఆలయం పేరు శాసనాలలో పరశురామేశ్వర ఆలయం అని ప్రస్తావించబడింది. పరశురామేశ్వర స్వామి ఆలయ గర్భగుడి ఒక చతురస్రాకార ప్రణాళికను కలిగి ఉంది, ఇది ఒక అగ్రభాగపు నిర్మాణంలో పొందుపరచబడింది.ఇంతటి ప్రాశస్త్యం, వైభవం, ప్రాముఖ్యత కలిగిన మహా ఆలయం కేవలం ఒక వ్యక్తి స్వార్థం, అనాలోచిత నిర్ణయాలు, అధికార దుర్వినియోగం, అహంకారపు పనుల వల్ల అత్యంత పురాతనమైన ఆలయ వైభవం అక్కడికె పరిమితం చేశారన్న ఆరోపణలు లేక పోలేదు.కారణం ఈ దేశానికి ఈ రాష్ట్రానికి హిందు దేవాలయలను అపవిత్రత కు నిలయంగా మార్చి వేస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖా గా ఏర్పడి అదర్మానికి నిదర్శనమై నిత్యం అనునిత్యం అపచారాలకు ఏమాత్రం జంకు లేకుండా చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పురాతన చరిత్ర కలిగిన ఆలయం అక్కడికే పరిమితం అయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఆ ఆలయ. ప్రాశస్త్యం, చరిత్ర,అక్కడి విశిష్టత ఆధ్యాత్మిక భావన, స్థలపురాణం ఇలా అనేకం ఇమిడి ఉండటమే...ఇందుకు ఆధారంగా ఈ పరసురామేశ్వరుడిని ప్రతి అరవై సంవత్సరాలకొక్కసారి స్వర్ణముఖీ నదీమ తల్లి భూగర్భ మార్గాన ప్రవేశించి శివాభిషేఖం చేస్తుందని భానుడి కిరణాలు ఆలయంలో ఉన్న నందీశ్వరుడు వెనుక భాగం నుండి పరసురామేశ్వర స్వామిని తాకుతాయని చెప్పబడుతూ ఉంది. ఒక్క చిన్న ఉదాహరణ తీసుకుంటే ఈ రోజు దేశ ప్రధాని గుజరాత్ సోమనాధ్ ఆలయంలో జరిగే పూజ కార్యక్రమంలో పాల్గొనన్ను సందర్భంగా యావత్ దేశం మొత్తం ప్రచారం కల్పించి ఆ ఆలయ విశిష్టత ను యావత్ హైన్దవ ప్రజానీకానికి తెలియజేసెల ప్రచారం జరుగుతోంది. మరి ఇంతటి చరిత్ర ఉన్న ఏకైక శివాలయంలో జరిగే మహాకుంభాషిశేఖం భేఖరి లడ్డును ప్రసాదంగా, కుళ్ళిన గోమూత్రం ను ఇచ్చి మాయ జేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దేవాదాయ ధర్మాదాయ శాఖా కార్యనిర్వాహక అధికారి రామచంద్రారెడ్డి తన ఉద్యోగ విరమణ సమయంలో లక్షల విరాళాలు సేకరించి ఆలయ శిఖరంకు ఉన్న కళాశాలను సున్నం గా తీసిపడేసి తూతూ మంత్రంగా మహా కుంభాభిషేఖం అన్న పేరుతో మహా కుంభ కోణం చేశారన్న ఆరోపణలు తరచూ వినాల్సిన పరిస్థితి అక్కడ నెలకొంది. ఆలయం అంటే భగవంతుడిని ఆరాధించే, దేవుడు నివాసం ఉండే పవిత్ర స్థలం. ఇది కేవలం విగ్రహ ప్రతిష్ట మాత్రమే కాదు, అనంతమైన శక్తికి కేంద్రం. జీవాత్మను పరమాత్మతో లయం చేసే పవిత్రమైన నివాస స్థలంగా దీనిని భావిస్తారు.నిర్మాణమనేది ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం దేవుని విగ్రహాలను ప్రతిష్టించి, నిర్మించిన పవిత్ర కట్టడం. ఆలయ శిఖరం అంటే దేవాలయం పైన ఉండే ఎత్తైన, అలంకరించబడిన టవర్ లేదా నిర్మాణ పైభాగం. ఇది సాధారణంగా గర్భగుడి (ప్రధాన దేవుడు ఉండే చోటు) పైన నిర్మించబడుతుంది మరియు ఉత్తర భారతదేశంలో 'శిఖర' అని, దక్షిణ భారతదేశంలో 'విమాన' లేదా 'గోపురం' అని పిలుస్తారు.నిర్మాణం పరిశీలిస్తే శిఖర పర్వత శిఖరాన్ని పోలి ఉంటుంది మరియు చాలా ఎత్తులో ఉంటుంది.ప్రాముఖ్యత తెలుసుకుంటే శిఖరాన్ని చూడటం (శిఖర దర్శనం) పాపాలను నశింపజేస్తుందని మరియు భగవంతుని పాదాలను దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందని నమ్ముతారు. ఇది దేవాలయ శిల్పకళా వైభవానికి, సాంప్రదాయానికి చిహ్నంగా నిలుస్తుంది.గోపురంపై ఉండే చిహ్నాలను బట్టి (త్రిశూలం, శంఖు, చక్రాలు) అది శివాలయమా లేక వైష్ణవ ఆలయమా అని గుర్తించవచ్చు.

మరి ఇలాంటి పవిత్రతను చూపించే ఆలయ శిఖరాన్ని కేవలము ఆధ్యాత్మిక చింతన లేని కట్టు బొట్టు వేషధారణ కలిగిన ఒక దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారి అంత హడావుడిగా ఆగమశాస్త్ర పండితుల నివేదిక లేకుండా ఈ పని ఎందుకు చేయాల్సి వచ్చిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పైగా ఆ శిఖరం తొలగింపులో తన ప్రమేయం లేదని కాకపోతే నూతన శిఖరాల మహా కుంభాభిశేఖ కార్యక్రమం కు విరాళాలు, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ని,స్థానిక ఎమ్మెల్యే ను ఆహ్వానం చేయడం, శృంగేరి పీఠాధిపతి ని ఆహ్వానించడం మాత్రం తానే చేసి నట్లు చెప్పక రావడం ఇక్కడ గమనార్హం.మరి శిఖరం తొలగింపు లో ప్రమేయం లేకుండానే ఆలయ జీర్ణోద్ధరణ లో ఏ ఆగమశాస్త్ర పండితుల సలహాలు సూచనలు తీసుకుని కార్యక్రమం నిర్వహించారా అన్న వాదం వినిపిస్తున్నాయి. అలా నిర్వహించిన వాటి పంచనామాలు ఎక్కడ ఉన్నాయి వైదిక కమిటీ నివేదికలు ఎవరు ఇచ్చారు... ఎలా ఇచ్చారు...ఏ ప్రామాణికాన్ని పరిగణనలోకి తీసుకుని ఇంతటి మహా కుంభాభిశేఖ కార్యక్రమం నిర్వహించారనేది ఇక్కడ ప్రధాన చర్చగా నడుస్తోంది. సమాజం హితం కానీ పనులు కానీ సమాజ హితం కోరి చేసే పనులను రెండింటిని ప్రజలకు అటు అధికారులకు తెలియజేసే బాద్యత గల పత్రికా వ్యవస్థలో పనిచేసే కొంతమంది పనికిమాలిన వ్యక్తులను అడ్డుపెట్టుకుని తాను దోచుకున్న దాంట్లో ఈ ముగ్గురుకి వాటాలు ఇస్తూ ఏదయినా పత్రిక వాస్తవాలు వెల్లడి చేసే ప్రయత్నం చేస్తే వారి మీద నిందాలాపణలు చేయిస్తూ పలు రకాలుగా చిన్నచూపు చూసేవాడాని ఈ మహా కుంభాభి శేఖం చేసి ఉద్యోగ విరమణ పొందిన ఈఓ రామచంద్రా రెడ్డి పై అనేక రకాల విమర్శలు వచ్చిపడుతున్నాయి.

.జరిగిన ఉత్సవాల తరువాత ,అది సున్నమా స్వర్ణమా అన్న అనుమానాలను నివృత్తి చేసి అసలు అక్కడ ఆగమశాస్త్ర నిబంధనలు సలహా సూచన మేరకే ఈ పూజాది ఇత్యాది కార్యక్రమం జరిగిందా లేదా అన్నది లోతయిన విచారణ జరిపించాలని పలువురు శివ భక్తులు కోరుకుంటుంటే తాను కూడా జర్నలిస్ట్ అవుతానని రెడ్డి కులం కాబట్టి కథనాలను ఆపాలని కంత్రీ మాటలు మాట్లాడే ఈ మాజీ కార్యనిర్వాహక అధికారికి అపచారాలకు అడ్డు రాలేదా ఈ కులము అన్న ఆరోపణలు కూడా అక్కడ వినిపిస్తున్నాయి. ఇక అక్కడ జరిగిన అపచారమో ఆచారమో ఆ పరసురామేశ్వర స్వామీ అమ్మవార్లే పసిగట్టాలని పలువురు భక్తులు ఆ స్వామి అమ్మవార్ల ను వేడుకుంటున్నారు.

# ఇది ఏడు కొండల స్వామి కటాక్షమా...?

ఇంతకీ ఎవరా వ్యక్తి అనే వివరాలలోకి వెళితే...డా మేడసాని మోహన్ ప్రముఖ అవధాని. సుమారు 600 పైగా అష్టావధానాలు చేశాడు. సహస్రావధానం, పంచ సహస్రావధానం కూడా చేసిన ఘనత ఆయనిది ప్రస్తుతం అతను తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించే అన్నమాచార్య ప్రాజెక్టుకు డైరెక్టరుగా వ్యవహరిస్తున్నాడు. స్వస్థలం చిత్తూరు జిల్లా, చంద్రగిరి మండలం, నడింపల్లి గ్రామం. ఎనిమిదో తరగతి నుంచే అతనికి తెలుగు, సంస్కృత సాహిత్యం మీద ఆసక్తి కలిగి శివానంద మౌని అనే అవధూత ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొంది విద్యార్థి దశ నుంచి యోగా సాధన చేసి జ్ఞాపకశక్తిని మెరుగు పరుచుకుని పదిహేనేళ్ళ వయసులో అవధానం చేసి పండితులచే ప్రశంసలందుకున్నారు. 1978 లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి తెలుగులో ఎం.ఏ పట్టా అందుకుని ఆ తరువాత మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి అన్నమాచార్య కీర్తనలపై పరిశోధన చేసి పీ.హెచ్.డీ పట్టా పొంది టీటీడీలో రీసెర్చ్ అసిస్టెంట్‌గా ప్రారంభమైన డాక్టర్ మేడసాని మోహన్ ప్రస్థానం, అనంతరం అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ స్థాయికి చేరింది. 2015లో అధికారికంగా పదవీ విరమణ పొందినప్పటికీ, ఆయన సేవలు అక్కడితో ముగియలేదు. వెంటనే వెంకటేశ్వర వాంగ్మయ ప్రాజెక్టుకు ప్రత్యేక అధికారిగా కొనసాగించడం అప్పట్లోనే ఉద్యోగ వర్గాల్లో చర్చకు దారి తీసింది. సాధారణంగా రిటైర్డ్ అధికారులకు సలహాదారుల స్థాయిలో బాధ్యతలు ఇస్తుంటారు. కానీ కీలక అధికార బాధ్యతలే వరుసగా అప్పగించడంతో భిన్నమైన ప్రశ్నలు రేకెత్తిస్తోంది.

ప్రస్తుత ప్రభుత్వ హయాంలో డాక్టర్ మేడసాని మోహన్‌ను తిరిగి అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారిగా నియమించడం, ఈ నిర్ణయం ద్వారా టీటీడీలో అనుభవజ్ఞుల పేరుతో పాత అధికారులను మళ్లీ కీలక స్థానాల్లోకి తీసుకొస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికే ఒక కీలక బాధ్యతలో కొనసాగుతున్న డాక్టర్ మేడసాని మోహన్‌కు తాజాగా హిందూ ధర్మప్రచార పరిషత్ (ఎణ్బూ) ఫుల్ అడిషనల్ ఇన్‌చార్జ్ సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పగించడం చర్చనీయాంశమైంది. జేఈవో వీరబ్రహ్మం 16-05-2026న జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా ఈ నియామకం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఒకే వ్యక్తికి వరుసగా రెండు కీలక పదవులు ఇవ్వడంపై పలువురు ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. డాక్టర్ మేడసాని మోహన్ ప్రస్తుతం 71వ సంవత్సర వయో భారంలో ఉన్నారని ఈ వయస్సులో టీటీడీకి సంబంధించిన రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగే ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను సమర్థవంతంగా పర్యవేక్షించగలరా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అధికార యంత్రాంగంలో చురుకుదనం, విస్తృత పర్యటనలు, సమన్వయం అవసరమయ్యే బాధ్యతలను ఉత్సాహవంతులైన యువ అధికారులకు ఇవ్వకుండా మళ్లీ రిటైర్డ్ అధికారులకే అప్పగించడం వెనుక ఉద్దేశ్యమేంటని ప్రశ్నిస్తున్నారు.

టీటీడీలో దశాబ్దాలుగా పనిచేస్తున్న అనేక మంది అధికారులు, పండితులు, పరిపాలనా సిబ్బంది ప్రమోషన్లు, అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే పదవీ విరమణ పొందిన వారినే మళ్లీ మళ్లీ కీలక స్థానాల్లో నియమించడం వల్ల యువతలో నిరుత్సాహం పెరుగుతోందని ఉద్యోగ సంఘాలు అంటున్నాయి. "ఇక్కడ ప్రతిభావంతులు లేరా?" అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది.

టీడీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ కీలక పదవుల్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికే అధిక ప్రాధాన్యం లభిస్తోందనే విమర్శలు మళ్లీ తెరపైకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.. డాక్టర్ మేడసాని మోహన్ నియామకం కూడా అదే కోణంలో చర్చకు దారి తీసిందన్న వాదనలు లేకపోలేదు . అధికార, పరిపాలనా, ధార్మిక ప్రాజెక్టులన్నింటిలోనూ ఒకే వర్గం ఆధిపత్యం పెరుగుతోందని కొందరు ఆరోపిస్తున్నారు.

అన్నమాచార్య ప్రాజెక్టు కేవలం ఒక సాంస్కృతిక విభాగం మాత్రమే కాదు. తెలుగు భక్తి సాహిత్య ప్రచారం, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తుంది. అదే విధంగా హెచ్‌డీపీపీ హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలకు కేంద్రబిందువుగా ఉంటుంది. ఇలాంటి రెండు కీలక బాధ్యతలు ఒకే వ్యక్తికి అప్పగించడం పరిపాలనా సమతుల్యతకు విరుద్ధమని కొందరు అభిప్రాయపడుతున్నారు.

టీటీడీ బర్డ్స్ హాస్పిటల్ డైరెక్టర్, ఎస్టేట్ ఆఫీసర్ వంటి పోస్టుల్లో కూడా అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకే అవకాశాలు కల్పిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నియామకాలలో పారదర్శకత కంటే రాజకీయ, సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తున్నారనే అభిప్రాయాలు ఉద్యోగ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

ప్రపంచ ప్రఖ్యాత ధార్మిక సంస్థ అయిన టీటీడీలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ప్రతిభ, అనుభవం, పరిపాలనా సామర్థ్యం ఆధారంగా నియామకాలు జరగాలే గానీ, సామాజిక వర్గాల ఆధారంగా అవకాశాలు కేంద్రీకృతం కావడం సరైంది కాదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

టీటీడీ కీలక నియామకాలపై ప్రభుత్వం, యాజమాన్యం స్పష్టమైన విధానం ప్రకటించాలని ఉద్యోగులు కోరుతున్నారు. రిటైర్డ్ అధికారులకు పదే పదే పదవులు ఇవ్వడం, ఒకే వర్గానికి ప్రాధాన్యం కల్పిస్తున్నారనే విమర్శలపై అధికారికంగా స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో ఈ అంశం మరింత పెద్ద వివాదంగా మారే అవకాశాలు ఉన్నాయని చర్చ జరుగుతోంది.

# గొడ్డలి పార్టీ సమాజానికి హానికరం- నెవర్ అగైన్

ఇల్ నెస్ నుంచి వెల్ నెస్ దిశగా ఏపీ అడుగులు వేస్తోందని సీఎం స్పష్టం చేశారు.

సంజీవని ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన సిటిజెన్ వెల్ నెస్ మిషన్ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరెటివ్ అనే మూడు సూత్రాల ఆధారంగా ఈ వ్యవస్థ పని చేస్తుందని సీఎం అన్నారు. ముందస్తుగా గుర్తించటం, వ్యాధి రాకముందే నివారణ, చికిత్సల ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడతామని స్పష్టం చేశారు. వ్యక్తిగత డిజిటల్ హెల్త్ రికార్డులను వైద్యులు నిరంతరం పర్యవేక్షించేలా ఈ వ్యవస్థ సేవలందిస్తుందని వెల్లడించారు. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన సంజీవని కార్యక్రమం... ఈ ఏడాది మార్చి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమల్లో ఉందని.... ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి ప్రకటించారు. 42 వైద్య పరీక్షలను ఇంటి వద్దే నిర్వహించి రిపోర్టులు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజారోగ్యానికి అవసరమైన ప్రతీ అంశాన్ని సంజీవని ప్రాజెక్టు ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. డాక్టర్ అప్పాయింట్మెంట్, వర్చువల్ కనెక్ట్ ద్వారా వైద్య సలహాలు, సంజీవని కార్డు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డుల పర్యవేక్షిస్తామని వివరించారు. త్వరలోనే ఏఐ డాక్టర్ ద్వారా వైద్య సేవలు పొందేలా చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

**వైద్యరంగానికి ఎక్కువ నిధులు** : వైద్య ఖర్చులు భరించలేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయని, ఆ ఇబ్బందులను తప్పించడానికే ప్రజా ప్రభుత్వం సంజీవనిలాంటి వినూత్న ప్రాజెక్టు తీసుకువచ్చిందని అన్నారు. రాష్ట్రంలో విద్య-వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అధిక ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. మెరుగైన ప్రజారోగ్యం కోసం ఉద్యమం చేపట్టామని అన్నారు. ఈసారి బడ్జెట్ లో వైద్యారోగ్య రంగానికి రూ.19,305 కోట్లు కేటాయించినట్టు వివరించారు. 15వ ఆర్థిక సంఘం నుంచి అత్యధికంగా రూ.2,601 కోట్ల ఆరోగ్య గ్రాంట్లు పొందిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద రాష్ట్రంలో పేదా ధనికా తేడా లేకుండా ప్రతీ ఒకొక్కరికి రూ. 2.50 లక్షల విలువైన వైద్య సేవలు అందిస్తామన్నారు. రూ. 25 లక్షల వరకూ ఎన్టీఆర్ వైద్య సేవ, సీఎం రిలీఫ్ ద్వారా వైద్య ఖర్చులు భరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. పేదలకు సైతం మెరుగైన వైద్యం అందించేందుకు... ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఖాళీలు భర్తీ చేస్తున్నామని వివరించారు. మంచి అలవాట్లు, ఆహారం, వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఆహారమే ఔషధం - వంటశాలే ఔషధ శాల అని మరోమారు సీఎం స్పష్టం చేశారు. ప్రజారోగ్యంతో పాటు వారి భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి వివరించారు.

**శ్రీశైలం మల్లన్న నుంచి తిరుపతి వెంకన్న వరకూ కృష్ణా నీరు** : సమాజంలో ప్రతీ ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించటంతో పాటు ప్రతీ నీటి బొట్టునూ సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. రాష్ట్రంలో సమర్థ నీటి నిర్వహణ ద్వారా జలనవరుల్ని కాపాడుతున్నామని... భూగర్భ జలాలు కూడా పెంచగలిగామని తెలిపారు. సముద్రంలో వృధాగా పోయే జలాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు అన్నింటినీ నింపగలిగామని వివరించారు. హంద్రీ-నీవా కాలువతో రాయలసీమ జిల్లాల్లోని చివరి ప్రాంతాలకు నీరు తీసుకెళ్లామని అన్నారు. అన్నమయ్య జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం తీసుకున్న చర్యలతో భూగర్భ జలాలు పెరిగాయని, ఈ కారణంగానే అక్కడ పచ్చదనం పెరిగి ఉష్ణోగ్రతలు తగ్గినట్టు నివేదికలు చెబుతున్నాయని సీఎం అన్నారు. ఎల్ నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో నమోదు అవుతున్నాయని పిడుగురాళ్లలో 49 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు అయ్యిందని అన్నారు. వర్షపాతం తక్కువ కురుస్తుందన్న అంచనాలు ఉన్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేసే సంకల్పంతో ఉన్నామని దీనిపై ఇప్పటికే క్యాలెండర్ విడుదల చేసినట్టు తెలిపారు. నీవా పనులు పూర్తి చేసి పూతలపట్టు మీదుగా చిత్తూరు వరకు కృష్ణా నీటిని తీసుకు వస్తామన్నారు. శ్రీశైలం మల్లన్న నుంచి తిరుపతి వెంకన్న వరకూ నీటిని తరలిస్తామని చెప్పారు. గాలేరు-నగరి కోడూరు వరకు, మల్లె మడుగు బాలాజీ రిజర్వాయర్- 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. సోమశిల, స్వర్ణముఖి లింక్ కెనాల్- జూన్ 2028 పూర్తి అవుతుందన్నారు.

**రాయలసీమ ఇక ఫైటర్ జెట్ల తయారీ కేంద్రం** : 23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని... రాష్ట్రంలోని 23 లక్షల మందికి యువతకు ఉద్యోగాలు వస్తాయని సీఎం స్పష్టం చేశారు. రాయలసీమలోని పుట్టపర్తిలో 5 జనరేషన్ యుద్ధ విమాన తయారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని... యుద్ధాల్లో పాల్గొనే జెట్ ఫైటర్ యుద్ధ విమానాల తయారీ కేంద్రంగా పుట్టపర్తి మారబోతోందని సీఎం అన్నారు. రాయలసీమను డిఫెన్స్ హబ్ గా చేస్తామన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, కర్నూలులో డ్రోన్, అనంతపురంలో ఏరోస్పేస్, స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ లాంటివి ఏర్పాటు కానున్నాయని వివరించారు. తిరుపతిలోనే త్వరలోనే బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ పరిశ్రమ ఏర్పాటు కాబోతోందన్నారు. రాయలసీమలో ఉక్కు పరిశ్రమ, సిమెంట్ ఫ్యాక్టరీలతో పాటు వచ్చే నెల కర్నూల్లో బంగారం ఉత్పత్తి చేసే గనుల్ని కూడా ప్రారంభించబోతున్నట్టు సీఎం తెలిపారు. రూ. 1 లక్ష కోట్లతో రాయలసీమలో ఉద్యాన పంటలను అభివృద్ధి చేస్తాం. ప్రభుత్వం నుంచి రూ.40 వేల కోట్లు, రూ. 60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా వస్తాయన్నారు. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా గ్యాస్ కొరత, పెట్రోలు డీజిల్ ధరలు పెరిగినా... సమస్య తాత్కాలికమేనని అన్నారు. మహిళల కోసం కూటమి సర్కారు తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం 2 లాంటి పథకాలు అమలు చేసిందన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ తో పాటు చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

**గొడ్డలి పార్టీ గంగవెర్రులెత్తుతోంది** : రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ కావటంతో పాటు కూటమి చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులను చూసి గొడ్డలి పార్టీ గంగవెర్రులెత్తుతోందని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రజల ప్రాణాలు కాపాడే రాజకీయాలు ఒకవైపు ప్రజల్ని భయపెట్టే మోసం చేసే రాజకీయాలు ఇంకోవైపు ఉన్నాయని ప్రజలు జాగ్రత్తగా గమనించాలని అన్నారు. నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్న వ్యక్తులు మీడియా ముందుకొచ్చి మంచోడినంటూ మాటలు చెబుతున్నారని.. ఇది గొడ్డలి పార్టీ నైజమని అన్నారు. వైసీపీ చేసిన 11 నిర్వాకాలను, అరాచక ఘటనలను సీఎం ప్రజలకు వివరించారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీలకు చోటులేదని..సమాజానికి గొడ్డలి పార్టీ హానికరమని.. గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్ అంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ అంశాలపై సీఎం మాట్లాడుతూ.. 1.వివేకా హత్యలో నాటకాలు ఆడారు, నంగనాచి కబుర్లు చెప్పారు - అంతిమ లబ్దిదారు ఎవరనేది...ప్రతి ఒక్కరికీ తెలుసు. 2.కోడికత్తి డ్రామా... గులకరాయి డ్రామా ప్రజలందరికీ జ్ఞాపకం ఉంది. ప్రజలను మోసం చేసే ఎత్తుగడ, దుర్మార్గానికి పరాకాష్ట. 3.దళిత డ్రైవర్ సుబ్రమణ్యం హత్య, డోర్ డెలివరీ చేసిన నిందితుడికి అండదండలు ఇచ్చారు. 4.మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్ పై పై దాడి చేశారు, వేధించి ప్రాణాలు తీశారు. 5.కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు వేశారు. ఆస్తి ఇవ్వకుండా తల్లికి, చెల్లికి అన్యాయం చేశారు. ఇంట్లో న్యాయం చేయకుండా బయట ఎలా న్యాయం చేస్తాడు. 6. హిందూ దేవుళ్లపై దాడులు చేశారు. అపవిత్ర కార్యక్రమాలు, కుట్రలు. తప్పుడు ప్రచారాలు చేశారు. 7. పోలవరం, అమరావతి, పెట్టుబడులు, అభివృద్ధిపై గొడ్డలి పార్టీ వేటు వేసింది. 8.నందం సుబ్బయ్య, చంద్రయ్య, జల్లయ్యల పీకలు కోసి నడిరోడ్డుపై చంపేసి రక్తదాహం తీర్చుకున్నారు. 9.గంజాయి బ్యాచ్ లకు ప్రోత్సాహం ఇచ్చారు. వాళ్ల కార్యకర్తలు రప్పా రప్పా రంకెలు వేశారు. జంతు రక్తంతో కటౌట్ కు అభిషేకాలు చేశారు. 10. కారు కింద వారి పార్టీ కార్యకర్త సింగయ్యను తొక్కించారు... కడపలో పెద్ద దస్తగిరిని చంపేశారు. 11.కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుకు రోజుకో నాటకం. పాస్టర్లతో దాడి డ్రామాలు చేస్తూనే ఉన్నారు. " అని సీఎం వ్యాఖ్యానించారు. 5 ఏళ్ల పాటు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి నిద్ర లేకుండా చేశారు. ప్రజలకు నరకం చూపించారన్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తనను అరెస్టు చేసి జైల్లో పెట్టారని ఆరోపించారు. ప్రజలందరిలోనూ భయాందోళనలు కల్పించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే స్వేచ్ఛ కల్పించామని సీఎం స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజా వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళి ఇతర ప్రజాప్రతినిధులు, వైద్యారోగ్యశాఖ, చిత్తూరు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మంత్రి కొల్లు రవీంద్ర చిత్తశుద్ధితోనే ఇండోర్ స్టేడియం అభివృద్ధి

**మీడియా కథనాలకు తక్షణమే స్పందించిన మంత్రి, కలెక్టర్**
**రూపకల్పన దశలో అంచనాలు.. స్టేడియంలో అధికారుల పరిశీలన**
**శిక్షణ పేరుతో అక్రమ వసూళ్లపై కలెక్టర్ విచారణ జరపాలి: పి.వి. ఫణి కుమార్ డిమాండ్**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం ఇండోర్ స్టేడియం అభివృద్ధికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అత్యంత చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్ స్పష్టం చేశారు. స్టేడియంలో వసతుల కొరతపై ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలకు మంత్రి కొల్లు రవీంద్ర తక్షణమే స్పందించారని ఆయన తెలిపారు. ఈ విషయమై మంత్రి జిల్లా కలెక్టర్ బాలాజీతో మాట్లాడగా, కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ అధికారులు ఇండోర్ స్టేడియంను సందర్శించి అభివృద్ధి పనులకు సంబంధించిన కొలతలు, అంచనాలను (Estimates) సిద్ధం చేశారు.అధికారుల సంయుక్త పరిశీలనజిల్లా క్రీడా సాధికార సంస్థ అధికారి కె. ఝాన్సీ లక్ష్మి పర్యవేక్షణలో.. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పి. జ్వాలాదీప్తి, మున్సిపల్ టౌన్ సర్వేయర్ కలిసి శనివారం ఇండోర్ స్టేడియంలో విస్తృత సర్వే నిర్వహించారు. స్టేడియం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, లోపల బరంతు, ఆధునిక టాయిలెట్స్, అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే క్రీడాకారులకు, క్రీడలను వీక్షించేం దుకు వచ్చే ప్రేక్షకులు కూర్చునేందుకు అవసరమైన బల్లల ఏర్పాటు తదితర మౌలిక వసతుల కల్పనకు గాను మున్సిపల్ అధికారులు పక్కా ప్రణాళికతో అంచనాలు రూపొందిస్తున్నారు.గత ప్రభుత్వంలో దోపిడీ.. కూటమి ప్రభుత్వంలో ప్రగతిఈ సందర్భంగా ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేత పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం ఇండోర్ స్టేడియంను కేవలం ఒక 'ఎలక్షన్ స్టంట్' లాగా నిర్మించి, నిధులు దోచుకుందని మండిపడ్డారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక శ్రద్ధతో, చెరువులా మారిన స్టేడియం ప్రాంగణంలో మెరక తోలించి చదును చేయించారని గుర్తుచేశారు. మంత్రి సహకారంతోనే కొన్ని అత్యవసర పనులు పూర్తి చేయించి, ఇక్కడ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను సైతం విజయవంతంగా నిర్వహించిన సంగతి క్రీడాకారులకు, స్థానిక ప్రజలందరికీ తెలుసన్నారు. నేడు అధికారులు అంచనాలు వేయడానికి రావడమే మంత్రి గారి చిత్తశుద్ధికి నిదర్శనమని, ఖచ్చితంగా ఆయన సారథ్యంలో ఇండోర్ స్టేడియం సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.డిజిటల్ వసూళ్లపై విచారణ జరపాలి..ఇదే సమయంలో స్టేడియంలో జరుగుతున్న కొన్ని అక్రమాలను ఫణి కుమార్ నిలదీశారు. స్టేడియంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారుల నుండి నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, వాటికి ఎలాంటి రశీదులు ఇవ్వకుండా.. వ్యక్తిగత నంబర్లకు ఫోన్ పే చేయించుకుంటున్నారని క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు తమ దృష్టికి తెచ్చినట్లు పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఉన్నత స్థాయి ఎంక్వయిరీ జరిపించాలని, అవినీతికి పాల్పడిన సంబంధిత అధికారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మచిలీపట్నం నియోజకవర్గంలో క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి, గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, మంత్రి కొల్లు రవీంద్ర పనిచేస్తున్నారని ఫణి కుమార్ పునరుద్ఘాటించారు.





# భూసార రక్షణకు పచ్చిరొట్ట ఎరువులు ఎంతో మేలు

**బొర్రపోతుపాలెం ఆర్బీకేలో 50 శాతం సబ్సిడీపై విత్తనాల పంపిణీ**
**మండలానికి 260 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా**
**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచెనాని**

మచిలీపట్నం ప్రజాభూమి రూరల్

భూసారాన్ని పెంచుకోవడానికి, యూరియా వాడకాన్ని తగ్గించుకోవడానికి రైతులంతా జీలుగా, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయాలని మాజీ ఎంపీపీ, మచిలీపట్నం మండల టీడీపీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం మచిలీపట్నం మండలం బొర్రపోతుపాలెం గ్రామంలోని రైతు సేవా కేంద్రం (ఆర్బీకే)లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులు పచ్చిరొట్ట విత్తనాలను చల్లి, పూత దశకు రాకముందే దుక్కిలో కలియదున్నడం ద్వారా భూమికి అవసరమైన నత్రజని అందుతుందని తెలిపారు.ఆర్బీకేలలో పచ్చిరొట్ట విత్తనాలు సిద్ధంవిశిష్ట అతిథిగా విచ్చేసిన మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని నాని మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు కావలసినంత పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేస్తోందని, రైతులంతా స్థానిక రైతు సేవా కేంద్రాలను సంప్రదించి సబ్సిడీపై వీటిని పొందాలని కోరారు. ఇప్పటివరకు మచిలీపట్నం మండలానికి ఏపీ సీడ్స్ ద్వారాజీలుగా 130 క్వింటాళ్లుపిల్లిపెసర 100 క్వింటాళ్లుజనుము 30 క్వింటాళ్లుమొత్తంగా 260 క్వింటాళ్ల విత్తనాలను వివిధ ఆర్బీకేలకు సరఫరా చేసినట్లు ఆయన వెల్లడించారు.ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి వ్యవసాయ క్లస్టర్ ఇంచార్జ్ తలారి సోమశేఖర్ మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వాడకాన్ని క్రమంగా తగ్గిస్తూ, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని, అప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని సూచించారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీమతి కుక్క ప్రభావతి మాట్లాడుతూ.. తాను స్వయంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లోనే సాగు చేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు తోటి రైతులకు వివరించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో పోతేపల్లి మధు, బుద్దాలపాలెం సొసైటీ ప్రెసిడెంట్ కొక్కు లక్ష్మణరావు, టీడీపీ ఇంచార్జ్ లు వర్ణం సునీల్, కాగిత శ్రీరామ్, మచిలీపట్నం మండల వ్యవసాయ అధికారి ఎం. రామ్ కుమార్, వ్యవసాయ అసిస్టెంట్లు మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీస్తు రక్షణ సువార్త సభలతో పులకించిన జొన్నలవారి మోడీ

**రెండవ రోజు రాత్రి ముగింపు సభకు పోటెత్తిన భక్తులు..**
**దైవజనులు పాస్టర్ దినేష్ శక్తివంతమైన వాక్యోపదేశం..**



మచిలీపట్నం/ రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని జొన్నల వారి మోడీ గ్రా మంలో (ఫుల్ గాస్పల్ చర్చిస్ ఆఫ్ ఇండియా) స్థానిక షాలెం ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో నిర్వ హించిన క్రీస్తు రక్షణ సువార్త సభలు దేవుని నామము నకు మహి మార్థంగా, అత్యంత వైభవంగా జరిగాయి. రెండు రోజుల పాటు ఆధ్యా త్మిక ఉత్తేజంతో సాగిన ఈ సభల ముగింపు రాత్రి వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చా రు.ఆకట్టుకున్న క్వయర్ గీతాలుసభ ప్రారంభంలో స్థానిక షాలెం ప్రార్థన మం దిరం క్వయర్ (గాయక బృందం) వారు ఆలపించిన సుమధుర కీర్తనలు విశ్వా సులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత జరిగిన శక్తివంతమైన స్తుతి ఆరాధ న తో సభా ప్రాంగణ మంతా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఆధ్యాత్మిక వర్తమానం మనం ఎలా ఉండాలి?ఈ ముగింపు సభలో ప్రత్యేక దైవసందేశాన్ని అందించడానికి రేపల్లె ప్రాంతం నుండి ప్రముఖ దైవజ నులు పాస్టర్ దినేష్ ఆయన బైబిల్ గ్రంథం నుండి పలు ఆసక్తికరమైన అంశా లను ప్రస్తావిస్తూ విశ్వాసులకు అర్థమయ్యే రీతిలో శక్తివంతమైన వాక్యాన్ని బోధించారు.

దేవునితో రహస్యం:ప్రతి విశ్వాసి దేవునితో వ్యక్తిగతంగా, రహస్యంగా గడపవలసిన ఆవశ్యకతను వివరించారు.రాహేలు ఉదాహరణ రాహేలు తన తండ్రి ఇంటి నుండి విగ్రహాన్ని రహస్యంగా తెచ్చి, దాచిపెట్టుకోవడం ద్వారా చివరికి మరణాన్ని ఎలా కొనితెచ్చుకుందో గుర్తుచేస్తూ.. పాపానికి చోటు ఇవ్వకూడదని హెచ్చరించారు. రాహాబు అనే వేశ్య దేవుని సేవకులైన వేగులవారిని రహస్యంగా దాచిపెట్టి, కాపాడటం ద్వారా.. తాను, తన కుటుంబం, తన వంశం మొత్తం ఎలా రక్షించబడ్డారో వివరించారు.ఈ సంఘటనలను ఉదాహరణగా చూపి స్తూ.. ప్రస్తుత కాలంలో క్రైస్తవులమైన మనము ఎలా జీవించాలి? దేవునికి ఎలా నమ్మకంగా ఉండాలి? అనే విషయాలను పాస్టర్ దినేష్ సవివరంగా, హృద యాలకు హత్తుకునేలా వివరించారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు – ప్రేమ విందుఈ ముగింపు సభకు తాళ్లపాలెం పంచాయతీ పరిసర ప్రాంతాల నుండే కాక, సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు, సేవకులు, సంఘ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సభకు విచ్చేసిన భక్తులందరికీ షాలెం ప్రార్థన మందిర సంఘస్తులు ఎంతో ప్రేమతో 'ప్రేమ విందు' (భోజన వసతి) ఏర్పాటు చేశారు. సభలు అత్యంత విజయవంతం కావడంతో దేవునికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# నేటితరాన్ని క్రీడల దిశగా ప్రోత్సహించటం శుభ పరిణామం





**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**సజ్జా చలపతిరావు ఆధ్వర్యంలో క్రికెట్ కిట్స్ బహుకరణ**

అవనిగడ్డ / చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి

నేటితరం యువతను, పిల్లలను క్రీడల దిశగా ప్రోత్సహించటం శుభ పరిణామం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం చల్లపల్లిలో మాజీ సర్పంచ్ సజ్జా వెంకటేశ్వరరావు స్వగృహంలో గ్రామ ప్రముఖులు సజ్జా చలపతిరావు ఆధ్వర్యంలో రూ.35వేలు వ్యయంతో గ్రామానికి చెందిన పది క్రికెట్ టీంలకు ఎమ్మెల్యే చేతులమీదుగా క్రికెట్ కిట్స్ బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు, యువకులు సెల్ ఫోన్లకు అతుక్కుపోతున్న ఈరోజుల్లో దేహ ధారుఢ్యం అందించే క్రికెట్, షటిల్ ఆటల దిశగా నేటితరాన్ని తీర్చిదిద్దుతున్న సజ్జా చలపతిరావు అభినందనీయులు అన్నారు. ఇటీవల స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా పది రోజుల పాటు క్రికెట్, షటిల్ పోటీలు, రెండు రోజులపాటు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించిన చలపతిరావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజయవంతం చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, సజ్జా వెంకటేశ్వరరావు, సజ్జా చలపతిరావులను క్రికెట్, షటిల్ క్రీడాకారులు ఘనంగా సత్కరించి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాసరావు, పైడిపాముల స్వప్న, నీటి సంఘం అధ్యక్షుడు గొరిపర్తి సుబ్బారావు, సహకార సంఘ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, కో ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, మాజీ సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, వాసిరెడ్డి ఫణి, కొడాలి మురళీ, రావి చిట్టి, కోట సత్యం, కోట పద్మావతి, కొక్కిలిగడ్డ నవీన్, కొడాలి ఏలీయా, కొడాలి బాబూరావు, బెల్లంకొండ అర్జునరావు (చిలక), పినిశెట్టి నిరంజన్, గోల్కొండ డేవిడ్, మిరియాల జితేంద్ర, షేక్ సిలార్, అన్నపరెడ్డి శ్రీనమ్మ, బత్తుల ప్రసాద్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలి నడకన కలెక్టరేట్లో సమావేశానికి హాజరైన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

స్వచ ఆంధ్ర " కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ లో కి కాలినడక లేదా సైకిల్ పై రావాలి అని జిల్లా కలెక్టర్ వారి పిలుపుమేరకు కలెక్టరేట్లో నిర్వహించిన దిశ సమావేశానికి కలెక్టరేట్ ప్రధాన గేటు నుండి మీటింగ్ హాల్ వరకు కాలినడకని వచ్చిన మచిలీపట్నం పార్లమెంట్ శాసనసభ్య లు వల్లభనేని బాలశౌరి,అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ



ప్రసాద్, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము,డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ.

# కానూరును పూర్తి ప్రకృతి వ్యవసాయ గ్రామంగా మారుద్దాం



**రైతు సేవా కేంద్రంలో అవగాహన సదస్సు**
**ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఆవుల కొనుగోలుకు బ్యాంకు రుణాలు**
**కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**

మచిలీపట్నం ప్రజాభూమి రూరల్

చిలీపట్నం మండలం జి. కానూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రం (ఆర్బీకే) వద్ద ప్రకృతి వ్యవసాయంపై శనివారం ఉదయం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ప్రకృతి వ్యవసాయం విశిష్టతను రైతులకు వివరించారు.ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. కానూరు గ్రామంలోని ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయా లని పిలుపుని చ్చారు. రసాయన ఎరువుల వాడకం వల్ల క్యాన్సర్ లాంటి భయంకరమైన వ్యాధులు ప్రబలుతున్నాయని, వాటి బారి నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అందరూ ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను పండించి, తీసుకోవాలని సూచించారు.పీఎండీఎస్ (PMDS) సాగుతోనే భూసార రక్షణరైతులంతా మొదటగా పొలాల్లో పీఎండీఎస్ (ముందస్తు రుతుపవన పొడి విత్తన సాగు) పద్ధతిలో విత్తనాలు చల్లాలని పిలుపునిచ్చారు. కానూరు గ్రామాన్ని పూర్తి ప్రకృతి వ్యవసాయ గ్రామంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఆవులు కావలసి వస్తే, బ్యాంకు మేనేజర్ తో మాట్లాడి లోన్లు వచ్చేలా పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గోపు సత్యనారాయణ చేతుల మీదుగా రైతులకు నవధాన్యాల కిట్లను పంపిణీ చేశారు.ఎన్ఎంఎన్ఎఫ్ (NMNF) కింద కానూరు ఎంపికప్రకృతి వ్యవసాయ సిబ్బంది (ఎన్ఎఫ్ఏ) నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతి రైతు పీఎండీఎస్ పద్ధతిని పాటించడం వల్ల నేలకు కావలసిన అన్ని రకాల పోషకాలు అందుతాయని, తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించి రాబడి పెంచుకోవచ్చని వివరించారు. ఈ ఏడాది కానూరు గ్రామాన్ని ఎన్ఎంఎన్ఎఫ్ (నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్) లో భాగంగా పూర్తి ప్రకృతి వ్యవసాయ గ్రామంగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

విత్తన గుళికల తయారీపై అవగాహన:ఈ సందర్భంగా రైతులకు స్వయంగా విత్తన గుళికలు (సీడ్ బాల్స్) ఏ విధంగా తయారు చేయాలి, వాటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటనే విషయాలపై ప్రత్యక్షంగా చేసి చూపిస్తూ అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ అవగాహన సదస్సులో పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్, వీఆర్వో సుబ్బయ్య దాస్, దివి మహేష్, గణపబతుల చోడమనిరావు, సిదిరెడ్డి పాండురంగారావు, జొన్నల వెంకటేశ్వరావు, జొన్నల వెంకన్న, కమ్మగట్టి అశోక్, కందుల రామలింగేశ్వరరావు, దివి కృష్ణ, బొట్ల రాజేష్, విజయ్, స్వర్ణ, గ్రామ సిబ్బంది, బుక్ కీపర్స్, అంగన్వాడీ సిబ్బంది, విలేజ్ క్లినిక్ సిబ్బంది, ఎఫ్ఎంటీ ఉమా లక్ష్మీకాంతం, ఐసిఆర్పిలు మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి కొల్లు రవీంద్ర చిత్తశుద్ధితోనే ఇండోర్ స్టేడియం అభివృద్ధి

**మీడియా కథనాలకు తక్షణమే స్పందించిన మంత్రి, కలెక్టర్**
**రూపకల్పన దశలో అంచనాలు.. స్టేడియంలో అధికారుల పరిశీలన**
**శిక్షణ పేరుతో అక్రమ వసూళ్లపై కలెక్టర్ విచారణ జరపాలి: పి.వి. ఫణి కుమార్ డిమాండ్**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం ఇండోర్ స్టేడియం అభివృద్ధికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అత్యంత చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్ స్పష్టం చేశారు. స్టేడియంలో వసతుల కొరతపై ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలకు మంత్రి కొల్లు రవీంద్ర తక్షణమే స్పందించారని ఆయన తెలిపారు. ఈ విషయమై మంత్రి జిల్లా కలెక్టర్ బాలాజీతో మాట్లాడగా, కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ అధికారులు ఇండోర్ స్టేడియంను సందర్శించి అభివృద్ధి పనులకు సంబంధించిన కొలతలు, అంచనాలను (Estimates) సిద్ధం చేశారు.అధికారుల సంయుక్త పరిశీలనజిల్లా క్రీడా సాధికార సంస్థ అధికారి కె. ఝాన్సీ లక్ష్మి పర్యవేక్షణలో.. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పి. జ్వాలాదీప్తి, మున్సిపల్ టౌన్ సర్వేయర్ కలిసి శనివారం ఇండోర్ స్టేడియంలో విస్తృత సర్వే నిర్వహించారు. స్టేడియం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, లోపల బరంతు, ఆధునిక టాయిలెట్స్, అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే క్రీడాకారులకు, క్రీడలను వీక్షించేం దుకు వచ్చే ప్రేక్షకులు కూర్చునేందుకు అవసరమైన బల్లల ఏర్పాటు తదితర మౌలిక వసతుల కల్పనకు గాను మున్సిపల్ అధికారులు పక్కా ప్రణాళికతో అంచనాలు రూపొందిస్తున్నారు.గత ప్రభుత్వంలో దోపిడీ.. కూటమి ప్రభుత్వంలో ప్రగతిఈ సందర్భంగా ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేత పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం ఇండోర్ స్టేడియంను కేవలం ఒక 'ఎలక్షన్ స్టంట్' లాగా నిర్మించి, నిధులు దోచుకుందని మండిపడ్డారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక శ్రద్ధతో, చెరువులా మారిన స్టేడియం ప్రాంగణంలో మెరక తోలించి చదును చేయించారని గుర్తుచేశారు. మంత్రి సహకారంతోనే కొన్ని అత్యవసర పనులు పూర్తి చేయించి, ఇక్కడ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను సైతం విజయవంతంగా నిర్వహించిన సంగతి క్రీడాకారులకు, స్థానిక ప్రజలందరికీ తెలుసన్నారు. నేడు అధికారులు అంచనాలు వేయడానికి రావడమే మంత్రి గారి చిత్తశుద్ధికి నిదర్శనమని, ఖచ్చితంగా ఆయన సారథ్యంలో ఇండోర్ స్టేడియం సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.డిజిటల్ వసూళ్లపై విచారణ జరపాలి..ఇదే సమయంలో స్టేడియంలో జరుగుతున్న కొన్ని అక్రమాలను ఫణి కుమార్ నిలదీశారు. స్టేడియంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారుల నుండి నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, వాటికి ఎలాంటి రశీదులు ఇవ్వకుండా.. వ్యక్తిగత నంబర్లకు ఫోన్ పే చేయించుకుంటున్నారని క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు తమ దృష్టికి తెచ్చినట్లు పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఉన్నత స్థాయి ఎంక్వయిరీ జరిపించాలని, అవినీతికి పాల్పడిన సంబంధిత అధికారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మచిలీపట్నం నియోజకవర్గంలో క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి, గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, మంత్రి కొల్లు రవీంద్ర పనిచేస్తున్నారని ఫణి కుమార్ పునరుద్ఘాటించారు.



## దేవరపల్లిలో రూ.15 కోట్లతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్

- 25న సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన.
- గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి
- ఎమ్మెల్యే బందారు సత్యానందరావు.

ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట.

గ్రామీణ ప్రాంతాల్లో సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కొత్తపేట ఎమ్మెల్యే బందారు సత్యానందరావు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 పారిశ్రామిక పార్కుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలనే సంకల్పంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావుల పాలెం మండలం దేవరపల్లి గ్రామంలో రూ.15 కోట్ల వ్యయంతో 3.30 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక సదుపాయాలతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ నెల 25వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ఈ ప్రాజెక్టుకు శంకు



స్థాపన చేయనున్నారని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే బందారు సత్యానందరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు చిన్నతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 25న జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో ప్రజలు, యువత, వ్యాపారవేత్తలు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## రొయ్యల రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి : కె. శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతిదారులు, మేత తయారీదారులు సిండికేట్‌గా మారి రొయ్యల ధరలను తగ్గించి రైతులను నష్టపరుస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ విమర్శించారు. శనివారం ఏలూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 10 రోజుల్లో రొయ్యల ధరలు కిలోకు రూ.30-40 వరకు తగ్గడంతో రైతులు ఎకరాకు లక్ష రూపాయల వరకు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 5.75 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతుండగా, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనే 2.6 లక్షల ఎకరాలు ఉన్నాయని తెలిపారు. ట్రంప్ సుంకాలు, అంతర్జాతీయ పరిస్థితులు, ఇప్పుడు సిండికేట్ వ్యాపారం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రొయ్యల ఫీడ్, సీడ్ ధరలు పెరగడం, నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులో లేకపోవడం వల్ల రైతుల భారం మరింత పెరిగిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఆక్వా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఏలూరును స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దుదాం

### -ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరును పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని 30 రోజుల పాటు నిర్వహించనున్నారు. ఏలూరు 3వ డివిజన్ నవాబ్‌పేట కమ్యూనిటీ హాల్ రోడ్డులో నిర్వహించిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చంటి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం రహదారులపై పేరుకుపోయిన చెత్తను స్వయంగా తొలగించారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టణాల్లో విజిబుల్ క్లీనింగ్ లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి మూలమని, ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, తహశీల్దార్ గాయత్రీ దేవి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఏలూరు వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగ అధ్యక్షుడిగా కొమ్మోజు ప్రేమ్ కుమార్ నియామకం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ మామిళ్లపల్లి జయప్రకాష్ (జేపీ) ఆధ్వర్యంలో ఏలూరు నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షుడిగా కొమ్మోజు ప్రేమ్ కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి, నాయకత్వానికి కొమ్మోజు ప్రేమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, సోషల్ మీడియా మరియు ఐటీ విభాగాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూత్తులపాటి వంశీ, శివ, టి. దుర్గ ప్రసాద్, ఉమా, మోరు విజయ్, జె. వెంకట రత్నం, గోరింకా షన్ను తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య హానికర కలుపు మందుపై తాత్కాలిక నిషేధం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆరోగ్యానికి హానికరంగా భావిస్తున్న పారాక్వాట్ డై క్లోరైడ్ 24 శాతం కలుపు మందు మరియు దాని అనుబంధ రూపాల అమ్మకం, పంపిణీ, వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం 60 రోజుల తాత్కాలిక నిషేధం విధించినట్లు మండల వ్యవసాయాధికారి జె. భవాని తెలిపారు. ఈ నెల 22వ తేదీ నుంచి నిషేధం అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. ఆగిరిపల్లి మండలంలోని పురుగు మందుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేసి, నిల్వలో ఉన్న సుమారు 945 లీటర్ల కలుపు మందు విక్రయాలు నిలిపివేయాలని డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. నిషేధ కాలంలో ఎవరూ ఈ మందును అమ్మకూడదని, రైతులు వినియోగించవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### కాకినాడ జేఎన్టీయూలో ఎన్ సి సి క్యాడెట్లకు

## రోడ్డు భద్రత మరియు సైబర్ నేరాలపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

కాకినాడ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాకినాడ జేఎన్టీయూ అలుమ్ని స్టేడియం వేదికగా 9 ఏ ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్) ఎన్ సి సి క్యాడెట్లకు రోడ్డు భద్రత మరియు సైబర్ నేరాలపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా రోడ్డు ప్రమాద బాధితులకు ప్రభుత్వం అందించే ఒక లక్ష యాభై వేల రూపాయల వరకు ఉచిత నగదు రహిత చికిత్స, ప్రమాదానికి గురి అయిన 7 రోజుల లోపు చికిత్సకు అర్హులని పి ఎం రాహత్ పథకం గురించి తెలియజేశారు. హెల్మెట్




ధరించడం యొక్క ఆవశ్యకత, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్ మరియు మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలతో పాటు జీబ్రా లైన్స్ లేని చోట రోడ్డు దాటే విధానం ట్రాఫిక్ గుర్తుల ప్రాధాన్యతను డిజిటల్ తరగతుల ద్వారా వివరించారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి



ప్రయాణించరాదని, ఈవ్ టీజింగ్ నిషేధాన్ని మరియు మహిళల భద్రతపై అవగాహన కల్పిస్తూనే ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ఆన్లైన్ మోసాలు ఫేక్ లోన్స్, ఆన్లైన్ జాబ్స్ మరియు డిజిటల్ అరెస్టుల వంటి సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మరియు అత్యవసర సమయాల్లో 112 మరియు 1930




అలాగే 1972 నంబర్లను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్ ఎన్ సి సి గ్రూప్ కెప్టెన్ పి ప్రవీణ్ బాబు, ట్రాఫిక్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ బి. సత్యనారాయణ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వేదికపై నాయుడుపేట వాసుకి అరుదైన గౌరవం

### పుదిచ్చేరిలో గూడూరు కిషోర్ కుమార్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

పుదుచ్చేరి లోని హోటల్ అన్నమలై ఇంటర్నేషనల్‌లో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ అవార్డ్ సెర్మినీ - 2026 కార్యక్రమంలో నాయుడుపేటకు చెందిన ప్రముఖ సామాజిక సేవకులు గూడూరు కిషోర్ కుమార్ సోషల్ సర్వీస్ విభాగంలో గౌరవ డాక్టరేట్ పురస్కారం ప్రదానం చేయబడింది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు - తిరుపతి ఉమ్మడి జిల్లాలోని నాయుడుపేటకు చెందిన గూడూరు కిషోర్ కుమార్ సాధారణ కుటుంబం నుంచి ఎదిగి, తన సేవా ప్రస్థానాన్ని సమాజ సేవతో ప్రారంభించారు. ఆర్యవైశ్య సంఘంలో సభ్యునిగా సేవలందిస్తూ, అనంతరం తిరుపతి జిల్లా రూరల్ వ్యవస్థాపక అధ్య



క్షునిగా ఎదిగి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. "పదిమంది బాగుండాలి... అందులో నేనుండాలి" అనే మహోన్నత భావనతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతిఫలం ఆశించకుండా నిలుస్తూ వచ్చిన ఆయన సేవలను గుర్తించిన విశ్వవిద్యాలయం ఈ అరుదైన గౌరవాన్ని అందజేసింది. ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రముఖులు, విశిష్ట అతిథుల సమక్షంలో ఘనంగా అందజేశారు. ప్రముఖ న్యాయవాది మరియు వ్యాపారవేత్త సామాన్యుడిగా ప్రారంభమైన సేవా ప్రయాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం నాయుడుపేట ప్రాంత ప్రజలకు గర్వకారణమైంది. నిస్వార్థ సేవకు ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందనే విషయానికి గూడూరు కిషోర్ కుమార్ సజీవ ఉదాహరణ అని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘాలు, మిత్రులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు గూడూరు కిషోర్ కుమార్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా


ఏలూరు వన్ టౌన్ సర్కిల్ నూతన ఇన్స్పెక్టర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కొప్పిశెట్టి రామకృష్ణ దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలోని గ్రామాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం లేకుండా చూడాలని, అదేవిధంగా అన్యాయానికి గురైన బాధితుల పట్ల సత్వర న్యాయం జరిగేలా విధులు నిర్వర్తించాలని సూచించారు.

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో ఓటరు జాబితాలను పారదర్శకంగా, దోషాలు లేకుండా నవీకరించడానికి చేపట్టిన ప్రక్రియ జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై రాజకీయపార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతీ పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, అదేసమయంలో అనర్హులైన వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా ఉండడం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా ఓటర్ల జాబితాలో పేర్లను సరిచేయడం, డూప్లికేట్



పేర్లను తొలగించడం, మరియు కొత్తగా అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు ఇంటింటా సర్వేను సర్వే నిర్వహించడం జరుగుతుందని, జూలై 21వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. తదుపరి జూన్ 21వ తేదీ నుండి ఆగస్టు 20వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, సెప్టెంబరు 22వ తేదీన తుది ఓటర్లు జాబితా విడుదల చేస్తారని తెలిపారు. జూన్ నుండి సెప్టెంబర్ వరకు నిర్వహించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అత్యంత కీలకమన్నారు. ఇందుకు సంబంధించి జూన్ 05 వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు ఇఆర్వోస్, ఏఇఆర్వోస్, బూత్ లెవెల్ అధికార్లు, సూపర్వైజర్లు, తదితరులకు శిక్షణతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణకు ఏర్పాట్లు, ఫారమ్స్ శిక్షణ, ముద్రణ, తదితర కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 10వ తేదీ నుండి జూన్ 13వ తేదీ వరకూ బూత్ లెవల్ ఏజెంట్లకు ఓరియంటేషన్ వర్కు షాపు ను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని గుర్తింపు పొందిన పార్టీల తరపున పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల నమోదు, పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ , తదితర అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు. జిల్లావ్యాప్తంగా జరగనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్) సజావుగా, సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలోని గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు వి. స్టాన్లీ బాబు, ఎల్. సుభాష్, రాజనాల రామమోహనరావు, నెరుసు నెలరాజు, ఏ . రతన్ కాంత్, ఆర్. లింగరాజు, డి.ఎన్ .వి.డి. ప్రసాద్, ప్రసాద్, ఎం. వెంకటనగరాజు, కలెక్టరేట్ సిబ్బంది అచ్యుత్, నాయక్, రాజేష్, ప్రభృతులు పాల్గొన్నారు.

### విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్‌లో నేరుగా

## దివ్యాంగుల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

- దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్‌కు 62 అర్జీలు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజభూమి ప్రతినిధి - కాకినాడ

జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం నిమిత్తం శనివారం కాకినాడ కలెక్టరేట్ పీజీఆర్ఎస్ ప్రజావాణి హాలులో ప్రత్యేక గ్రీవెన్స్ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్.. జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి శ్రీనివాసులతో కలిసి హాజరై దివ్యాంగుల నుంచి అర్జీలు, వినుతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్లు, గృహం, సహాయ పరికరాలు మంజూరు, విద్య, ఉపాధి, ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాలు, శాఖాపరమైన విషయాలకు సంబంధించి మొత్తం 62 అర్జీలు అందాయి. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ పరిష్కరించాలని జిల్లా



కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ప్రతినెల మూడవ శనివారం ప్రత్యేక దివ్యంగుల గ్రీవెన్స్ నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమం కాకినాడ జిల్లాలో నేటి నుంచి ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తు జిల్లాలో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడానికి నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా జిల్లాలోని దివ్యాంగులు పెన్షన్లు, సహాయ పరికరాలు మంజూరు, విద్య, ఉపాధి, ఆరోగ్య సేవలు, కు సమస్యలు, సంక్షేమ పథకాలు ఇతర విషయాలకు సంబంధించి తమ వినతి పత్రాలను, దరఖాస్తులను నేరుగా జిల్లా అధికారులకు సమర్పించ వచ్చున్నారు. ఈ సమస్యల పై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి నిర్ణీత సమయంలోపు పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గల దివ్యాంగులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోస్ట్ కార్డు ఉద్యమంతో పొగాకు వ్యతిరేక ప్రచారం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

పొగాకు వినియోగం ఆరోగ్యానికి తీవ్ర హానికరమని, పొగాకు వల్ల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుందని, యువత పొగాకు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎంపీడీవో అబ్దుల్ సలాం సూచించారు. పొగాకు వ్యతిరేక ప్రచార ఉద్యమంలో భాగంగా శనివారం నవజీవన బాల భవన్ విజయవాడ ఆధ్వర్యంలో మానసిక వికాస కేంద్రం ద్వారా ఆగిరిపల్లిలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో అబ్దుల్ సలాం తొలి సంతకం చేసి ప్రారంభించారు. ప్రజల్లో పొగాకు వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ దేవమణి, వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, పాతూరి రవి, సక్కుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత పుష్కరాల నిర్వహణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహ కిషోర్

ప్రజా భూమి ప్రతినిధి -రాజమహేంద్రవరం

రానున్న గోదావరి పుష్కరాలను కాలుష్య రహితంగా నిర్వహించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి పుష్కర ఘాట్ వద్ద ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ఈనెల 25న రాజమహేంద్రవరంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించినట్లు తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతంలో కాలుష్య నిర్మూలన,





పుష్కరాల నిర్వహణకు అవసరమైన చర్యలపై డిప్యూటీ సీఎం ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు.

ఆదివారం రాత్రి ఉపముఖ్యమంత్రి రాజమహేంద్రవరానికి చేరుకోనున్నారని, సోమవారం ఉదయం పుష్కర ఘాట్ నుంచి కోటిలింగాల రేవు వరకు బోటు ద్వారా వివిధ ఘాట్లను పరిశీలించనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే నల్లా ఛానల్‌ను కాలుష్య రహితంగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను కూడా పరిశీలించనున్నారని చెప్పారు. అనంతరం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో గోదావరి పుష్కరాల నిర్వహణపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గోదావరి పవిత్ర నది అయినప్పటికీ ప్రస్తుతం కాలుష్య సమస్య తీవ్రమవుతోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటే రాబోయే పుష్కరాలను ఆరోగ్యవంతంగా, పరిశుభ్రంగా నిర్వహించవచ్చన్నారు. రాబోయే ఏడాది కాలాన్ని సద్వినియోగం చేసుకుని శాఖల మధ్య సమన్వయం, ప్రజాప్రతినిధుల సూచనలతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి కాలుష్య రహిత పుష్కరాల నిర్వహణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పఠనాసక్తి పెంపే లక్ష్యంగా వేసవి విజ్ఞాన శిబిరం




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి శాఖ గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు నిర్వహిస్తున్న "వేసవి విజ్ఞాన శిబిరం" ఉత్సాహంగా కొనసాగుతోంది. విద్యార్థుల్లో పఠనాసక్తి, సృజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో పుస్తక పఠనం, కథల వినిపింత, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిన్నారులు ఆసక్తిగా పాల్గొంటూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటున్నారు. గ్రామీణ విద్యార్థులను గ్రంథాలయాలకు చేరువ చేయడంలో ఈ శిబిరం కీలకంగా మారిందని గ్రంథాలయ అధికారి కుమార్ తెలిపారు.

## 29న అమలాపురంలో ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సదస్సు

- వేలాదిగా ఆక్వా రైతులు హాజరవ్వాలి
- జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గాంధీభగవన్రాజు పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఆక్వా రైతు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29వ తేదీన అమలాపురంలో ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సదస్సు ఏర్పాటు చేసినట్లు జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. ఆ సదస్సుకు వేలాదిగా ఆక్వా రైతులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో గాంధీభవన్రాజు మాట్లాడారు. ఈ సమావేశంలో ఆక్వా రైతులు ఫీడ్, సీడ్, ప్రాసెసింగ్ ప్లాంట్ల యజమానుల వల్ల ఎదుర్కొంటున్న సమస్యల గురించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించ నున్నట్లు ఆయన తెలిపారు. రొయ్యల ధర తగ్గించి కొనుగోలు చేస్తున్న ప్రాసెసింగ్ ప్లాంట్లు ముట్టడించడానికి కూడా వెనుకాడా బోమని హెచ్చరించారు. రొయ్యల దానా ధర పెంచి విక్రయించే కంపెనీలను బహిష్కరించడం, క్రాప్ హాలిడే నిర్ణయం కూడా రాష్ట్రస్థాయి సమావేశంలో తీసుకోవడం జరుగుతుందని గాంధీభగవన్రాజు తెలిపారు. దళారులు మరింత పడిపోతుందని, రొయ్యలు వెంటనే విక్రయించుకోవాలని తక్కువ ధరకు కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దానికి మీరు లొంగ వద్దని రైతులకి హితవు పలుకారు. ఎక్కడైనా రొయ్యలు ఎండ దెబ్బకు చనిపోతున్న, లేదంటే వైరస్ వచ్చిన చెరువులు మాత్రమే పట్టుబడు చేసుకోవాలని ఆయన కోరారు. ఒక పిలుపుతో శుక్రవారం నాడు అధిక సంఖ్య లో రొయ్య రైతులు హాజరు అయ్యి రాస్తారోకో విజయవంతం చేసినందుకు గాంధీ భగవాన్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఐక్యమత్యంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఆక్వా రైతు సంఘం నాయకులు, రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యి రాష్ట్రస్థాయి సదస్సు విజయవంతం చేయాలని గాంధీ భగవాన్ రాజు కోరారు. ఈ సమావేశంలో మేడి జాన్ డేవిడ్ రాజు, పి సత్యనారాయణ రాజు, జి సంజీవరాజు, దాట్ల సోంబాబు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో నూతన చలన చిత్ర ప్రారంభోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు




పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో..కలలా ఉంది ఈ క్షణం.. అనే నూతన చలన చిత్రాన్ని ఉల్లంపర్రు మాంటిసోరి ఫంక్షన్ హాల్ నందు ఎస్ బి వి ఏ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు వెంకీ మీ సరపు మాట్లాడుతూ మంచి వైవిధ్యం గల కొత్త తరహా కథతో చిత్రాన్ని తెరకు ఎక్కిస్తున్నామని, ఈ చిత్రాన్ని షూటింగ్ మొత్తం పాలకొల్లు, నరసాపురం, భీమవరం ప్రాంతాల్లో చిత్రీకరణ ఉంటుందని తెలిపారు. రెండు షెడ్యూలలో పూర్తి చేస్తామని కొత్త నటీనటులు తోపాటు జబర్దస్త్ ఆర్టిస్టులు, సీనియర్ నటులతో ఈ చిత్ర తారాగణం ఉంటుందన్నారు. తాను గతం లో 25 షార్ట్ ఫిల్మ్ లు తీసి న అనుభవం వుంది అన్నారు. నిర్మాతలుగా వెంకటేష్, డి హేమంత్ మాట్లాడుతూ ఖర్చుకు రాజీ పడకుండా చిత్రాన్ని తెరకెక్కిస్తామని ఇందులో నాలుగు పాటలు ఉంటాయని మ్యూజిక్ ఎస్ కే సలీం సారధ్యంలో ఉంటుందన్నారు. దర్శకుడు గతంలో సత్యం, రణం, వీర గమనం వంటి చిత్రానికి దర్శకత్వం వహించి పలువురు ప్రశంసలు పొందానని చెప్పారు, చిత్ర హీరో పి నారాయణ మూర్తిరాజు, హీరోయిన్ జైయ శ్రీ ఉష ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.

## వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం




స్థానిక ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఏర్పాటు చేసిన శిబిరం వద్ద మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ బుట్టాయగూడెంలో శనివారం వారపు సంత సంద ర్భంగా పరిసర గ్రామాల నుండి వచ్చే ప్రజలు, మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యా లయాలకు వచ్చే వారికి, ప్రయాణికులకు, ప్రజలకు వేసవి దాహార్తిని తీర్చేందుకు సుమారు 350 లీటర్ల మజ్జిగను పంపిణీ చేసినట్లు తెలిపారు. గత నాలుగు రోజులుగా పశ్చిమ ఏజెన్సీలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు వడగాడ్పులకు గురవుతున్నారు. వాతావరణ పరిస్థితిని గమనించి ప్రజల దాహార్తిని తీర్చి, వేసవి వేడి గాలుల నుండి ఉపశమనం కలిగే విధం గా మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ చేపట్టిన మజ్జిగ పంపి ణీ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు గట్టు సాయి సందీప్, పరకోటి బ్రహ్మయ్య, వెత్సా ఈశ్వర మణికంఠ, నల్లజర్ల సంతోష్ కుమా ర్, తట్టవర్తి వరప్రసాద్, నున్న ప్రేమ్ కుమార్, నున్న శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ రక్షణకు "హనుమాన్" యాప్ - ఏలూరులో సిబ్బందికి శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

అటవీ వన్యప్రాణుల రక్షణ కోసం అటవీ శాఖ "హనుమాన్" మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టిందని ఏలూరు డీఎఫ్‌వో సందీప్ రెడ్డి తెలిపారు. రాజమండ్రి సర్కిల్ పరిధిలోని సిబ్బందికి యాప్ వినియోగంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వన్యప్రాణులు జనావాసాల్లోకి వచ్చినప్పుడు ఫీల్డ్ సిబ్బందికి లైవ్ అలర్ట్స్ అందడంతో పాటు, రెస్క్యూ వాహనాలు, వైల్డ్‌లైఫ్ అంబులెన్స్‌లను జీపీఎస్ ద్వారా ట్రాక్ చేయడానికి ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. "వజ్ర" వాలంటీర్ల నెట్‌వర్క్‌ను కూడా యాప్‌తో అనుసంధానించినట్లు చెప్పారు. పులులు, చిరుతల కదలికలను పర్యవేక్షించడం, కెమెరా ట్రాప్ డేటా సేకరణ ద్వారా మానవ-వన్యప్రాణి ఘర్షణలను తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏలూరు డివిజన్‌కు చెందిన సుమారు 32 మంది అటవీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఆకట్టుకున్న అంబేద్కర్ జీవిత విశేషాలు ప్రదర్శన



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మండలంలోని అన్నదేవరపేట గ్రామంలోని జాన్‌పేటలో అంబేద్కర్ ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో "సంఘం శరణం గచ్చామి" అనే అంబేద్కర్ జీవిత చరిత్ర ఆధారిత నాటకాన్ని ఘనంగా ప్రదర్శించారు. ఈ నాటకాన్ని హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ కళాకారులు అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను ఆలోచింపజేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రతిబింబించే ఈ నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువత, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కళాకారులను అభినందించారు. ఈ నాటక ప్రదర్శనకు ప్రోత్సాహకులుగా వ్యవహరించిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ నీరుటి జయరాజు మాట్లాడుతూ, సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని యువతకు చేరవేయడంలో ఈ నాటకం ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అక్క బత్తుల విజయ్ కుమార్, రిటర్న్ హెచ్‌ఎం దొండపూడి స్వామి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తాడేపల్లి జయరాజు, తాడేపల్లి నాగేశ్వరరావు, కప్పల ప్రసన్నకుమార్, పిట్టా శ్రీను, గండి రాంబాబు, శేఖర్, నవీన్, వీరస్వామి మాస్టర్ తమ వంతు సహకారాలు అందించారు.

## ఉపాధి హామీ కూలీలకు చల్లటి మజ్జిగ పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక



మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కనితి మధు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేసవి తాపం రోజురోజుకూ పెరుగుతుండటంతో ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , ఈ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ఉపాధి కూలీలుకు, మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే ఉపాధి కూలీలు ఉపాధి పని చేసేటప్పుడు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, ఎక్కువగా మంచి నీరు త్రాగాలని తెలియజేసారు. ఉపాధి కూలీలకు మంచినీటి వసతి సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధిత పంచాయతీ ఉపాధి హామీ అధికారులకి కణితి మధు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పంచాయతీ ప్రధాన కార్యదర్శి బాదావత్ స్వామి, గ్రామ కమిటీ సభ్యులు తుమ్మల వెంకన్న, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

### హైకోర్టు తీర్పు అమలు చేయాలని అసోసియేషన్ డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



ఆటోనగర్ అభివృద్ధికి ప్రభుత్వం, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ది ఏలూరు టౌన్ ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. అసోసియేషన్ కమిటీ సమావేశం అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు అధ్యక్షతన ఆటోనగర్ కార్యాలయంలో జరిగిం ది. ఈ సందర్భంగా అధ్యక్షుడు అరుణతార నాగేశ్వరరావు, కార్యదర్శి అడపా సత్యనారాయణ మాట్లాడుతూ హైకోర్టు రిజంప్షన్ తొలగిస్తూ తీర్పు ఇచ్చి నెల రోజులు దాటినా అధికారులు అమలు చేయడం లేదన్నారు. యూనిట్లు ఏర్పాటు చేసేందుకు సభ్యులు అప్పులు చేసి ఇబ్బందులు పడ్డారని, అప్పులు తీర్చినా స్థల పత్రాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉపాధ్యక్షులు కర్రి ఈశ్వరరావు, సహాయ కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి హైకోర్టు తీర్పు అమలు చేయాలని, లేకుంటే ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ పత్రాలు అందుకోగా, ఆటోనగర్ సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించారు. సమావేశంలో మహమ్మద్ సులేమాన్, సయ్యద్ చోటే, షేక్ జుల్ఫీ, బోడా రాజు, సిగిరెడ్డి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభం

## నగర సుందరీకరణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపు

ప్రజాభూమి బ్యూరో - కాకినాడ

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు మరియు కాకినాడ కార్పొరేషన్ పరిధిలో పరిసరాల పరిశుభ్రతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావులతో కలిసి శనివారం ఉదయం స్థానిక గాంధీనగర్ పార్క్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం క్యాంపెయిన్ మోడ్‌లో రాబోయే నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని, ఇది విజయవంతం కావడానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. శానిటేషన్ సిబ్బంది కేవలం ఒకరోజు వచ్చి శుభ్రం చేసి వెళ్ళిన తర్వాత, ప్రజలు మళ్ళీ పాత పద్ధతిలోనే రోడ్లపై చెత్త వేస్తూ ఉంటే సమాజంలో ఎటువంటి మార్పు రాదని పేర్కొన్న ఆయన.. నగరంలో కేవలం 780 మంది శానిటేషన్ సిబ్బంది మాత్రమే ఉన్నారని, వారితో పాటు నగరంలోని 6 లక్షల మంది ప్రజలు కూడా ప్రతి ఒక్కరూ ఒక శానిటేషన్ వర్కర్‌గా బాధ్యతను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజలు బయట ఎక్కడపడితే అక్కడ కాకుండా, కనీసం తమ ఇంటి పరిసరాల వరకు శుభ్రత చూసుకుంటే చాలని, చెత్తను బయట పారేయకుండా తడి-పొడి చెత్తగా విడగొట్టి ప్రతిరోజూ ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ కలెక్షన్ సిబ్బందికి మాత్రమే అందించి ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా సహకరించాలని కోరారు. మనం మన వ్యక్తిగత శుభ్రతకు, బాహ్య సౌందర్యానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, అంతే ప్రాధాన్యతను మన నగరం మరియు వీధుల శుభ్రతకు కూడా ఇవ్వాలని హితవు పలికారు. మన నగరం మరియు వీధులు అనేవి మన వ్యక్తిత్వానికి ప్రతిరూపాలని, బయటి నుంచి వచ్చే వారికి మన నగర ప్రజల హైజీన్ విధానాలపై తప్పుడు ఇంప్రెషన్ కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన నగరాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దేందుకు వేసిన ఈ ముందడుగులో కాకినాడ ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

నగర పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి నగర క్లీన్ డ్రైవ్ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో చేపట్టిన క్లీన్ స్వీప్ ఇనిషియేటివ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. గత ఏడాది జనవరిలో ప్రారంభమైన 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' ఇనిషియేటివ్ ముఖ్య ఉద్దేశం మన పరిసరాలను, రాష్ట్రాన్ని మరియు దేశాన్ని క్లీన్ గా ఉంచడమేనని గుర్తుచేస్తూ, గత ఏడాది కాలంగా ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లామని, అయితే ప్రజల్లో మరింత అవగాహన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత రోజుల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వ్యర్థాలను సరైన పద్ధతిలో డిస్పోజ్ చేయకుండా డ్రైన్లు, రోడ్లపై పారేయడం వల్ల పర్యావరణ కాలుష్యం తీవ్రమవడమే కాకుండా మూగజీవాలు కూడా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన ఆమె, "మనం ప్రకృతికి ఏమి ఇస్తున్నామో అదే మనకు తిరిగి వస్తుంది" అని స్పష్టం చేశారు. పరిశుభ్రత అనేది కేవలం చేతులతో చేసే డ్యూటీ కాకూడదని, మనసుతో చేసినప్పుడే అది నిజమైన సామాజిక బాధ్యతగా మారుతుందని పేర్కొంటూ.. రోడ్లపై వెళ్తూ చెత్త వేయడం, ప్లాస్టిక్ బాటిళ్లను బయటకు విసరడం వంటి పద్ధతులు మారాలని, కేవలం శానిటేషన్ సిబ్బంది మాత్రమే అంతా క్లీన్ చేయలేరని, ప్రజల్లో స్వీయ నియంత్రణ రావాలని హితవు పలికారు. ఈ అవగాహనను పది మందికి చేరవేస్తూ, కాకినాడను సుందరంగా మార్చేందుకు సచివాలయం సిబ్బంది, పార్క్ అసోసియేషన్లు మరియు ప్రజలు కలసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.




రాష్ట్రవ్యాప్తంగా శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా నగరంలో వారం రోజుల ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే ప్రతి శనివారం స్వచ్ఛంద శానిటేషన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా వారం రోజుల పాటు నగరంలో ఎక్కడా చెత్త లేకుండా పూర్తిగా క్లీన్ చేయడమే కాకుండా, వ్యర్థాలను ఎక్కువగా బయటకు తెచ్చేవారి నుండి వాటిని సేకరించి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

పరిశుభ్రతపై ప్రతి శని వారం అవగాహన కల్పిస్తూ, అందరం కలిసి ప్రమాణాలు చేస్తున్నప్పటికీ కొందరు ఇంకా వాటిని పాటించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.. నగరంలో చాలామంది ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి అందిస్తుండటం సంతోషకరమన్నారు. అయితే, అన్ని తెలిసిన కొందరు వ్యక్తులు బాధ్యతారాహిత్యంగా వ్యర్థాలను పట్టుకెళ్లి డ్రైన్లలో వేసేస్తున్నారని, ప్రమాణం చేసి కూడా ఇలా ప్రవర్తించడం తీవ్ర బాధాకరమని పేర్కొంటూ, మీ ఒక్కరు చేసే పొరపాటు వల్ల డ్రైన్లు పూడుకుపోయి, వర్షం వచ్చినప్పుడు కాలువలు నిండి రోడ్లన్నీ మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాలువల్లో చెత్త వేసి నగర ముంపునకు, ప్రజల ఇబ్బందులకు ఎవరూ కారకులు కావద్దని, డ్రైన్లలో వ్యర్థాలను పారేసే పద్ధతికి స్వస్తి పలకాలని కాకినాడ ప్రజల తరపున, రాష్ట్ర ప్రజల తరపున మరియు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి తరపున ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేస్తున్నానని, ప్రతి ఒక్కరూ ఈ విన్నపాన్ని మన్నించి నగర పరిశుభ్రతకు, అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తొలుత గాంధీనగర్ పార్కు లోని కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు అలంకరించి, హాజరైన ప్రజలందరి చేత స్వచ్ఛతా ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం స్థానిక ప్రజలు, స్వచ్ఛ వలంటీర్లుల కలిసి గాంధీనగర్ లోని వీధులలో చెత్త తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెత్తను రోడ్లపై పోయవద్దని వ్యర్థాలను డంప్ చేస్తున్న స్థానికులకు సూచించి, పరిశుభ్రత పాటించేలా మోటివేషన్ కల్పించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ మున్సిపల్ కమీషనర్ ఎన్.వివి సత్యన్నారాయణ, వివిధ మున్సిపల్ విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో పుర ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మన ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి అందరూ సహకరించండి

**- భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం - కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి.**



ప్రజాభూమి, పుట్లూరు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ బంగారం కొనవద్దు, డీజిల్ పెట్రోల్ పొదుపుగా వాడాలని విదేశాల నుండి దిగుమతి వస్తువులు పొదుపుగా వాడాలని చెప్పడం జరిగినది. వాటి గురించి విసిదీకరించి ప్రజలకు తెలియజేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం మరియు ఇజ్రాయేల్ ,ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాల కారణంగా మనము విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న చాలా రకాల వస్తువులను పొదుపుగా వాడుకోవాలని మరి ముఖ్యంగా డీజిల్, పెట్రోల్ మనకు ఎక్కువగా అవసరం అవుతున్నది. కావున వీటిని ప్రతి ఒక్కరూ రైతులు గాని, వ్యాపారులు గాని, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీ, జెడ్పిటిసి, ఎంపీటీసీలు సర్పంచులు, ముఖ్యమంత్రి తో సహా, అధికారులు ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు ఎస్సైలు, సిఐలు, డీఎస్పీలు,ఎస్పీలు, కలెక్టర్లు వీరందరికీ కూడా మన ప్రధానమంత్రి మీ మీ వాహనాలు తగ్గించుకొని, ఇందనము పొదుపుగా వాడుకోవాలని, మన ప్రధానమంత్రి సూచించడం జరిగినది. అలాగే ఒక సంవత్సరం వరకు బంగారం కొనవద్దు అని చెప్పడం జరిగినది. ఇటువంటి పరిస్థితుల్లో ఎలక్ట్రికల్ వాహనాలు వాడడం వలన డీజిల్ ,పెట్రోల్ వాడకం తగ్గి, వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుంది. ఆరోగ్యమైన వాతావరణం ఏర్పడుతుంది, మన రూపాయి విలువ పతనం కాకుండా, పెరిగే అవకాశం ఉన్నది. కావున ప్రధానమంత్రి గారు చెప్పిన విషయాన్ని మనం ఒక్క నిమిషం ఆలోచన చేస్తే మన దేశ ఆర్థిక స్థిరత్వం మరియు పర్యావరణహితం, పొదుపుగా వాడినచో మనం మన భావితరాలకు సంపద సృష్టించిన వారం అవుతాము. కావున భారతీయ జనతా పార్టీ నాయకుల విన్నపం మన ప్రధానమంత్రి చెప్పిన విధంగా బంగారం, డీజిల్, పెట్రోల్ చాలా పొదుపుగా వాడుకొని మన భారతదేశాన్ని ముందుకు తీసుకుపోదామని భారతీయ జనతా పార్టీ నాయకులు దేశ ప్రజలను కోరడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘునాథ ఆచారి, శివ, మధుసూదన్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, రామనాథ్ రెడ్డి, రామ్ రెడ్డి నరసింహారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## 50 శాతం సబ్సిడీతో పశువుల దాన

### -పశు వైద్యాధికారి ఎన్.జ్యోతి

ప్రజాభూమి,పుట్లూరు.

పుట్లూరు పశువైద్యశాలకి 13 టన్నుల పశువుల దాన వచ్చిందనీ పశువైద్యాధికారి జ్యోతి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 50 కిలోలబస్తా పూర్తి ధర 1100 రూపాయలు, ఇందులో 50 శాతం సబ్సిడీ పోను మిగతా రుసుము రైతులు చెల్లించాల్సి ఉంటుంది .ఆసక్తి ఉన్న రైతులు స్వయంగా ఆధార్ కార్డ్ తీసుకొని వస్తే ఒక్కో రైతుకు 50 కిలోల ( 1 ప్యాకెట్ ) ఇవ్వడం జరుగుతుందని పుట్లూరు పశువైద్యులు తెలియచేసారు. ఇందులో పోయినసారీ అంటే గతనెలలో తీసుకోని రైతులు ఎవరైనా ఉంటే వారికి ఇప్పుడు మొదటి ప్రాధాన్యత ఉంటుందనీ ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## డీఎస్పీ మహేష్ కు అబ్దుల్ కలాం జీవన సాఫల్య పురస్కారం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం డీఎస్పీ మహేష్ కు అబ్దుల్ కలాం జీవన సాఫల్య అవార్డు అందజేశారు. పట్టణంలో ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వేదికగా ముస్లిం మైనారిటీ విద్యార్థులకు టిప్పు సుల్తాన్ షహీద్ ప్రతిభా పురస్కారాలు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు అధ్యక్షతన అందజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హిందూపురం డిఎస్పీ మహేష్ అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా అబ్దుల్ కలాం జీవన సాఫల్య పురస్కారాన్ని పుర ప్రముఖులు, ముస్లిం మైనారిటీ లు, జామియా మసీదు ముతవల్లీ షేక్ అస్లాం, పట్టణ ఖాజీ మౌలానా అబ్దుల్ మాలిక్, మాజీ ముతవల్లీ కలీమ్, తలహా ఖాన్, ఆడిటర్ నూరుల్లా, ముఫ్తి ఇబ్రహీం, డాక్టర్ అఫ్తాబ్, అన్సార్, అజ్మతుల్లాలు అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు సీఐ రాజగోపాల్ నాయుడు, డిఎస్పీ మహేష్ ల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు షేక్ షబ్బీర్, హిదాయత్, మౌలానా వసీయుల్లా, జహూర్, జహీర్, బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్లూరు మండలంలో చీని తోటల పంటలు సాగు చేస్తూ నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి.**

**-ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అద్యక్షుడు వీటి. రామాంజనేయులు**

ప్రజాభూమి, పుట్లూరు.



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు సమితి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని పుట్లూరు,కందికాపుల, నాయకుని పల్లి గ్రామ పొలాల బోర్లు అడుగంటి పోయి ఎండిపోయిన చీని రైతు పొలాలను రైతు సంఘం మరియు కౌలు రైతుల సంఘం నాయకత్వం గ్రామ రైతులతో కలిసి పరిశీలించటం జరిగినది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అద్యక్షుడు వీటి. రామాంజనేయులు మాట్లాడుతూ, అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం పండ్ల తోటలకు రక్షణగా నిధులు అందిస్తాం జిల్లాలో చీని టమోటా పండ్ల రశాల జ్యూస్ ఫ్యాక్టరీ లు ప్రారంభిస్తాం అని చెప్పడం తప్ప ఆచరణ మాత్రం ఫలితం శూన్యం ఈరోజు జిల్లాలో చీని తోటలరైతుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చింతకుంట, కందికాపుల, నాయకునిపల్లి గ్రామ రైతులని విచారిస్తే చీని చెట్లకు అడుగంటిన బోర్లు బిక్కు బిక్కు మని చూస్తుంటే మాకు ఆత్మ హత్యలే చరన్యం అని రైతులువాపోతుంటే ఎంత దారుణంగా ఉందో పరిస్థితి ఒకసారి కూటం ప్రభుత్వం ఆలోచన చేయాలి చీని చెట్లకు సంబంధించి గత 7, 8 సంవత్సరాలుగా చంటి పాపను కాపాడుకునట్లు సాకి సంరక్షణ చేసి లక్ష రూపాయలు ఖర్చుపెట్టి బోర్లు వేసి పంట సాగు చేస్తే కనుల ముందరనే ఎండిపోయి బీడు భూములుగా మారుతుంటే తోటల దగ్గరికి పోతే కంటి నుండి నెత్తురు చుక్కలు రాలుస్తుంటే ఇంత దారుణంగా ఉందా అనంతపురం జిల్లా అనేది అర్థమవుతుంది కూటమి ప్రభుత్వం మాటలకు మాత్రమే పరిమితం క్షేత్ర స్థాయిలోరైతుల సమస్యలు గురించి పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్. గోపాలకృష్ణ, మండల గౌరవ అధ్యక్షుడు బి.చిన్నికృష్ణుడు యాదవ్, మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్, రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మండల నాయకులు పూలరంగడు, ఓబుల్ రెడ్డి, అంకిరెడ్డి, ఆంజనేయులు, రమణయ్య యాదవ్, కొండయ్య, చలపతి,నాగలింగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల యాక్షన్ ప్లాన్ తో నగరాన్ని పరిశుభ్రంగా మారుస్తాం

**- : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, నగరపాలక సంస్థ కమిషనర్ వెల్లడి**

**- : ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్**

**- : పక్కా ప్రణాళికతో చెత్త సేకరణ, పరిశుభ్రతా చర్యలు**

**- : ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే, కలెక్టర్ విజ్ఞప్తి**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

నెల రోజుల యాక్షన్ ప్లాన్ తో అనంతపురం నగరాన్ని పరిశుభ్రంగా మార్చబోతున్నామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు.



స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలో శనివారం ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరంలోని సూర్య నగర్ రోడ్డు, ఐదవ సర్కిల్ మస్టర్ పాయింట్, గుత్తి రోడ్డు బస్ స్టాప్ వద్ద ఈ కార్యక్రమం ప్రారంభమైంది. బహిరంగ మూత్ర విసర్జన ప్రాంతాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి, కలెక్టర్ ఆనంద్ స్వయంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. అనంతరం నగరంలో పరిశుభ్రతా చర్యలపై చేపట్టిన యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. 30 రోజుల పాటు, 4 వారాల ప్రత్యేక ప్రణాళికతో రోడ్లు, డ్రైన్లు, మార్కెట్లను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక యాక్షన్ ప్లాన్ చేపట్టారని.. ఇక నుంచి ఏ ప్రాంతంలో ఎన్ని గంటలకు, ఎవరు చెత్త తీసుకెళ్లేందుకు వస్తారన్న వివరాలు ప్రజలకు ముందే చెబుతామన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించి..ఆ సమయంలోనే చెత్త అందించేలా ప్రణాళిక చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బందితో పాటు స్థానిక నాయకులు కూడా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ తో పాటు ఆశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు మించి ఉద్యోగ కల్పన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**గుంతకల్లు రోజ్ గార్ మేళాలో 120 మంది అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందచేసిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం (గుంతకల్లు)

దేశ వ్యాప్తంగా 47 ప్రాంతాల్లో ఒకేసారి రోజ్ గార్ మేళా కార్యక్రమం నిర్వహణతో 51,000 మందికి పైగా యువతకు నియమక పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శుక్రవారం గుంతకల్లు రైల్వే ప్రభాత్ క్లబ్ నందు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన యువతకు నియామక పత్రాల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన రోజ్ గార్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి హోమ్ అఫైర్స్ బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఎడిఆర్ఎం బి.ఎస్.శివప్రసాద్, డివిజనల్ పర్సనల్ అధికారి హెచ్.ఎల్.ఎన్ ప్రసాద్, తదితర రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రార్థనతో ఈ కార్యక్రమం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో భాగంగా రోజ్ గార్ మేళాలో ఉద్యోగ నియామక పత్రాలు పొందుతున్న పలువురు అభ్యర్థులను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్, అధికారులు వర్చువల్ గా వీక్షించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కల్పన, రోజ్‌గార్ మేళా భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ చేపట్టిన అతిపెద్ద కార్యక్రమం 'రోజ్‌గార్ మేళా' అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ గతంలో ప్రకటించిన విధంగా 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోందన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా వివిధ దఫాలుగా దాదాపు 12 లక్షల మందికి కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో నియామకాలు పూర్తి చేయడం విశేషం అని తెలిపారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోధీ దార్శనిక నాయకత్వంలో జరిగిన ఈ గొప్ప ఉపాధి సృష్టి కార్యక్రమంలో భాగమవడం నిజంగా ఆనందంగా ఉందని, భారత యువత దేశ నిర్మాణంలో ఉన్న అపార సామర్థ్యాన్ని గుర్తించిన ప్రధానమంత్రి గారు 2022 అక్టోబర్ 22న రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారనీ, ఈ రోజు 19వ రోజ్‌గార్ మేళా నిర్వహించబడుతోందనీ, ఇందులో రైల్వే మంత్రిత్వ శాఖ, పోస్టల్ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖ సహా అనేక ప్రభుత్వ సంస్థల్లో నియామక పత్రాలు పొందనున్నారు అని తెలిపారు. ఈ వేడుకలో సుమారు 120 మంది ప్రతిభావంతులైన యువతకు నియామక పత్రాలను అందచేయడం జరుగుతుందని, ఇందులో 93 మంది అసిస్టెంట్ లోకో పైలట్లు, 13 మంది రైల్వేలో కాంపాషనేట్ గ్రౌండ్ అపాయింట్ మెంట్లు, 9 మంది డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్, 4 మంది బ్యాంక్ ఆఫ్ బరోడా, ఒకరు సివిల్ ఏవియేషన్ శాఖలో నియామక పత్రాలు పొందనున్నారన్నారు. నియామక పత్రాలు అందుకుంటున్న ప్రతి అభ్యర్థికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం 120 మందికి సంబంధించిన నియామక పత్రాలను కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా అభ్యర్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు, సిబ్బంది, ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం మెప్మాపై అవినీతి ఆరోపణలు..!!

**-అరకోటి నుంచి కోట్ల దాకా స్వాహా - విచారణ నివేదిక చేరినా చర్యలపై మీమాంస**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘంలోని మెప్మా విభాగం ఇప్పుడు వరుస అవినీతి ఆరోపణలతో వార్తల్లో నిలుస్తోంది. ప్రధానమంత్రి విశ్వకర్మ రుణాల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు ఒకవైపు వినిపిస్తుండగా, మరోవైపు కొత్తగా ఎంపిక చేసిన రిసోర్స్ పర్సన్లకు (ఆర్ పీలు) లాగిన్ ఇవ్వడానికి వేల రూపాయలు వసూలు చేశారన్న విమర్శలు సంచలనం రేపుతున్నాయి. సమైక్యల ప్రొఫైలింగ్, రుణాల మంజూరు, ఖాతాల నిర్వహణ... ఇలా ప్రతి దశలోను ముడుపుల మంత్రం నడిచిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వాలు పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తుంటాయి. మహిళల ఆర్థిక స్వావలంబన, చిన్న వృత్తిదారులు అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు వంటి లక్ష్యాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. అయితే ఆ పథకాలు ప్రజలకు చేరే మార్గంలో అవినీతి విస్తరిస్తే పథకాల అసలు ఉద్దేశమే ప్రశ్నార్థకమవుతుంది. హిందూపురం పురపాలక సంఘంలోని మెప్మా విభాగంపై వస్తున్న ఆరోపణలు ఇప్పుడు ఇదే అందోళన కలిగిస్తున్నాయి. పధానమంత్రి విశ్వకర్మ రుణాల పేరుతో వేలాది మంది మహిళల నుంచి డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు చిన్న విషయం కాదు. ప్రభుత్వ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే "ఆన్ లైన్ ఫీజు" పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ.200 తీసుకోవడం, మొత్తం రూ.53 లక్షలకు పైగా వసూళ్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదే సమయంలో కొత్తగా ఎంపిక చేసిన అర్పీలకు లాగిన్లు ఇవ్వడానికి వేల రూపాయలు తీసుకున్నారన్న ఆరోపణలు పరిస్థితి ఎంత దిగజారిందో సూచిస్తున్నాయి. మెప్మా లో పని చేస్తున్న కొంత మంది ఆర్ పిలు ఈ విషయంపై గత సంవత్సరం డిసెంబర్ లో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తి గత కార్యదర్శులు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన వ్యక్తిగత కార్యదర్శులు దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా ప్రాజెక్టు అధికారికి లేఖ రాశారు. వెంటనే స్పందించిన జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా విభాగంలో గతంలో ఇక్కడే పని చేసిన అధికారులను విచారణకు నియమించారు. అధికారులు హిందూపురం పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదులపై ఆర్పీలతోపాటు టిఎల్ఎఫ్ నాయకులు, సభ్యులతో విచారణ చేపట్టారు. అయితే ఇప్పటి వరకు ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు....

**విశ్వకర్మ రుణాల పేరుతో రూ .53 లక్షల వసూళ్లు..!**

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద రుణాలు ఇప్పిస్తామని చెప్పి మహిళల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.200 చొప్పున వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. పురపాలక సంఘ పరిధిలో వేలాది మంది మహిళలు దరఖాస్తులు చేసుకోగా, మొత్తం సుమారు రూ.53.60 లక్షలు చేతులు మారినట్లు సమాచారం. అయితే ఇప్పటి వరకు ఆ దరఖాస్తుదారుల్లో చాలామందికి రుణాలు మంజూరు కాలేదని మహిళలు చెబుతున్నారు. "ఆన్ లైన్ ఫీజు" పేరుతో డబ్బులు తీసుకున్నా... ఫలితం మాత్రం శూన్యమైందని మహిళలు వాపోతున్నారు.

**ఆర్.పీ. లాగిన్లకు వేలల్లో డిమాండ్..**

మెప్మా పరిధిలో ఇటీవల ఎంపిక చేసిన 8 మంది కొత్త ఆర్ పీలకు లాగిన్లు ఇవ్వడానికి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. సేవా దృక్పథంతో పని చేయాల్సిన వ్యవస్థలో పోస్టులు, లాగిన్లు కూడా డబ్బుల ఆధారంగా ఇస్తున్నారా అన్న ప్రశ్నలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి.



అర్హతల కంటే ఎంత ఇచ్చారన్నదే ప్రమాణంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్.పి.లను మెప్మా అధికారులు ఆదాయ వనరులుగా మార్చుకుని ఆక్రమ సంపాదనకు తెరలేపారన్న వార్తలు పట్టణ వ్యాప్తంగా బలంగా వినపిస్తున్నాయి.

**సమైక్యల ప్రొఫైలింగ్ కీ వసూళ్లు**

పొదుపు సంఘాల ప్రొఫైలింగ్ పేరుతో ఒక్కో సమైక్య నుంచి రూ.2 వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు వచ్చాయి. అంతే కాకుండా, సంఘాల లావాదేవీల అడిటింగ్ కోసం కూడా నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తాలు డిమాండ్ చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పేద మహిళల పొదుపు డబ్బులపై కూడా కన్నేశారా అన్న ఆగ్రహం మహిళా సంఘాల్లో వ్యక్తమవుతోంది..

రుణాలు కావాలంటే ముడుపులే మార్గమా....

రుణాల మంజూరుకు కొంత మంది మెప్మా అధికారులు ఆర్.పి.లను అడ్డం పెట్టుకొని ముడుపులు డిమాండ్ చేశారన్న ఆరోపణలు మరింత సంచలనంగా మారాయి. రుణాలు పొందాలంటే తప్పనిసరిగా డబ్బులు ఇవ్వాలనే పరిస్థితి తీసుకొచ్చారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ పథకాలు నిజంగా పేదలకు చేరుతున్నాయా లేక మధ్యలోనే అవినీతి వలలో చిక్కుకుంటున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..

**విచారణలో సంచలన అంశాలు**

జిల్లా పీడీ ఆదేశాల మేరకు అధికారులు వాసుదేవరెడ్డి, రమాదేవి జనవరి 7వ తేదీన పురపాలక సంఘ కార్యాలయంలో ఆర్.పి.లతో పాటు టి.ఎల్.ఎఫ్ సభ్యులతో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అర్పీలు, సమైక్య ప్రతినిధులు, మెప్మా సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. విచారణలో విశ్వకర్మ రుణాల పేరుతో వసూళ్లు జరిగినట్లు, విశ్వజ్యోతి సంఘంలో రూ.17 లక్షల అవినీతి జరిగిందని, టీఎల్ఎఫ్ ఖాతాల్లో అక్రమాలు ఉన్నాయని అధికారులకు వివరించినట్లు సమాచారం.

**విచారణ నివేదిక ఎక్కడ..**


అధికారుల విచారణలో ఆర్.పి. లు, టి.ఎల్.ఎఫ్ ప్రతినిధులు అవినీతి అధికారుల గురించి విచారణ అధికారులకు సమగ్ర వివరించారు. అధికారులు ప్రతి విషయాన్ని రికార్డు చేసుకున్నారు. అయితే ఇప్పటి వరకు దీనిపై ఎటువంటి చర్యలు కనిపించడం లేదు. విచారణ పూర్తయి నెలలు గడుస్తున్నా నివేదికలో ఏముంది, అవినీతి జరిగిందని తేలిందా.. ఎవరిపైనైనా చర్యలు తీసుకున్నారా..లేక ఫైల్ నిశ్శబ్దంగా మూసివేశారా. అన్న ప్రశ్నలు మహిళా సంఘాల్లో చర్చనీయాంశంగా మారాయి.

**కలెక్టర్ జోక్యంతో అవినీతి బయటకు వచ్చేనా.**

హిందూపురం మెప్మా విభాగంలో వచ్చిన ఆరోపణలను నేపథ్యంలో అదే విభాగానికి చెందిన అధికారులను, అది కూడా ఇక్కడ పనిచేసే బదిలీపై వెళ్లిన వారిని విచారణ అధికారులు గానీ నియమిస్తే అవినీతి బయటకు వచ్చే అవకాశాలు లేవు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ నేరుగా జోక్యం చేసుకుని ఇతర శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీ వేసి గత రెండు సంవత్సరాల నుంచి రుణాలపై ఫోరెన్సిక్ ఆడిట్, ఆర్ పిల నియామకాలపై ప్రత్యేక విచారణ, టి ఎల్ ఎఫ్ ఖాతాలతో పాటు పట్టణ వ్యాప్తంగా ఉన్న సమైక్యల ఖాతాల సమగ్ర పరిశీలన చేపట్టాలని, అదేవిధంగా విశ్వకర్మ రుణాల పేరుతో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని మహిళా సంఘాలు, టి.ఎల్.ఎఫ్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు..

## అర్హత లేని వైద్యులపై చర్యలు తీసుకోవాలి -సీజ్ చేసి వెనువెంటనే మళ్లీ అనుమతులు

**-ఫిర్యాదు చేసిన వైద్యుడికి బెదిరింపులు -పోలీసు సహా ఉన్నతాధికారులకు ఫిర్యాదు**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ఎలాంటి అర్హతలు లేకుండా వైద్య సేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అర్హత లేని వైద్యులపై చర్యలు తీసుకోవాలని వైద్యులు డిమాండ్ చేశారు. శనివారం హిందూపురం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వెంకటరమణ వెంకటరమణ మాట్లాడారు. హిందూపురంలోని ధన్య గ్లోరీ హాస్పిటల్ పేరుతో అర్హతలు లేని వ్యక్తులు ఆసుపత్రి నిర్వహిస్తున్నారని ఆరోపించారు. దీనిపై తాము ఇప్పటికే వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నకిలీ వైద్యుల వ్యవహారాన్ని బయటపెట్టినందుకు తనపై కొందరు వ్యక్తులు ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయిస్తామని, అవసరమైతే హత్య కూడా చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అయినప్పటికీ తాను భయపడబోనని, న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. పట్టణంలో గత ఎనిమిదేళ్లుగా ఎలాంటి అర్హతలు లేకుండా వైద్యురాలినని చెబుతూ ఆసుపత్రి నిర్వహిస్తున్నప్పటికీ వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో జిల్లా వైద్యాధికారులు స్పందించి ఆసుపత్రిని తనిఖీ చేసి నకిలీ వ్యవహారం నిజమని తేల్చి సీజ్ చేశారని తెలిపారు. అయితే సీజ్ చేసిన కొద్ది రోజులకే మళ్లీ అనుమతులు ఇవ్వడం అనుమానాలకు తావిస్తోందన్నారు. నకిలీ వైద్యులను ప్రోత్సహిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ వైద్యుల వల్ల నిజమైన వైద్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైద్యులు పేర్కొన్నారు. సరైన వైద్య పరిజ్ఞానం లేకుండా చికిత్సలు చేయడంతో రోగుల ఆరోగ్యం విషమించి చివరకు అర్హత కలిగిన వైద్యుల వద్దకు వస్తున్నారని తెలిపారు. దీంతో రోగుల ప్రాణాలు కాపాడటం వైద్యులకు సవాలుగా మారుతోందన్నారు. నకిలీ వైద్యుల తప్పిదాల వల్ల మొత్తం వైద్య వృత్తిపైనే ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలను లక్ష్యంగా చేసుకుని తక్కువ ఖర్చుతో చికిత్స పేరుతో మోసం చేస్తున్న నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎంఏ ప్రతినిధులు డిమాండ్ చేశారు. వైద్యశాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి అర్హతలు లేని ఆసుపత్రులను వెంటనే మూసివేయాలని కోరారు. లేనిపక్షంలో వైద్యులందరూ కలిసి న్యాయపోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ జక్కా నరేంద్ర, డాక్టర్ అశ్వర్థరెడ్డి, డాక్టర్ రోహిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

ఆదివారం 24 మే 2026

# ఏపీఎస్ఆర్టీసీ ప్రైవేటీకరణ ఆపాలి ఎఐటియుసి డిమాండ్

### ఆర్టీసీ ప్రైవేటీకరణ ఆర్టీసీ ఆస్తుల కోసమా, లేక కార్పొరేట్ ల ఆస్తులు కూడా పెట్టడం కోసమా ఏఐటియుసి

### ప్రభుత్వానికి ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఆర్టీసీ బస్టాండ్ లను అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటు ఏఐటీయూసీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




ఆర్టీసీ ప్రైవేట్ పరం చేయాలని ఆలోచన విరమించుకోవాలని ఏఐటియుసి ఏరియా నాయకులు రవికుమార్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు బోస్ పాలకు ప్రభుత్వాలు చేస్తున్న తీరుపై విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలో ఏఐటీయూసీ మండల సమితి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ వ్యవస్థలో విలువైన, ప్రధానమైన పట్టణాలలో ఉన్న ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టడం వేలాదిమంది ఆర్టీసీ ఉద్యోగులను నడిరోడ్డు పైన అమ్మకానికి పెట్టినట్టే అని వారన్నారు. అలాగే ఆస్తుల రక్షణ – కార్పొరేట్ ప్రయోజనాలుప్రజాధనంతో, దశాబ్దాల శ్రమతో కూడబెట్టిన ఆర్టీసీ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడమేనా ప్రభుత్వ లక్ష్యంరాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాలు, పట్టణాల నడిబొడ్డున ఉన్న వేల కోట్ల విలువైన ఆర్టీసీ స్థలాలపై పాలకులకు ఉన్న కన్ను నిజం కాదా? నష్టాల సాకుతో విలువైన ప్రభుత్వ భూములను బడా బాబులకు అప్పగించడం వెనుక దాగి ఉన్న అసలు రహస్యం ఏమిటి? కృత్రిమ నష్టాలు – కమిషన్ల బాగోతంసంస్థను లాభాల్లోకి తెచ్చే వ్యూహాలు పక్కన పెట్టి, కావాలనే నష్టాలు చూపిస్తూ ప్రైవేటీకరణకు స్క్రీన్ ప్లే సిద్ధం చేస్తున్నారా?ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయడం ద్వారా కొందరు పెద్దలకు అందే ముడుపులు, కమిషన్ల విలువ ఎంత?డీజిల్ ధరల భారం, పన్నుల భారాన్ని తగ్గించి సంస్థను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, ఆ బాధ్యత నుంచి ఎందుకు తప్పుకుంటోంది. కార్మికులు – ప్రజా ప్రయోజనాలుప్రైవేటీకరణ జరిగితే దళిత, బలహీన వర్గాలకు దక్కే ఉద్యోగ రిజర్వేషన్లు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయన్న నిజాన్ని ఎందుకు దాస్తున్నారు?వేలాది మంది కార్మికుల జీవితాలను, వారి కుటుంబాల భవిష్యత్తును ప్రైవేట్ శక్తుల చేతుల్లో పెట్టడానికి మనస్సాక్షి ఎలా ఒప్పుకుంటోంది?ప్రైవేట్ బస్సులు వస్తే ఛార్జీలు పెరిగి, సామాన్య ప్రయాణికుడిపై పడే అదనపు భారాన్ని ప్రభుత్వం భరిస్తుందా? కార్పొరేట్ సంస్థల లాభాల కోసం ప్రభుత్వ రవాణా రంగాన్ని బలి పశువును చేయడం సిగ్గుచేటని వారన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ ఆపి వేలాది మంది ఆర్టిసి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీని కాపాడాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు సఫా, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కోడూరు కేశవ, ఏరియా వర్కింగ్ ప్రెసిడెంట్ పిడుగు పిరయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్పై మంత్రి లోకేష్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ కౌంటర్

### రాజ్యాంగ స్ఫూర్తిని వక్రీకరించ వద్దు -ప్రజాస్వామ్య సమతుల్యతను కాపాడాలి-డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి

ప్రజాభూమి, కడప సిటీ :



డీలిమిటేషన్ అంశంపై మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్య లు చరిత్రను,రాజ్యాంగ స్ఫూ ర్తిని,అలాగే కాంగ్రెస్ పార్టీ పాత్ర ను పూర్తిగా వక్రీకరించే విధమగా ఉన్నాయి.కాంగ్రెస్ పార్టీ ఎందుకు డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించింది అని ప్రశ్నించడం కంటే,దేశ సమాఖ్య వ్యవ స్థను,రాష్ట్రాల హక్కులను, జనాభా నియంత్రణలో ముందు న్న రాష్ట్రాల న్యాయమైన ప్రా తినిధ్యాన్ని ఎలా కాపాడాలి అనే ప్రశ్న వేయాలన్నారు. శనివారం కడప కాంగ్రెస్ కార్యాల యం నుండి ఎన్.డి. విజయ జ్యోతి ఒక ప్రకటన విడుదల చేస్తూ,భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 81,ఆర్టికల్ 82 ప్రకార శ్రీప్రతి జనగణన అనంతరం లోక్‌సభస్థానాల పునర్విభజన జరగాలి.ఆర్టికల్ 81-2 ప్రకార ప్రతి రాష్ట్రానికి జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిం చాలన్నారు. అయితే 1970లలో దేశవ్యాప్తంగా కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను ప్రోత్స హించేందుకు,జనాభా నియం త్రణలో విజయవంతమైన రాష్ట్రాలు రాజకీయంగా నష్టపో కూడదనే ఉద్దేశంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1971 జనగణన ఆధారంగా సీట్ల పు నర్విభజనను తాత్కాలికంగా నిలిపివేశారు.తరువాత భార త రాజ్యాంగంలోని 84వ సవ రణ చట్టం 2001ద్వారా, లోక సభ, రాష్ట్ర శాసనసభలలోని స్థానాల పునర్విభజనను202 6 వరకు తరువాత జనాభా లెక్కలు వచ్చే వరకు, కనీసం 2031 దాకా నిలిపివేయడం జరిగింది. జనాభా నియంత్రణ చర్యలు చేపట్టిన రాష్ట్రాలకు నష్టం జరగకుండా, దేశంలో ప్ర తి రాష్ట్రానికి సమాన ప్రాతిని ధ్యాన్ని కాపాడటానికి ఈ సవ రణ చేశారు.ఇది కాంగ్రెస్ పార్టీ దేశ సమాఖ్య వ్యవస్థను కాపా డటానికి తీసుకున్న చారిత్రక నిర్ణయం.దక్షిణ భారత రాష్ట్ర లుఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక కుటుంబ నియ త్రణను సమర్థంగా అమలు చేసి జనాభా వృద్ధిని నియంత్రి శీచాయి.ఇప్పుడు కేవలం జన భా ఆధారంగా సీట్లను పెంచి తే, ఈ రాష్ట్రాల రాజకీయ ప్రా ధాన్యం తగ్గిపోతుంది. అంటే జనాభా నియంత్రించిన రాష్ట్ర లకు శిక్ష,నియంత్రించని రాష్ట్ర లకు బహుమతి అని ఆమె అన్నారు.మంత్రి లోకేష్ ఆర్టిక ల్ 81 ని ప్రస్తావిస్తూ1971 జనగణన ఆధారంగా ఫ్రీజ్ చేశారని చెబుతున్నారు.అదే కాంగ్రె స్ పార్టీ తీసుకున్న దూరదృష్టి గల నిర్ణయం.ఆనిర్ణయమే దే శంలో సమతుల్య సమాఖ్య వ్యవస్థనుకాపా డింది.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అడుగుతు న్నదికూడా అదే.దేశ ఏకత్వం, రాష్ట్రాల సమాన ప్రాతినిధ్యం, ఫెడరల్ నిర్మాణం దెబ్బ తిన కూడదన్నారు.డీలిమిటేషన్ అనేది కేవలం సీట్ల సంఖ్య పెంపు కాదు.ఇది దేశ రాజకీ య శక్తి సమతుల్యతను ప్ర భావితంచేసే అంశం.ఒక వ్య క్తి,ఒక ఓటు,ఒక విలువ అనే సూత్రంతో పాటు సహకార సమాఖ్యవాదం అనే రాజ్యాంగ ఆత్మను కూడా పరీక్షించాల న్నారు.ఆర్టికల్ 14 సమానత్వ హక్కు,ఆర్టికల్ 368 రాజ్యాం గ సవరణ ప్రక్రియ,భారత స మాఖ్య వ్యవస్థకు సంబంధిశీ చిన ప్రాథమిక నిర్మాణ సిద్ధాం తం ప్రకారం కూడా ఏ నిర్ణయ తీసుకున్నా రాష్ట్రాల మధ్య అసమానతలు పెరగకుండా చూడాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీఎప్పుడూ రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడింది.డీ లిమిటేషన్ పేరుతో దక్షిణ భా రత రాష్ట్రాల గొంతును బల హీనపరిచే ప్రయత్నాలను ప్ర జలు అంగీకరించరన్నారు.కాబట్టి మంత్రి లోకేష్ చరిత్రను పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలి.కాంగ్రెస్ పార్టీ డీలిమి టేషన్ను వ్యతిరేకించడం కాదు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరిగే అన్యాయపునర్విభజన ను వ్యతిరేకిస్తుందని లోకేష్కు హితువు పలికారు.

# స్వచ్ఛ పులివెందుల కోసం ముందడుగు

### పులివెందులలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కు శ్రీకారం చుట్టిన బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీలో నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని బీటెక్ రవి, ఆర్డీవో చిన్నయ్య, కమిషనర్ ముని కుమార్ లతో కలసి శనివారం జెండా ఊపి ప్రారంభించారు. పులివెందుల మున్సిపాలిటీని పరిశుభ్రంగా,ఆరోగ్య కరంగా ఉంచే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లపై చెత్తను తొలగిస్తూ స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. చేతిలో చీపురుతో ప్రజలకు ఆదర్శం గా నిలుస్తూ, పరిశుభ్రతపై అవగాహన కల్పించా రు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, పరిశుభ్రమైన పట్టణం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ లేకుండా చెత్త బండ్లకే అందించాలన్నారు. చెత్త ఎక్కడంటే అక్కడ వేయడం వల్ల వాటిని ఆవులు తిని చని పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని కూడా మనం తగ్గిస్తే పర్యావరణాన్ని కాపాడిన వారం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జోగిరెడ్డి, వేంపల్లి ఇంచార్జ్ రఘునాథరెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా, ఆ క్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, దేవి రెడ్డి సంజీవరెడ్డి, సా రెడ్డి గంగాధర్ రెడ్డి, ఖాసీం వలి, కూటమి నాయకులు, కార్యకర్తలు , స్థానిక ప్రజాప్రతినిధులు, పారిశుధ్య కార్మికులు, యువత స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఆపరేషన్ క్లీన్ స్వీప్ కడప -హెచ్ ఎస్ భావన ఐఏఎస్

ప్రజా భూమి, కడప సిటీ :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశు భ్రతలో దేశంలోనే ఆదర్శ రా ష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభ మైన ఆపరేషన్ క్లీన్ సీప్ ప్ర త్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నేడు కడప నగరపాలక సంస్థ పరిధిలో కమిషనర్ హెచ్ ఎస్ భావన ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో భాగంగా కడప నగరపాలక సంస్థ పరిధిలోని మాసాపేట 26వ డివిజన్‌లో నేడు ప్రత్యేక పారిశు ద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కడప నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ ఎస్ భావన ఐఏఎస్ .ఈ సందర్భంగా ఆ మే మాట్లాడుతూ పరిశుభ్రమై న నగరం ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు, నగ ర అభివృద్ధికి ఎంతో కీలకమ ని తెలిపారు.ప్రజలు తమ ప రిసరాలను పరిశుభ్రంగా ఉం చడంలో భాగస్వాములు కావాలని,తడి,పొడి చెత్తను వే ర్వేరుగా అందించాలని, ఎక్క డపడితే అక్కడ చెత్త వేయకు శీడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రధాన రహదా రులు,అంతర్గత వీధులు,కాలువలు,చెత్త సేకరణ కేంద్రా లు,ఖాళీ స్థలాలు, ప్రజలు అ ధికంగా సంచరించే ప్రాంతాల లో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.మురుగు కాలువల శుభ్రపరిచే పనులు,చెత్త తొల గింపు,మలిన ప్రాంతాలలో బ్లీ చింగ్,ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.అడి షనల్ కమిషనర్ రాకేష్ చంద్ర కార్యక్రమంలో పాల్గొని పారిశు ద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో ప రిశీలించారు.శుభ్రత కార్యక్ర మాలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచనలు అందించారు.పా రిశుద్ధ్య కార్మికులు ప్రజా ఆరో గ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ, వారి సేవలను అభినందించా రు.ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్య క్రమం ద్వారా నగరంలో పరి శుభ్రతపై ప్రజల్లో మరింత చైత న్యం తీసుకురావడంతో పాటు కడప నగరాన్ని స్వచ్ఛమైన,ఆ రోగ్యకరమైన,సుందరమైన న గరంగా తీర్చిదిద్దేందుకు కడప నగరపాలక సంస్థ కట్టుబడి ఉ శీదని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ విభాగాధిపతులు, కార దర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి అరటి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

### రైతులు ఆందోళన చెందవద్దు

### పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి,లింగాల



లింగాల మండలంలోని మురారి చింతల, తాతిరెడ్డి పల్లె, కోమన్నూతల గ్రామాల్లో మొన్న రాత్రి కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులకు దెబ్బతిన్న అరటి తోటలను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి శనివారం ఉద్యాన శాఖ అధికారులతో , నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నేలకొరిగిన అరటి చెట్లు, పూర్తిగా దెబ్బతిన్న తోటలను పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.పంట నష్టంపై అధికారులు వెంటనే సమగ్ర నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులకు సూచించారు. నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా కృషి చేస్తామని తెలిపారు. అరటి తోటలు పూర్తిగా నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయగా, వారికి ధైర్యం చెబుతూ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలపై ముందస్తు ప్రణాళిక

### జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గంలో ముందస్తు ప్రణాళిక.

### స్థానిక సంస్థల ఎన్నికల పై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసిన జనసేన పులివెందుల ఇన్చార్జ్ డాక్టర్. హరీష్

ప్రజాభూమి,పులివెందుల



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ముందస్తు ప్రణాళిక సిద్ధంచేస్తున్నట్లుజనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్.హరీష్ మాట్లాడారు. తదనం తరం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై స్థానికేతర నేతలతో, కార్యకర్తలతో సమావేశమై భవిష్యత్తు ప్రణాళిక గురించి మాట్లాడడం జరిగింది. ఏ ఏ వార్డుల ల్లోఎవరెవరుని నిలబెట్టాలి, ఎవరెవరిని ఎంపీటీసీగా నిలబెట్టాలి, పులివెందుల టౌన్ లో ఎంతమంది పోటీ చేయాలి,వేముల, వేంపల్లి,లింగాల, తొండూరు, చక్రాయపేట, సింహాద్రిపురం తదితర మండలాల్లో ఎంతమందిని నిలబెట్టాలి, ఎవరెవరు పోటీలో నిలబడతారు అనే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మేము ఎక్కడైతే పులివెందుల నియోజకవర్గం లో పోటీ చేస్తున్నామో ఎంతమంది అభ్యర్థులను పోటీ రంగంలో నిలబెడతామో అంతమంది అభ్యర్థులు గెలుపు సాధించే దిశగా ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. మా నాయకుడు గెలుపొం దిన 100% స్ట్రైక్ రేటుతో మేము కూడా ఎంత మంది అభ్యర్థులను నిలబెడతామో అందరిని గెలుపు దిశగా 100% స్ట్రెయిక్ రేట్‌తో విజయం సాధిస్తామని ధీమా మాకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు, పెడపల్లి సుధీర్ రెడ్డి, పసుపులేటి శ్యామ్, దేవా, బాబావల్లి, జై చంద్ర, హితేష్ , ఇమాం భాష , థామస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థల అక్రమ ఆక్రమణపై వీఆర్వో సీరియస్

### నిర్మాణ పనులు నిలిపివేత



ప్రజాభూమి, సిద్ధవటం : మండలంలో ప్రభుత్వ డీకేటి స్థలాల ఆక్రమణలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. "రాజు తలుచుకుంటే కొరడా దెబ్బలకు కొరత లేదు" అన్న చందంగా, కొందరు కేటుగాళ్లు ప్రభుత్వ భూములపై కన్నేసి రాత్రికి రాత్రే గృహ నిర్మాణ పనులు ప్రారంభించేస్తున్నారు. పేద ప్రజల ప్రయోజనాలను పక్కనబెట్టి, రాజకీయ రంగు పూసి, బడా బాబులతో అధికారులకు ఫోన్లు చేయిస్తూ ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. తాజాగా, మండలంలోని శాఖరాజు పల్లి రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 262లో సుమారు ఐదు సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, అక్రమంగా గృహ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు అధికారులకు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదుపై శనివారం వీఆర్వో హరికృష్ణ తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించి,వాటిని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వీఆర్వో మాట్లాడుతూ.. గృహ నిర్మాణం చేపడుతున్న వ్యక్తి ఆ స్థలానికి సంబంధించిన అసలు పత్రాలను మండల తాసిల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి చూపించాలన్నారు. అధికారులు ఆ పత్రాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి పనులు చేపట్టాలని, అంతవరకు ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాలలో ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ఎస్. రాజంపేటలో వైభవంగా శ్రీ గంగమ్మ జాతర మహోత్సవాలు

### - ముఖ్య అతిథిగా పాల్గొన నున్న అతికారి క్రిష్ణ



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని ఎస్. రాజంపేట గ్రామం ఎస్సీ కాలనీలో వెలసిన శ్రీ గంగమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శనివారం మీడియాతో మాట్లాడుతూ, జాతరను పురస్కరించుకుని ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం పోతులరాజు గ్రామోత్సవం, ప్రత్యేక కోలాటాలు, అమ్మవారి కథా కాలక్షేపం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను వైభవంగా నిర్వహించనున్నారు. జాతరలో ప్రధాన ఘట్టమైన ఆదివారం నాడు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మస్తాన్, నాగార్జున, జ్యోతి, పెద్ద ఓబయ్య, బి. వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు,వాహన చోదకులకు రోడ్ భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన

### -ట్రాఫిక్ సిఐ జి.ప్రసాదరావు

ప్రజాభూమి, పులివెందుల



జిల్లా యస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలు మేరకు , పులివెందుల డి.యస్.పి మురళి ఉత్తర్వులు మేరకు, ట్రాఫిక్ సిఐ జి. ప్రసాదరావు ఆటో డ్రైవర్లకు, వాహన చొదకులకు, వాహన యజమానులకు రోడ్ భద్రతపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ట్రాఫిక్ సి.ఐ. ప్రసాదరావు మాట్లాడుతూ ఈ క్రింది ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వాహన రికార్డులు: ఆర్సి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి,మద్యం సేవించి వాహనా లు నడపరాదు, వాహనాలని అతివేగంతో నడపరాదు, పరిమితి కి మించి ఆటోలలో అధిక లోడ్ ఎక్కించుకోరాదు, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు.ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలి, వాహనాలను రాంగ్ పార్కింగ్ చేయరాదు. మైనర్ డ్రైవింగ్ చేయరాదు. ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత గురించి, రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదు/ వన్ వేలోకి ప్రవేశించరాదు. ఆటో డ్రైవర్లు ఆటోలోని ముందు సీట్లో ప్రయాణికు లను కూర్చో బెట్టరాదని వారికి హెచ్చరించారు. ప్రతి వాహన చోదకుడు ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలి లేని యెడల వారిపై చట్ట పరంగా చర్యలు తెసుకోబడతాయి అని తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ సిబ్బంది శ్రీనివాసులు, మహేష్, శివ శంకర్, మధుసూధన్ , ఆటో డ్రైవర్లు, వాహన చోదకులు పాల్గొన్నారు.



## పులివెందులలో పారిశుద్ధ్య కార్మికులు, మహిళల సమస్యలు తెలుసుకున్న బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పారిశుధ్య కార్మికులు, స్థానిక మహిళలతో ఆత్మీయంగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న పని పరిస్థితులు, మౌలిక వసతులు, ఇతర ఇబ్బందులపై వారు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విన్నారు.అలాగే స్థానిక మహిళలు ఎదుర్కొంటున్న తాగునీరు, పారిశుధ్యం, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కూడా చర్చించారు.ప్రజల సమస్య ల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వం తరఫున ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని బీటెక్ రవి భరోసా ఇచ్చారు. పారిశుధ్య కార్మికులు సమాజానికి ఎంతో కీలకమైన సేవ అందిస్తున్నారు. వారి సంక్షేమం, మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక దృష్టితో పని చేస్తాం అని ఆయన పేర్కొన్నారు.



# వైకుంఠాన్ని తలపిస్తున్న గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవ విద్యుత్ శోభ




ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మాడవీధులు దివ్య విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్నాయి. మే 23 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబించేలా అద్భుత విద్యుత్ అలంకరణలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు.శ్రీమహావిష్ణువు దశావతార మహిమను ప్రతిబింబించే విద్యుత్ అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. శ్రీ అనంతపద్మనాభ స్వామి రూపంతో పాటు మత్స్యావతారం, కూర్మావతారం, వరాహస్వామి, నరసింహావతారం, వామనావతారం, పరశురామావతారం, బలరామావతారం, శ్రీరామావతారం, శ్రీకృష్ణావతారం, కల్కి అవతారం రూపాలను విద్యుత్ కాంతుల్లో కళాత్మకంగా ఆవిష్కరించారు.రైల్వే స్టేషన్ సమీపంలో వామనావతారం, రాయలచెరువు గేట్ జంక్షన్ వద్ద బలరామావతారం, బేరీవీధిలో పరశురామావతారం, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద హనుమంతుని దివ్య రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.నాలుగు మాడవీధుల్లో విద్యుత్ ఆర్చ్‌లు, ఫ్లడ్‌లైట్లు, శోభాయమాన తోరణాలు, బాంబ్ స్టిక్స్, నడకదారుల వెంట ప్రత్యేక విద్యుత్ పందిళ్లు ఏర్పాటు చేశారు. వాహనసేవలను తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.ఈ దివ్య విద్యుత్ అలంకరణలు తిరుపతిని వైకుంఠనగరిని తలపించేలా మార్చేశాయి. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు టీటీడీ ఎలక్ట్రికల్ విభాగం అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో ఈ అలంకరణలను రూపొందించారు.

# తిరుపతి జిల్లా ,ఎస్పీ, సుబ్బారాయుడు ఆధ్వర్యంలో , సమాజంలో మార్పు కోసం,మెగా కౌన్సిలింగ్




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. శనివారం 23-05-2026 వ తేదీన తిరుపతి జిల్లా, తిరుపతి పట్టణంలోని ఎస్పీ కార్యాలయం వద్ద తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎల్. సుబ్బరాయుడు, ఐ,పీ,ఎస్, ఆధ్వర్యంలో




మెగా కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా, పరిధిలోనీ యాక్టివ్‌గా ఉన్న రౌడీషీటర్లు, గంజాయి సేవించే వారు మరియు అమ్మే వారు, 14 సంవత్సరాల లోపు బాలికలపై అత్యాచారాలకు పాల్పడి పోక్సో కేసుల్లో నిందితులుగా ఉన్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 485 మంది హాజరై కౌన్సిలింగ్ పొందారు. కౌన్సిలింగ్ సందర్భంగా ఎస్పీ , మాట్లాడుతూ, ఇకపై ఎటువంటి నేర కార్యకలాపాలలో పాల్గొన్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవడమేకాకుండా అవసరమైతే పి.డి యాక్ట్ నమోదు చేసి, రాష్ట్ర బహిష్కరణ చర్యలు కూడా, చేపడతామని హెచ్చరించారు. రేణిగుంట సబ్ డివిజన్ తరఫున మొత్తం 109 పోలీసుసిబ్బంది, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వై. శ్రీనివాసరావు, రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయ చంద్ర ,మరియు రేణిగుంట సబ్ డివిజన్‌కు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# నాగలాపురం:లారీలోనే డైవర్ మృతి



ప్రజా భూమి ప్రతినిధి నాగలాపురం. నాగలాపురం మండలం కారణి సమీపంలో డాబాలో ఒకరు చనిపోయారు.ఓ గ్యాస్ ట్యాంకర్ శుక్రవారం రాత్రి డాబా వద్దకు వచ్చింది. అక్కడ పార్కింగ్ చేసి వాహనాల్లో డ్రైవర్ నిద్రపోయాడు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో లారీ డ్రైవర్ లు గమనించగా లారీ లోనే డ్రైవర్ చనిపోయాడు. డాబా నిర్వాహకులు పోలీసు సమాచారం అందించారు. మృతుడు తమిళనాడు రాష్ట్రంలో నమకల్ కు చెందిన శవంగా గుర్తించినట్లు నాగలాపురం ఎస్ఐ సునీల్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తివేడు ప్రభుత్వ గవర్నమెంట్ హాస్పిటల్ తరలించారు.

# బ్రహ్మోత్సవాలకు ముందుగా నారాయణవనంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వైభవం



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వైభవంగా నిర్వహించనున్నారు. ఉదయం 8.15 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పవిత్ర ఆలయ శుద్ధి మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య జరుగనుంది.మే 28 నుండి జూన్ 5వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందుగా ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక శోభను మరింత పెంపొందించే ఉద్దేశంతో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆలయ సంప్రదాయంగా కొనసాగుతోంది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను శుద్ధి జలాలతో పరిశుభ్రపరుస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలను కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం అనంతరం మధ్యాహ్నం 2.30 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతించనున్నారు.

# పొలిట్ బ్యూరో జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

ప్రధానమంత్రి పిలుపు మేరకు చేపడుతున్న పొదుపు చర్యల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ శనివారం జూమ్‌లో నిర్వహించిన పొలిట్ బ్యూరో సమావేశంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తన కార్యాలయం నుంచే పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై చర్చించారు. పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ వర్చువల్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా పలువురు కీలక నేతలు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుతో పాటు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, మహానాడు ఏర్పాట్లు, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సంస్థాగత నిర్మాణం, ప్రజల్లోకి పార్టీని మరింత బలోపేతంగా తీసుకెళ్లే కార్యాచరణ పై విస్తృతంగా చర్చించారు. అలాగే కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లడం, స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావడం వంటి అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి.


# చంద్రగిరి మండలం, కొత్త శానంబట్ల హరిజనవాడలో ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలు కబ్జా



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

20 ఏళ్ళ క్రితం దళితులకు ఇంటి పట్టాలు ఇచ్చారని చెబుతున్న దళితులు.దళితుల స్థలాలను దౌర్జన్యంగా కబ్జా చేసి, పెన్సింగ్ వేస్తున్న ఆగ్రామానికి చెందిన ఓ వైద్యుడు.దళితుల ఇంటి పట్టాలను కబ్జాపై రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు.మా భూమి మాకు ఇప్పించి రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని కోరుతున్న దళితులు.

# హెలిప్యాడ్ వద్ద ఏపీ సీఎం చంద్రబాబుకి సాదర స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంజీవిని పథకాన్ని చిత్తూరు జిల్లాలో ప్రారంభించేందుకు యాదమర్రికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబునాయుడు కి హెలిప్యాడ్ వద్ద జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి తో కలిసి సాదర స్వాగతం పలికిన పొలిట్ బ్యూరో సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు.

# మహామండలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలి -ఆలయ ధర్మాధికారి సుబ్రహ్మణ్యం శర్మ

## 119000 విరాళం ప్రకటించిన మేకల తిరుమలరెడ్డి దంపతులు





ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

రామచంద్రాపురం మండలంలో నూతనంగా నిర్మిస్తున్న మహా మండలేశ్వరు స్వామి ఆలయ నిర్మాణానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి సతీమణి మాధవి తో కలిసి 1,19,000 రు విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయల చెరువు పంచాయతీ ఛాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా మహామండలేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణానికి ఇటీవల భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాయల చెరువు గ్రామానికి చెందిన మేకల తిరుమలరెడ్డి దంపతులు తమ వంతు సహాయం 119000 విరాళంగా ఇస్తున్నట్లు ఆలయ ధర్మాధికారి సుబ్రహ్మణ్యం శర్మకు తెలిపారు. శనివారం ఆలయ నిర్మాణానికి కావలసిన మూడు ట్రాక్టర్లు కాశిరాళ్లకు ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి తిరుమల రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మహా మండలేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేయడం సమీప గ్రామాల పూర్వజన్మ సుకృతమన్నారు. ఆలయ నిర్మాణానికి తన ఈ చిన్న సహాయం చేయడం ఎంతో ఆనందమని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మాధికారి సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ మహిమాన్వితమైన మహా మండలేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో భాగస్వాములై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# తిరుపతిలో భూ అక్రమాలపై ఆరోపణలు.. భూమన అభినయ్‌రెడ్డి లక్ష్యంగా తీవ్ర విమర్శలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతిలో భూ ఆక్రమణలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలు, బినామీ వ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఆటోనగర్ ప్రాంతంలో ప్రధాన రోడ్డుకు ఆనుకుని కోట్ల రూపాయల విలువ చేసే భూములను అక్రమంగా ఆక్రమించుకున్నారంటూ భూమన అభినయ్‌రెడ్డిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.తన అనుచరుడు అజయ్‌ను బినామీగా ఉపయోగించి భూముల వ్యవహారాలు నడిపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తుడా, మున్సిపల్, ప్రభుత్వ భూములతో పాటు పేదల భూములపై కూడా కన్నేశారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇటీవల ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఓటమి పాలైనప్పటికీ ప్రజాభిప్రాయాన్ని గౌరవించకుండా వ్యవహరిస్తున్నారని విమర్శకులు ఆరోపిస్తున్నారు. తిరుపతిలో వందలాది మంది బాధితులు ఉన్నారని, వైఎస్సార్ కుటుంబం పేరును అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అలాగే నగరంలో ఎలాంటి చిన్న సంఘటన జరిగినా వాటికి జేబీ శ్రీనివాస్, రవి నాయుడు పేర్లు జోడిస్తూ ప్రచారం చేయాలని సూచనలు ఇస్తున్నారనే విమర్శలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఈ ఆరోపణలపై సంబంధిత వర్గాల స్పందన రావాల్సి ఉంది.

# చిరుధాన్యాల సాగు పై రైతులకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చిరుధాన్యాల సాగుపై రైతులకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి రైతు భరోసా కేంద్రం నందు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులను ఉద్దేశించి మారుతున్న మానవ జీవన విధానాలను అనుసరించి ప్రస్తుతం వ్యవసాయ విధానాలను పూర్తిగా మారాలని ప్రతి రైతు ఎంతో కొంత విస్తీర్ణంలో సేంద్రియ సాగు చేపట్టాలని తద్వారా మానవ ఆరోగ్యంతో పాటు నేలతల్లిని ఆరోగ్యాన్ని కాపాడడం ద్వారా సుస్థిర వ్యవసాయం సాధించవచ్చునని తెలిపారు. అనంతరంజిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తమ పరిధిలోని రైతులు చేత తప్పనిసరిగా సేంద్రియ సాగు చేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ శాస్త్రవేత్తలు ఎంపిక చేసిన రైతులకు వేపనూనె ,సజ్జ విత్తనాల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీ ఎన్ ఎఫ్ డిపిఎం షణ్ముగం, పీఎండీఎస్ కిట్ల ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయ అధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది రైతుల పొలాలలో భూసార పరీక్షలను శాస్త్రీయ పద్ధతుల ద్వారా సేకరించి ప్రయోగశాలలకు పంపి ఫలితాలు వచ్చిన తర్వాత రైతులకు అందజేసి వాటిని గురించి రైతులకు విశ్లేషించి వివరించాలని తెలియజేశారు. ఏపీ ఎఫ్ ఆర్ రిజిస్ట్రేషన్ ఇంకా చేసుకోని రైతులకు ఏపీ ఎఫ్ ఆర్ రిజిస్ట్రేషన్ చేయాలని, అలాగే రైతుల మొబైల్ నందు ఏపీ ఏఐఎంఎస్ అప్ ను రైతుల ఆధార్ తో లాగిన్ చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు వేమన,రెడ్డి రామ్,రాజేష్, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, ఏ డి ఎ మనోహర్ బాబు, డిపిఎం షణ్ముగం, మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఏ ఈ ఓ లు అమీర్ ,భరత్ గణేష్, ప్రజ్ఞ, సచివాలయ వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు, పాల్గొన్నారు.

# గంగమ్మ అమ్మవారికి వెండి కవచాలు బహుకరణ



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

చిల్లకూరు గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి అమ్మవారికి 5 కేజీల వెండి కవచాలను ఆమారి శ్రీధర్, సుప్రియ దంపతులు అందజేశారు. వారి కుమారుడు ఆమారి భావేష్ జన్మదినం సందర్భంగా అమ్మవారికి వెండి కవచాలను బహుకరిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణ ప్రసాద్ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, వెండి కవచాలతో అమ్మవారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఆమారి శ్రీనివాసులు, సుదమ్మ. చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొండా రామచంద్రారెడ్డి, మరియు దేవస్థాన కమిటీ సభ్యులు పిల్లెళ్ళ సురేష్ యాదవ్, కాటూరి నవీన్ చంద్ర యాదవ్, వెంకటేష్ యాదవ్, పిల్లెళ్ళ గోవర్ధన్ యాదవ్, గోపి యాదవ్, కోకోలు రాజశేఖర్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, గుర్రం శ్రీనివాస్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు.

# ఏపీ ముఖ్యమంత్రి తో భేటీ అయిన గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి అమరావతి.

అమరావతి సచివాలయం నందు నవ్యాంధ్ర నిర్మాత పేదల పెన్నిధి నిరంతరం రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల గ్రంథాలయ ల చెస్ వసూళ్లు నేరుగా గ్రంథాలయ అకౌంట్లకు జమ చేయమని ఇటీవల కలెక్టర్ల సమావేశంలో ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి అదేవిధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ లో ఉన్న ప్రభుత్వం ద్వారా రావలసిన పెండింగ్ చెస్ బకాయిలు జిల్లాలో ఉన్న గ్రంథాలయ భవనాల పూర్తి వివరాలు శాశ్వత మరియు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగ నియామకాలకు సంబంధించి పూర్తి వివరాలను సమగ్రమైన నివేదిక రూపంలో వారికి అందజేయడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గూర్చి పార్టీ పరంగా జరుగుతున్న కార్యక్రమాలను గూర్చి పూర్తి వివరాలను ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి వారికి తెలియపరిచారు.

# సీడ్ బాల్స్‌తో భూమికి జీవం.. వేమూరులో మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయ అవగాహన




ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి జిల్లా డీపీఎం షణ్ముగం ఆదేశాల మేరకు తిరుపతి రూరల్ మండలంలోని వేమూరు గ్రామంలో సమైక్య మహిళా సభ్యులతో కలిసి సీడ్ బాల్స్ తయారీపై సామూహిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎండ తీవ్రత కారణంగా భూమి వేడి కాకుండా పలు రకాల విత్తనాలను పెల్లెటైజేషన్ విధానంలో సీడ్ బాల్స్ రూపంలో తయారు చేసే ప్రక్రియపై మహిళలకు వివరించారు.ఈ సందర్భంగా ఫార్మర్ మాస్టర్ అయ్యప్ప నాయుడు మాట్లాడుతూ.. వివిధ రకాల విత్తనాలను వెదజల్లడం వల్ల భూమిలో వివిధ వేర్ల వ్యవస్థ అభివృద్ధి చెంది, నేలలోని సూక్ష్మజీవులు సజీవంగా ఉంటాయని తెలిపారు. దీంతో నేల సారవంతం పెరిగి ప్రకృతి సమతుల్యత కాపాడబడుతుందని మహిళా రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థుల విజయమే లక్ష్యం -- రిమీడియల్ తరగతులను పరిశీలించిన ఎంఈఓ మునిసుబ్రమణ్యం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల రిమీడియల్ తరగతులను మండల విద్యాశాఖ అధికారి ఎ. మునిసుబ్రమణ్యం సందర్శించారు. విద్యార్థుల హాజరు బోధన విధానం ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రత్యేక శిక్షణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎంఈఓ, నిరుత్సాహానికి లోనుకాకుండా క్రమశిక్షణతో చదివితే తప్పకుండా ఉత్తీర్ణత సాధించవచ్చని సూచించారు. ప్రతి విద్యార్థి తన బలహీనమైన విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో సాధన చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల స్థాయిని గుర్తించి సులభమైన పద్ధతుల్లో బోధన అందించాలని, ప్రతి రోజు పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిమీడియల్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



# పార్టీలకతీతంగా సీఎంఆర్ చెక్కుల పంపిణీ - ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,





ముఖ్యమంత్రి సహాయనిధి 24వ విడత 51 చెక్కులనులబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయం నందు పంపిణీ చేసిన - డాక్టర్ పాశిం సునీల్ కుమార్ .అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13 లక్షల 73 వేల 388 రూపాయుల- 51 చెక్కులను పంపిణీ చేసిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశిం సునీల్ కుమార్ గూడూరు పట్టణం లబ్ధిదారులు..యర్రం నమీష్ ,నరసింగరావు పేట,33795, మందతి ప్రసాద్ ,నరసింగరావు పేట,20901 బుజ్జ శారద ,డివిఆర్ పల్లి,24000,ఆత్మకూరు స్వప్న ,అశోక్ నగర్,25541 విన్నమల చంద్రయ్య , నలజాలమ్మ వీధి,25560, పాముజుల సుబ్రమణ్యం ,నరసింగ రావు,28200 మొగిలి ఇందిరమ్మ,అశోక్ నగర్,25000 కరీముల్లా షేక్ ,జెఎన్ఆర్ కాలనీ,37205, బాలవోలు సుజాత ,దుర్గతి నగర్,36327 మల్లి యుగంధర్ ,బొగ్గులదిబ్బ 20933 తథురు హీరాలాల్ ,నెల్లటూరు గ్రామం,18500, నెల్లతురు మనస ,నెల్లటూరు గ్రామం,23400, మాముదురి మస్థానయ్య ,నెల్లటూరు గ్రామం,25655, గూడూరు రూరల్ మండలం లబ్దిదారులు షేక్ రాజా సాహెబ్ ,కందలి గ్రామం,27726, షేక్ మస్థానమ్మ ,వింధురు గ్రామం,23400, పుష్పల సునీల్ ,వింధురు గ్రామం,35655, కురుగొండ మస్థానమ్మ ,పరిచర్ల గ్రామం,28920 తాటిపర్తి భాగ్యమ్మ ,పరిచర్ల గ్రామం,25655, భతాల భారతి ,మిట్టత్మకూర్ గ్రామం,23400 చిల్లకూరు మండలం లబ్దిదారుల వివరాలు.. అమృతం వెంకటయ్య ,నాంచారం పేట గ్రామం,29000, గెద్దెల పోలయ్య ,ముత్యాలపాడు గ్రామం,28421 కల్లూరు ఉష రాణి ,చిల్లకూర్ గ్రామం,24000, కన్నా అశ్విని ,తీపనూరు గ్రామం,34515 కుమారి హేమలత ,కాకువారిపాలెం గ్రామం,30028 షేక్ అన్సార్ బాషా మరణం ఎ/శీ నురజాహాన్ బీ ,తిమ్మనగరి పాలెం గ్రామం,39214, చెన్నూరు రమణ రెడ్డి ,చిల్లకూర్ గ్రామం,24746 చిల్లకూరు వెంకటేశ్వర్లు ,చిల్లకూర్ గ్రామం,20524

కోట మండలం లబ్దిదారుల వివరాలు...పండ్లూరు శోభమ్మ, ఉనుగుంటపాలెం గ్రామం,30501 అసం వెంకటేశ్వర్లు ,విద్యానగర్ గ్రామం,22642,పమల ఉయ్యలమ్మ ,తిమ్మనాయుడు పాలెం గ్రామం,24000,మహమ్మద్ యాసీన్ ,కోట గ్రామం,33192 చెంబెటి రాజమ్మ ,వీరారెడ్డి సత్రం గ్రామం,25920,షేక్ నౌషాద్ ,పుచలపల్లి గ్రామం,13795 థాటిమెటి లక్ష్మి ,కేశవరం గ్రామం,25920,బత్తలపల్లి సాయి సందీప్ చైల్డ్ జ/శీ భత్తలపల్లి శ్యామలమ్మ ,వజ్జవారిపాలెం గ్రామం,32515, పోలాని పెంచలయ్య ,వాంజివాక గ్రామం,20524 అమరావతి సుధా ,జరుగుమల్లి గ్రామం,30028, కోట చంద్రిక ,కోకుపాడు గ్రామం,29461 పెల్లూరు శకుంతల ,కొక్కుపాడు గ్రామం,18532 వాకాడు మండలం లబ్దిదారుల వివరాలు...కొప్పోలు శాంతమ్మ, దుగరాజపట్నం గ్రామం,27101 ఈదురు యెలియ ,కొండూరు గ్రామం,35803, కరికటి ఆది లక్ష్మి , ములపడవ గ్రామం,32111, సయాద్ అయేషా ,వాకడు గ్రామం,23400, కుంబల కృష్ణవేణి ,బుడిదలవాగు గ్రామం,42205 చిట్టమూరు మండలం వారి లబ్దిదారుల వివరాలు.. కొమ్మా ధన్య శ్రీ చైల్డ్ జ/శీ పసుపలేటి సాయిలత ,యెల్లాసిరి గ్రామం,33607, బద్దెలి వెంకట కృష్ణయ్య ,చిట్టమూరు గ్రామం,13795, చిట్టెటి లీలమ్మ ,గుణపాపు గ్రామం,25920 తుపిలి తులసి ,గుణపాడు గ్రామం,23795, తుపిలి సుబ్రమణ్యం ,గుణపాడు గ్రామం,30000 పత్రి శివాజీ ,గుణపాడుగ్రామం,15000 కొండపురం సుబ్బమ్మ ,కలగుర్తిపాడు గ్రామం,23400 ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే గారిని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అలిపిరి తోపుడుబండ్ల తొలగింపుపై ఉద్రిక్తత..

## సిఐటియు నేతల అరెస్టులకు నిరసనగా మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి




అలిపిరి ప్రాంతంలో దశాబ్దాలుగా జీవనోపాధిగా తోపుడుబండ్లపై వ్యాపారం చేసుకుంటున్న పేద చిరు వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని మున్సిపల్ అధికారులు, పోలీసు యంత్రాంగం అమానుషంగా వ్యవహరించిందని సిఐటియు నాయకులు తీవ్రంగా ఆరోపించారు. శనివారం ఉదయం భారీ పోలీసు బలగాలు, జెసిబిలు, ట్రాక్టర్లతో చేరుకుని సుమారు రూ.40 వేల నుంచి రూ.50 వేల విలువైన 25కి పైగా తోపుడుబండ్లను ధ్వంసం చేసి తరలించారని మండిపడ్డారు. ఈ చర్యలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహిళలు, వృద్ధులను బలవంతంగా లాగిపడేసి దౌర్జన్యానికి పాల్పడ్డారని, ఈ ఘటనలో ఓ మహిళా వ్యాపారి చేయి విరిగిందని సిఐటియు ఖండించింది.గత 40 ఏళ్లుగా అలిపిరి నుంచి జూపార్క్ వరకు పసుపు, కుంకుమలు విక్రయిస్తూ, తక్కువ ధరలకు భక్తులకు ఆహారం అందిస్తూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల ఉపాధిని నాశనం చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పాటైన ఈట్ ఫుడ్ వ్యాపారాలకు మేలు చేసేందుకే ప్రభుత్వం కుట్రపూరితంగా పేదలపై చర్యలు తీసుకుందని ఆరోపించారు. అధికారుల చర్యలను అడ్డుకునేందుకు వెళ్లిన సిఐటియు నాయకులపై పోలీసులు కఠినంగా వ్యవహరించారని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం, తోపుడుబండ్ల వ్యాపారస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బుజ్జి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి. బాలసుబ్రహ్మణ్యం, శ్రామిక మహిళా కన్వీనర్ ఆర్. లక్ష్మి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి. మునిరాజాలను బలవంతంగా అరెస్టు చేసి వెస్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలించి 151 సెక్షన్ కింద కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. నగరంలో బడా ఆక్రమణలు అధికారులకు కనిపించకపోయినా, పేద చిరు వ్యాపారులపైనే చర్యలు తీసుకోవడం అధికారుల పక్షపాత వైఖరికి నిదర్శనమని విమర్శించారు. భవానీనగర్ నుంచి కేటీ రోడ్, ఆర్టీసీ బస్టాండ్ నుంచి కపిలతీర్థం వరకు ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఆక్రమణలకు గురైనా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో నాయకులు మాట్లాడుతూ ధ్వంసమైన బండ్లు, సామాగ్రికి మున్సిపాలిటీ తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, 2018లో ఇచ్చిన హామీ ప్రకారం అదే ప్రాంతంలో తిరిగి వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మున్సిపల్ యంత్రాంగమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర, నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్, నగర ప్రధాన కార్యదర్శి ఎం. మాధవకృష్ణ, నాయకులు వాసు, మురళి, శీను, మునిరత్నం, శోభ, మంజుల, భాష, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను సాధించాలి

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు




రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి స్వర్ణ గ్రామం సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి అందులో స్వర్ణ గ్రామంసచివాలయం వ్యవస్థ లో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 అనుసరించి ప్రతి మండల స్థాయిలో మండలం స్వర్ణ గ్రామం సచివాలయ అధికారిని నియమించింది వారికి 28 జిల్లాల నుండి వచ్చినటువంటి డిప్యూటీ ఎంపీడీవో వా+టూఔ భాగంగా వారికి విస్తరణ శిక్షణ కేంద్రంలో నెల రోజులు పాటు ఫౌండేషన్ ట్రైనింగ్ నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా 28 జిల్లాల నుంచి వచ్చినటువంటి డిప్యూటీ ఎంపీడీవో జి ఎస్ డబ్ల్యూ ఎస్ వారు క్షేత్రస్థాయి అవగాహన కోసం ఏర్పేడు మండలం డిప్యూటీ ఎంపీడీవో రమణ ఆధ్వర్యంలో కందాడు స్వర్ణ గ్రామ సచివాలయం క్షేత్ర సహాయ అవగాహన నిమిత్తం ఈరోజు కందాడు గ్రామ సచివాలయం సందర్శించడం జరిగినది ఇందులో భాగంగా కందాడు పంచాయతీ అభివృద్ధి అధికారి జనార్దన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మీరందరూ కందాడు స్వర్ణ గ్రామ సచివాలయం రావడం ఎంతో సంతోషం ఇక్కడ పనిచేస్తున్న ఉన్నటువంటి స్వర్ణ గ్రామం సచివాలయ ఉద్యోగులను పరిచయం చేసి వారిని నాలుగు గ్రూపులుగా విభజించి స్వర్ణ గ్రామ సచివాలయం వ్యవస్థ స్వరూపాన్ని చర్చించమని ఆదర్శవంతమైనటువంటి విధి విధానాలను ఏ విధంగా మన అమలుపరచాలి కందాడు స్వర్ణ గ్రామ సచివాలయంలో ఎలాగా సేవలను అదేవిధంగా సంక్షేమ కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతుంది అదేవిధంగా నైపుణ్యానికి సంబంధించినటువంటి సర్వేలు ఏ విధంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఇంటింటా సర్వే స్వరూపాలను విధి విధానాలను అన్నిటినీ నాలుగు గ్రూపులుగా స్వర్ణ గ్రామ సచివాలయం ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్లను ఆరోగ్య కేంద్రాలను మరియు సచివాలయ వ్యవస్థలో ఉన్నటువంటి ఫంక్షన్ రిసల్ట్ చర్చించి వ్యవస్థాపక మంచి కార్యక్రమాలను ఉత్తమ పద్ధతులపై , మనమిత్ర మరియు ప్రభుత్వము నుండి లబ్ధిదారునివైపు అనే అంశాలపైఅవగాహన చేసుకున్నారు ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి బ్యాచ్ గా విస్తరణ శిక్షణా కేంద్ర శ్రీకాళహస్తిలో లాంగ్ టర్మ్ ఫౌండేషన్ ట్రైనింగ్ తీసుకుంటున్న డిప్యూటీ ఎంపీడీవోలు కందాడు స్వర్ణ గ్రామ సచివాలయం నిర్వహిస్తున్నటువంటి అన్ని కార్యక్రమాలను పర్యవేక్షించి వారి అభిప్రాయాలను వెలిబుచ్చాడు ఇందులో కందాడి స్వర్ణ గ్రామ సచివాలయం సంబంధించి అధికారులందరూ పాల్గొన్నారు శిక్షణ కార్యక్రమం కోర్స్ డైరెక్టర్ అమర్నాథ్ మరియు మధుసూదన్ హనుమంతరావు పాల్గొన్నారు ఈ క్షేత్రస్థాయి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించినటువంటి స్వర్ణాంధ్ర విషన్ 2047 ఏ విధమైనటువంటి అంశాలు జోడించుకోవాలి వాటిని ఏ విధంగా పర్యవేక్షించాలో 6 సిక్స్ పిల్లర్స్ అయినటువంటి విధానాలను ఏ విధంగా అర్థం చేసుకో ప్రతి కుటుంబానికి సేవలు ఎద ఈ విధంగా అందించాలి నైపుణ్యాలను ఏ విధంగా వారికి మార్గం చూపాలి అదేవిధంగా వృద్ధి ఏ విధంగా సాధించాలి అనే వాటిపై శిక్షణా కార్యక్రమ క్షుణ్ణంగా వివరించారు ఇందులో భాగంగా ఆరోగ్యమైనటువంటి ఆంధ్ర ప్రదేశ్ సంపన్నమైనటువంటి ఆంధ్రప్రదేశ్ ని సంతోషకరమైనటువంటి ఆంధ్రప్రదేశ్ ని ఏ విధంగా మనం నిర్మించాలి ఏ విధంగా స్వర్ణ గ్రామ సచివాలయం దీనికి దోహదపడతాయి అనే విధివిధానాలను చక్కగా విశ్లేషించారు రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీ ఎంపీడీవో అయినటువంటి వారు శిక్షణ కార్యక్రమంలో భాగంగా కందాడు క్షేత్ర అవగాహన ఎంతో దోహద పడింది అని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కందాడు స్వర్ణ గ్రామ సచివాలయం అన్ని సంక్షేమ కార్యక్రమాలు చాచురేషన్ స్థాయికి తీసుకు వెళ్లినటువంటి స్వర్ణ గ్రామ సచివాల సిబ్బంది అభినందించారు ఇంకా కష్టపడి అందరి సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ ను స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను సాధించడానికి సమిష్టిగా మనమందరం కృషి చేయాలి అని అమర్నాథ్ మరియు మధుసూదన్ పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి సహకారం అందించినటువంటి ఏర్పేడు మండల అభివృద్ధి కి మరియు కందాడు స్పెషలాఫీసర్ కీ విస్తరణశిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ అయినటువంటి విద్యా రమ కృతజ్ఞతలు తెలియజేశారు

# గ్రామీణ ఆరోగ్య రంగంలో నూతన విప్లవం..

## చిత్తూరు జిల్లా యాదమరిలో 'సంజీవిని' పథకానికి శ్రీకారం

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు



చిత్తూరు జిల్లా యాదమరిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన "సంజీవిని ప్రాజెక్టు" రాష్ట్ర గ్రామీణ ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని చిత్తూరు పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు.సంజీవిని పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్" లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. పేదవాడికి కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఆరోగ్య సంజీవని హెల్త్ కార్డులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తోందన్నారు.సంజీవిని పథకం అమలులో భాగంగా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా చికిత్స మరింత సులభతరం అవుతుందని, ప్రత్యేక యాప్ ద్వారా వైద్యుల సలహాలు కూడా పొందే అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రతి ఇంటికి ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందించడంతో పాటు, ఇంటి వద్దనే 42 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను ప్రజల ఇంటి వద్దకే తీసుకురావడం ఆరోగ్య రంగంలో ఒక కొత్త అధ్యాయమని అభిప్రాయపడ్డారు.ఇకపై చిన్న చిన్న ఆరోగ్య సమస్యల కోసం ప్రజలు ఆసుపత్రుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా... ఇంటి వద్దనే పరీక్షలు, వైద్య సలహాలు అందుబాటులోకి రావడం ద్వారా గ్రామీణ ప్రజలకు భారీ ఊరట లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన దగ్గుమళ్ల ప్రసాదరావు... ఆరోగ్యవంతమైన ప్రజలే రాష్ట్రానికి నిజమైన సంపద అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని మరింత బలపరచాలని ఆయన కోరారు.

# నాయుడుపేట కీర్తి కిరీటంలో మరో మణిహారం

**ప్రతిష్టాత్మక 'ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్' కు పిట్ల హరి కృష్ణ ఎంపిక. యూపీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటి కేంద్ర ప్రభుత్వ ఉన్నత ఉద్యోగానికి ఎంపికైన నాయుడుపేట వాసి.**

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట



హరి కృష్ణకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి. కష్టపడి చదివితే సివిల్ సర్వీసెస్ సాధించడం అసాధ్యమేమీ కాదని నిరూపించిన యువ కెరటం -- దయాకర్ రెడ్డి.తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణానికి చెందిన ప్రముఖ యువకుడు, మన ప్రాంత మిత్రుడు పిట్ల హరి కృష్ణ జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి సరికొత్త రికార్డు సృష్టించారు. భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన, సివిల్ సర్వీసెస్ పరిధిలోని ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ ఉద్యోగానికి యూపీఎస్సీ ద్వారా ఆయన ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా అత్యంత కఠినమైన పోటీ ఉండే ఈ సివిల్స్ సర్వీసెస్ విభాగంలో నాయుడుపేట మట్టి బిడ్డ ఉన్నత స్థానాన్ని కైవసం చేసుకోవడంపై స్థానికంగా సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. .ఘనంగా సన్మానించిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డిలిశ్రీ పిట్ల హరి కృష్ణ సాధించిన ఈ అసాధారణ విజయ సమాచారం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి తక్షణమే స్పందించారు. శనివారం ఆయన హరి కృష్ణను ప్రత్యేకంగా కలుసుకుని, శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు కేంద్ర సమాచార, పౌరసంబంధాల మంత్రిత్వ శాఖ పరిధిలో అత్యంత కీలకమైన ఐఐఎస్ అధికారిగా మన ప్రాంత యువకుడు దేశానికి సేవలు అందించబోతుండటం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.

యువతకు ఆదర్శం -- కష్టపడితే సాధ్యమే : ఈ సందర్భంగా సన్నారెడ్డి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎలాంటి లగ్జరీ బ్యాక్‌గ్రౌండ్ లేకపోయినా, పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమ ఉంటే సివిల్ సర్వీసెస్ వంటి అత్యున్నత లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని హరి కృష్ణ నిరూపించాడన్నారు. ఈ విజయం నాయుడుపేట చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఎంతో మంది గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు గొప్ప స్ఫూర్తినిస్తుందని కొనియాడారు. భవిష్యత్తులో హరి కృష్ణ తన విధుల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, పుట్టిన గడ్డకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, హరి కృష్ణ మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని అభినందనలు జల్లు కురిపించారు.

## తిరుచానూరులో పద్మావతి అమ్మవారి దర్శనం.. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, దేవి నేని ఉమా దంపతులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్



శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం లో తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి దంపతులు, టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు దంపతులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, ఆలయ అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్ధమాల గంగయ్య పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన :మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు



నియోజకవర్గం లో తొట్టంబేడు మండలం,బోనుపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అర్ధమాల గంగయ్య ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు వారి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,కోవి చంద్రయ్య నాయుడు, గంగాధరం, శ్రీవారి సురేష్ బోనుపల్లి పంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వర్చువల్ మహానాడుకు బుచ్చినాయుడు కండ్రిగ టిడిపి శ్రేణుల సన్నాహాలు

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ నెల 27, 28 తేదీలలో నిర్వహించనున్న వర్చువల్ మహానాడు విజయవంతానికి సంబంధించిన సమావేశం నిర్వహించారు. జాతీయ అధ్యక్షుడు, నారా చంద్రబాబు నాయుడు సూచనలతో, వర్కింగ్ ప్రెసిడెంట్, నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు, సత్యవేడు తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి సమన్వయంతో పార్టీ నాయకులు సమావేశమై మహానాడు ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, గ్రామ స్థాయిలో మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం వంటి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మండల అధ్యక్షులు చెంచు రామానాయుడు, క్లస్టర్ కన్వీనర్ ముని చంద్ర నాయుడు, సంయుక్తంగా మాట్లాడుతూ మండలంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు వర్చువల్ మహానాడులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు మహానాడు వేదిక ఉపయోగపడుతుందని, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ భాస్కర్ యాదవ్, టిడిపి యూత్ ప్రెసిడెంట్ రవి నాయుడు, తిరుపతి జిల్లా మీడియా కోఆర్డినేటర్,కార్తీక్ నాయుడు కారణమెట్ట, ఐ టి డి పి, తొశీడా రమేష్ బత్తల గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు



## మంగళగిరి శిక్షణ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి కుంచం దయాకర్



ప్రజా భూమి ప్రతినిధి, వాకాడు

మంగళగిరిలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ శిక్షణ కార్యక్రమానికి తిరుపతి పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి కుంచం దయాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుంచం దయాకర్,ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మరియు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించడం వంటి అంశాలపై నాయకులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

## బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న యువకుడు..!



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చంద్రగిరి పట్టణంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. చంద్రగిరి పట్టణం దిగువ వీధికి చెందిన దివంగత ధనుంజయ రాజు, మునికుమారిల కుమారుడు ఆకాష్ (19)చంద్రగిరి సమీపంలో పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ రైతు పొలంలోని బావిలో దూకి మృతి చెందాడు. శుక్రవారం రాత్రి ఆకాష్ తన నడుముకి రాయి కట్టుకుని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు స్నేహితులకు ఫోటోలు పంపాడు. ఈ విషయం స్నేహితులు కువైట్ లో వున్న తల్లి మునీకుమారికి ఫోన్ ద్వారా తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు తెలిపింది. వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకోగా,బావి గట్టు వద్ద ఆకాష్ చెప్పులు కనిపించాయి. రాత్రి ఎంత వెతికినా ఆచూకీ లభించక పోవడంతో, శనివారం ఉదయం 6 గంటల నుండి ఫైర్ సిబ్బంది రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఫైర్ సిబ్బంది బావిలో నుంచి ఆకాష్ మృతదేహాన్ని వెలికి తీశారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వైయస్ రాజారెడ్డి వర్ధంతి

### -సమాధి వద్ద నివాళులర్పించిన వైఎస్ విజయమ్మ



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వైయస్సార్ బరియల్ గ్రౌండ్ లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి, మాజీ ముఖ్యమం త్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తల్లి వై ఎస్ విజయమ్మ తన మామ వైఎస్ రాజారెడ్డి సమాధి వద్ద ఘనంగా నివాళులర్పించారు. శనివారం వైయస్ రాజారెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వైయస్ సమాధుల తోటలో గల వైయస్ రాజారెడ్డి ఘాట్ వద్ద దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి వైయస్ విజయమ్మ పూలమాల వేసి నివాళులర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పులివెందుల పెద్దాయన అంటే గుర్తొచ్చే ఒకే ఒక్క వ్యక్తి వైఎస్ రాజారెడ్డి అని, ఆయన తప్పు చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించిన ప్రజలకు న్యాయం చేసేందుకు ఎల్లప్పుడూ ముందే ఉంటారన్నారు. నివాళులు అర్పించిన వారిలో వైయస్ సుధీకర్ రెడ్డి, పులివెందుల వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, వైకాపా నాయకులు ఓతురు రసూల్, దేరంగుల చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, విజయ్ కుమార్, భద్రం పల్లె మధుసూదన్ రెడ్డి, కోడిగుడ్ల సంపత్ వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై నివాళులర్పించారు.

## రేణిగుంట విమానాశ్రయంలో నారా చంద్రబాబు నాయుడుకు సాదరవీడ్కోలు.



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

విశాలాంధ్ర–రేణిగుంట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరోజు చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకొని అనంతరం శనివారం రాత్రి రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం కు చేరుకున్న ఆయనకు సాదర వీడ్కోలు లభించింది. వీడ్కోలు పలికిన వారిలో జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## హిందూపురం మున్సిపాలిటీలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్"

### –పరిగి బస్టాండ్, కొత్త మార్కెట్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర" లక్ష్య సాధనలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని శనివారం హిందూపురం మున్సిపాలిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్రబాబు, వీరయ్య, బాలాజీ లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి పరిగి బస్టాండ్‌తో పాటు కొత్త కూరగాయల మార్కెట్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించి ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. మున్సిపల్ సిబ్బంది విస్తృతంగా శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహించి మార్కెట్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం ద్వారా ప్రతి పట్టణం, ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగానే శనివారం "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమానికి ప్రభుత్వం పిలుపునిచ్చిందన్నారు. హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. అలాగే మార్కెట్‌లోని వ్యాపారస్తులకు తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు అనే నాలుగు రకాల వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి చెత్త వాహనాలకు అందించాలని సూచించారు. పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు, పురపాలక సంఘ అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, పర్యావరణ ఇంజినీర్లు, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గూడూరులో సివిల్ సప్లైస్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు

### హోటళ్లు, రెస్టారెంట్లలో ముమ్మర తనిఖీలు - నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు - నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, వంట సామాగ్రి పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ప్రజాఫిర్యాదుల పరిష్కర వేదిక లో వచ్చిన ఫిర్యాదుల మేరకు శనివారం జిల్లా పరిధిలో గూడూరు పట్టణ, నేషనల్ హైవే వెంబడి హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, తూకాలు మరియు కొలతల ఖచ్చితత్వం, కమర్షియల్ గ్యాస్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సివిల్ సప్లైస్ శాఖ మరియు లీగల్ మెట్రాలజీ శాఖ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించబడినవి. ఈ సంయుక్త తనిఖీలలో హోటళ్లు మరియు రెస్టారెంట్లలో ఉపయోగిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, గడువు తేదీలు, నిల్వ విధానాలు, వంటశాలల పరిశుభ్రత, త్రాగునీటి సదుపాయాలు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. అలాగే వినియోగదారులకు అందజేస్తున్న ఆహార పదార్థాలు ఆహార భద్రత మరియు ప్రమాణాల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. సివిల్ సప్లైస్ శాఖ అధికారులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేశారు. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు వాడుతున్న ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు మరియు కొలత పరికరాల ఖచ్చితత్వాన్ని పరిశీలించి, సంబంధిత ధృవీకరణ ముద్రలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించి , అందులో ముద్రలేని కటాలను గుర్తించి కేసులను నమోదు చేశారు. తనిఖీల సందర్భంగా పలు సంస్థలలో లైసెన్సులు, నమోదు ధృవపత్రాలు, ముడి పదార్థాల కొనుగోలు బిల్లులు మరియు నిర్వహణ రికార్డులను పరిశీలించారు. లోపాలు గుర్తించిన చోట్ల సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయడంతో పాటు, తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఒక హోటల్ నందు వంటగది నందు ఎక్స్‌పైరీ కాబడిన ప్యాకెట్లను గుర్తించి కేసు నమోదు చేసినారు. విద్యానగర్ సర్కిల్ నేషనల్ హైవే నందు కల హోటళ్ల నందు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులలోఆహార పదార్థములను ఉంచి ఫ్రిజ్ లలో నిల్వచేయరాదని ఆదేశించారు. ఫ్రిడ్జ్ లలో నిల్వవుంచిన మాంసాహారమును 15 కేజీ లను ధ్వంసము చేయడం జరిగింది . వివిధ డాబాలు రెస్టారెంట్లలో వంట గదులు అపరిశుభ్రముగా ఉండటం గుర్తించి ఒక రెస్టారెంట్ నకు ఇంప్రూవ్మెంట్ నోటీసు జారీచేసినారు. ముఖ్యముగా వంట గదులలో ఫ్లోరింగ్, సీలింగ్, గోడలు పరిశుభ్రముగా ఉండునట్లు ఆదేశించారు. ప్రతి దినము హోటల్ నందు వ్యాపారము ముగిసిన పిదప, హోటల్ ఇంచార్జ్ తమ సిబ్బంది చేత వంటగది, డైనింగ్ ఏరియా మరియు పరిసరాలను పూర్తిగా శుభ్రపరచుకోవలసినదిగా ఆదేశించడమైనది. అదే విధముగా ప్రభుత్వం వారిచే ఆమోదించబడిన గుర్తింపు పొందిన పెస్ట్ కంట్రోల్ సంస్థల చేత వారానికి ఒక సారి పూర్తి స్థాయిలో తమ హోటల్ ప్రాంగణము మొత్తం పెస్ట్ కంట్రోల్ చేయించవలసినదిగా ఆదేశించడమైనది. ప్రతి దినము వంటశాలలు శుభ్రముగా ఈగలు, ఎలుకలు, పురుగులు వంట ప్రదేశములో లేకుండా చూసుకోవాలి. లైసెన్స్ ఉన్న పెస్ట్ కంట్రోల్ సేవల్ని ఉపయోగించాలి మరియు రికార్డు మెయింటైన్ చేయాలి.



ఆహార ప్రాంగణము మరియు రూపకల్పన : ఆహార తయారీ ప్రదేశం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ధూళి, చెత్త మొదలైనవాటిని తొలగించిన స్థితిలో ఉండాలి. నేలలు, గోడలు మరియు పైకప్పులు శుభ్రంగా మరియు హైజీనిక్‌గా ఉంచాలి, నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ సదుపాయము సక్రమముగా ఉండాలి, ఫ్లై క్యాచర్స్, నెట్లు, డోర్ క్లోజర్స్ ఏర్పాటు చేయాలి.

పరికరాలు మరియు కంటైనర్లు: పరికరాలు తుప్పు లేకుండా, నాన్‌టాక్సిక్, శుభ్రపరచదగినవి మరియు ఫుడ్ గ్రేడ్ మెటీరియల్‌తో తయారైనవిగా ఉండాలి. వంట పరికరాలను శుభ్రంగా ఉంచాలి.

నీటి సరఫరా: కేవలం శుభ్రమైన మరియు తాగదగిన నీరు మాత్రమే ఆహార తయారీకి మరియు తాగడానికి వాడాలి.

ఆహార తయారీ: ఆహారం శుభ్రమైన మరియు హైజీనిక్ పరిస్థితుల్లో మాత్రమే తయారుచేయాలి. భద్రతతో కూడిన ముడి పదార్థాలు మాత్రమే వాడాలి. ఆహారం కలుషితానికి గురికాకుండా కాపాడాలి. ఆహారాన్ని పూర్తిగా ఉడికించాలి.

ఆహార నిల్వ: ముడి ఆహార పదార్థాలు మరియు వండిన ఆహారాన్ని వేర్వేరుగా ఉంచాలి. నిల్వ ప్రదేశం శుభ్రంగా, పొడిగా మరియు పురుగుల నుంచి రక్షణ కలిగినదిగా ఉండాలి. మూత ఉన్న పాత్రలలో ఆహారం నిల్వ ఉంచాలి. వేడి పదార్థాలను తయారు చేసిన పిదప 60 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత తక్కువ కాకుండా వినియోగదారులకు వడ్డించాలి. దీనికిగాను తగిన ఏర్పాట్లను చేసుకోవాలి. చల్లని ఆహార ప్రదార్థములను తగు శీతలీకరణ ఉష్ణోగ్రతలో వినియోగదారులకు అందించాలి.

సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత: ఆహార కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి. శుభ్రమైన యూనిఫామ్, గ్లోవ్స్, తలకప్పు ధరించాలి, సబ్బుతో చేతులు కడుకునే సదుపాయాన్ని కల్పించాలి.

వ్యర్థాల పారవేత: మూత కలిగిన డస్ట్ బిన్స్ మాత్రమే ఉపయోగించాలి. చెత్తను క్రమం తప్పకుండా, సురక్షితంగా పారవేయాలి.

రికార్డుల నిర్వహణ: ముడి పదార్థాలు, సరఫరాదారులు, శుభ్రపరిచే షెడ్యూల్స్ వంటి విషయాల రికార్డులు నిర్వహించాలి.

లైసెన్స్ : లైసెన్స్ ను హోటల్ నందు స్పష్టంగా ప్రదర్శించాలి. సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ శిక్షణ అందించాలి. వినియోగదారుల ఫిర్యాదుల పుస్తకము ఉంచాలి మరియు స్పందించాలి.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు సురక్షితమైన మరియు నాణ్యమైన ఆహారం అందించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. ఆహార భద్రత, వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ఇటువంటి సంయుక్త తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు నాణ్యతలేని లేదా అనుమానాస్పద ఆహార పదార్థాలు గమనించినట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. లీగల్ మెట్రాలజీ తరపున లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రమాదేవి రెండు రెస్టారెంట్లపై కాటాలకు ముద్రలు లేవని రెండు కేసులు నమోదు చేసినారు. ఈ తనిఖీలలో ఆహార భద్రత శాఖ తరపున అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి. వెంకటేశ్వర రావు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ యన్ . మద్దులేటి, తూనికలు కొలతల శాఖ తరపున లీగల్ మెట్రోలాజి ఇన్స్పెక్టర్ రమాదేవి మరియు సివిల్ సప్లయిస్ శాఖ తరపున లక్ష్మి నారాయణ రెడ్డి,ఏ. యస్. ఓ పాల్గొన్నారు.

## "ఫ్యాక్షన్ రాజకీయాల నుంచి అభివృద్ధి దిశగా కడప ప్రయాణం.. లోకేష్ పర్యటన రాయలసీమకు కొత్త దిక్సూచి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వైఎస్సార్ కడప జిల్లాలో నిర్వహించిన రెండు రోజుల పర్యటన రాయలసీమ అభివృద్ధికి కొత్త ఆశలు నింపిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ పేర్కొన్నారు. ఈరోజు తిరుపతిలోతన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతంలో కడప జిల్లా నుంచి ముఖ్యమంత్రులుగా పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో "ఫ్యాక్షన్ రాజకీయాలు" ఎక్కువ ప్రాధాన్యం పొందాయని విమర్శించారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, నారా లోకేష్ సమన్వయంతో కడప జిల్లాకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేరువవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని కొండాపురం మండలం టి.కోడూరు వద్ద ప్రారంభించిన 600 మెగావాట్ల భారీ సోలార్ పవర్ ప్రాజెక్ట్ రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చే స్థాయి ప్రాజెక్ట్ అని అభివర్ణించారు.నాూజూా లిమిటెడ్ సంస్థ సుమారు రూ.3,000 కోట్ల పెట్టుబడితో 2,400 ఎకరాల్లో కేవలం 11 నెలల రికార్డు సమయంలో నిర్మించిన నాూజూా నాశీశ్రీఖతీ వీనూ1 ఙ వీనూ2 ప్రాజెక్టును లోకేష్ ప్రారంభించడం ప్రాంతీయ అభివృద్ధికి సంకేతమన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు 25 సంవత్సరాల పాటు లీజు రూపంలో స్థిరమైన ఆదాయం లభిస్తుందని, సాగుకు ఇబ్బందిగా ఉన్న భూములకు ఇది ఆర్థిక భరోసా అవుతుందని తెలిపారు. ప్రాజెక్ట్ నిర్మాణం, నిర్వహణలో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. ఇప్పటికే 80 శాతం వరకు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని వివరించారు. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రాష్ట్ర విద్యుత్ అవసరాలకు కూడా ఈ ప్రాజెక్ట్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏడాదికి సుమారు 11 లక్షల టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గే అవకాశం ఉందన్నారు. రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్", "బ్రాండ్ జదీచీ" విధానాలతో మరిన్ని పరిశ్రమలు కడప జిల్లాకు రానున్నాయని నరసింహ యాదవ్ తెలిపారు. దీని వల్ల యువత ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. పెనికలపాడు గ్రామంలో సేంద్రియ రైతులతో లోకేష్ నిర్వహించిన ముఖాముఖి సమావేశం కూడా రైతుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు, రాయితీలు కల్పించేలా అధికారులకు సూచనలు ఇవ్వడం అభినందనీయమన్నారు. అదేవిధంగా కడప ఎన్జీవో కాలనీ, వల్లూరు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలతో సమావేశమై సమస్యలను నేరుగా స్వీకరించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వం చేరువవుతోందని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు, పెన్షన్లు వంటి సమస్యలపై వెంటనే స్పందించి అధికారులను ఆదేశించడం వల్ల క్షేత్రస్థాయిలో పరిష్కార ప్రక్రియ వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. నారా లోకేష్ కడప పర్యటన కేవలం రాజకీయ కార్యక్రమం కాదని... ఒకేసారి భారీ పెట్టుబడులు, రైతులకు లీజు ఆదాయం, యువతకు ఉపాధి, రాయలసీమకు పారిశ్రామిక గుర్తింపు తీసుకొచ్చే అభివృద్ధి యాత్రగా నిలిచిందని గొల్ల నరసింహ యాదవ్ వ్యాఖ్యానించారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో ప్రజలు భాగస్వాములు కావాలి:ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా నిలపడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. శనివారం ఉదయం నారాయణపురం వద్ద ఉన్న చేపల మార్కెట్ వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తో పాటు డిప్యూటీ కమిషనర్ అమరయ్య, గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర తదితరులు పాల్గొని ప్రారంభించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పరిసరాలను శుభ్రపరిచారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ జూన్ 22వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాల్టీలు, కార్పోరేషన్స్ లో జరుగుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నాలుగు వారాలు పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కో వారం ఒక్కో అంశంతో నగరాన్ని శుభ్రపరచడమే ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యమని ఆయన చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములు కావాలని ఆయన కోరారు. స్వచ్ఛసర్వేక్షణ్ లో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన చెప్పారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రతి మూడవ శనివారం పరిశుభ్ర నగరాలు, పంచాయితీల కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ దేవికుమారి, డి.ఈ. లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులపై మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తీవ్ర విమర్శలు

- చెంగాలమ్మ ఆలయంలో ప్రమాణానికి సిద్ధమా
- నేను పారదర్శక ప్రజాప్రతినిధిని... నీ ఆస్తులపై కూడా విచారణకు సిద్ధమా.



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మధ్య మాటల యుద్ధం మరోసారి తీవ్రస్థాయికి చేరుకుంది. నెలవల సుబ్రహ్మణ్యంపై కిలివేటి సంజీవయ్య తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారారు. తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో అవినీతి లేకుండా పారదర్శకంగా ప్రజాసేవ చేశానని సంజీవయ్య స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం ఎప్పుడూ నిజాయితీతో పనిచేశానని, అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవలను ఉద్దేశించి సంజీవయ్య ఘాటు సవాల్ విసిరారు. "నా ఆస్తులపై పెద్దల కమిటీ వేసి విచారణ జరిపించండి... నేను ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నాను. నేను సంపాదించిన ప్రతి రూపాయికి లెక్క చెప్పగలను. అదే విధంగా నువ్వు కూడా నీ సంపాదనలపై ప్రజల ముందు సమాధానం చెప్పడానికి సిద్ధమా?" అంటూ ప్రశ్నించారు. అంతేకాకుండా చెంగాలమ్మ ఆలయం వద్ద అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేసే ధైర్యం నెలవలకు ఉందా అని సంజీవయ్య నిలదీశారు. "నిజాయితీగా రాజకీయాలు చేస్తున్నామంటే ప్రజల ముందు నిలబడే ధైర్యం ఉండాలి. ఆరోపణలు చేయడం సులభం... కానీ నిజం నిరూపించడానికి సిద్ధంగా ఉండాలి" అంటూ వ్యాఖ్యానించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు పారదర్శకత పాటించాలని, రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకు బదులుగా అభివృద్ధి, ప్రజాసమస్యలపై చర్చ జరగాలని ఆయన అన్నారు. తాను ఎప్పుడూ ప్రజల కోసం పని చేశానని, రాజకీయ ప్రత్యర్థులు చేస్తున్న ఆరోపణలకు భయపడేది లేదని స్పష్టం చేశారు. కిలివేటి సంజీవయ్య చేసిన ఈ వ్యాఖ్యలు సూళ్లూరుపేట రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా చెంగాలమ్మ ఆలయం వద్ద ప్రమాణం చేయాలన్న సవాల్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

ప్రజాభూమి

జనరల్ 11

ఆదివారం 24 మే 2026

# నాణ్యతతో కూడిన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించండి

## -కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

నాణ్యత మరియు పారదర్శకతతో కూడిన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.), నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ పిలుపు మేరకు శనివారం సాయంత్రం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ - ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమం పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి మాట్లాడుతూ పారదర్శకమైన, నాణ్యమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ కార్యక్రమం నాణ్యతగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రింద తెలిపిన షెడ్యూల్ మేరకు క్రమం తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

1.సన్నాహాలు, శిక్షణ మరియు ముద్రణ 05.06.2026 - 14.06.2026

2.దీూాల ద్వారా ఇంటింటి పర్యటనలు 15.06.2026 - 14.07.2026

3.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ 14.07.2026

4.ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ 21.07.2026



5.దావాలు మరియు అభ్యంతరాల కాలం 1.07.2026 నుండి 20.08.2026

.నోటీసు దశ / పరిష్కారానికి సంబంధించిన దావాలు - అభ్యంతరాలు 21.07.2026 నుండి 18.09.2026

7.తుది ఓటర్ల జాబితా ప్రచురణ 22.09.2026 ఉంటుందని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల విభజన ప్రతిపాధనపై అభ్యంతరాలు ఉంటే చెప్పాలని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల బి.ఎల్.ఏ ల జాబితాలు రెండు రోజుల్లో సమర్పించాలని కోరారు. జూన్ 10 నుండి 13 వరకు జరిగే బి.ఎల్.ఏ ల ఒరియంటేషన్ కార్యక్రమం కు తప్పక హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఎన్నికల ఉప తహసీల్దార్ సుధాకర్ నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ

## -కార్మికుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పురపాలక సంఘ పరిధిలో ప్రజలకు సేవలు అందిస్తున్న కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు తెలిపారు. పట్టణ పరిశుభ్రత, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. హిందూపురం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, కార్యాలయ అటెండర్లకు మున్సిపాలిటీ తరఫున ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు రూ.10 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన యూనిఫాంలను కార్మికులకు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సురేంద్రబాబు మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రతను కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఎండలు,వర్షాలులెక్కచేయకుండా ప్రజారోగ్య పరిరక్షణ కోసం కార్మికులు అహర్నిశలూ శ్రమిస్తున్నారన్నారు. వారి కష్టాన్ని గుర్తించి మున్సిపాలిటీ తరఫున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. కార్మికులకు మెరుగైన పని వాతావరణం కల్పించడమే కాకుండా, భద్రతా చర్యలు, అవసరమైన పరికరాలు, సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాలకృష్ణ ప్రభుత్వ కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ, ప్రజాసేవలో కార్మికుల పాత్ర అమూల్యమన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచేందుకు చేస్తున్న సేవలకు గౌరవ సూచకంగా యూనిఫాంల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం పనిచేస్తున్న కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేంద్ర, టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ కేవైసీ చేయించుకోకపోతే రేషన్ కార్డు తొలగింపు

## -తహసిల్దార్ వెంకటేష్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ, రూరల్ మండలాల పరిధిలోని రేషన్ కార్డు వినియోగదారులు వెంటనే ఈ కేవైసీ చేయించుకోవాలని లేని పక్షంలో రేషన్ కార్డులు రద్దు చేయడం జరుగుతుంది తహసిల్దార్ వెంకటేష్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు ఈకేవైసి చేయించుకోని రేషన్ కార్డులను రద్దు చేసేందుకు సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. హిందూపురం అర్బన్ పరిధిలో 64 చౌక ధాన్య దుకాణాలు, రూరల్ మండల పరిధిలో 32 చౌక ధాన్య దుకాణాలు ఉన్నాయని, హిందూపురం అర్బన్ కు సంబంధించిన బియ్యంకార్డు దారులలో 6,233 మంది, రూరల్ కు సంబంధించి 2,406 మంది ఇంకా ఈ కేవైసీ చేసుకోలేదని తెలిపారు. అలాంటి వినియోగదారులందరూ ఈ నెల 25వ తేదీ లోపు మీ దగ్గర లోని చౌక ధాన్యపు డీలర్లతో ఈ కేవైసీ చేయించుకోవాలని, లేనిపక్షంలో బియ్యం కార్డులను తొలగించడానికి సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. ఈ కేవైసీ చేయించుకోని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# స్వచ్ఛ హిందూపురానికి బీఎస్ఆర్ ట్రస్ట్ చేయూత

## -రూ.22 లక్షల విలువైన రెండు ఈ-ఆటోలు అందజేత



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ పరిశుభ్రతను మరింత మెరుగుపర్చేందుకు బీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకొచ్చింది. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చొరవతో బీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.22 లక్షల విలువైన రెండు నూతన ఈ-ఆటోలను చెత్త సేకరణ కోసం శనివారం హిందూపురం మున్సిపాలిటీకి వితరణగా అందజేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ-ఆటోలను ప్రారంభించి మున్సిపల్ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రత పరిరక్షణలో ఆధునిక వాహనాల వినియోగం ఎంతో అవసరమని తెలిపారు. ఇంటింటికీ చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ ఈ-ఆటోలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛత పరిరక్షణలో భాగస్వాములు కావాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ కోరారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించేందుకు బీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రజాసేవలో ఎప్పుడూ ముందుంటారని టిడిపి నేతలు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, వీరయ్య, బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, మాజీ కౌన్సిలర్ రాఘవేంద్ర, ఇర్షాద్, దుర్గా నవీన్, అంజి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఐపీఎం - రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మధ్య అవగాహన ఒప్పందం

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (ఐ ఐ పి ఎం) భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అనంతపురము స్పోక్ కార్యాలయం మధ్య శనివారం పరస్పర సహకార అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. ఐ ఐ పి ఎం డైరెక్టర్ డా. ఎస్. సెంథిల్ వినాయగం వ్యవసాయ వ్యాపారం, వ్యవసాయ విస్తరణ, గ్రామీణ వ్యవస్థాపకత రంగాల్లో విశేష అనుభవం కలిగిన ప్రముఖ విద్యావేత్త, పరిశోధకులు ఆయన నాయకత్వంలో ఐ ఐ పి ఎం సంస్థ అగ్రి-ఎగుమతులు, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు, లైవ్‌లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ యూనిట్లు, స్టార్టప్ అభివృద్ధి వంటి పలు వినూత్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోంది. ఈ ఒప్పందం ద్వారా వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, అగ్రి-టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మార్కెట్ రీసెర్చ్, స్టార్టప్ ఇంక్యుబేషన్, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ వ్యవస్థాపకత రంగాల్లో సంయుక్త కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆర్ టీ ఐ హెచ్ సీఈఓ డా ఆర్ హాఫీజ్ భాష తెలిపారు. విద్యార్థులు, స్టార్టప్‌లు, యువ పారిశ్రామికవేత్తలకు శిక్షణలు, మెంటరింగ్, పరిశోధన సహకారం, ఇన్నోవేషన్, ఉద్యాన పంటల ఎగుమతులు ద్వారా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఈ భాగస్వామ్యం దోహదపడనుందన్నారు.

# అనుమతులు లేని ప్రథమ చికిత్స కేంద్రం సీజ్

## -ఇంజక్షన్లు, వైద్య సామగ్రి స్వాధీనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని రహమత్‌పురంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రంపై వైద్యశాఖ అధికారులు శనివారం దాడి నిర్వహించి కేంద్రాన్ని సీజ్ చేశారు. కేంద్రంలో ఇంజక్షన్లు, వైద్య వినియోగ సామగ్రి లభ్యమవడంతో వాటిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రహమత్‌పురానికి చెందిన విజయలక్ష్మి అనే మహిళ ప్రథమ చికిత్స కేంద్రం పేరిట నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారికి పలువురు ఫిర్యాదు చేశారు. రోగులకు ఇంజక్షన్లు వేయడం, మందులు అందించడం, ఇతర వైద్య సేవలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు రావడంతో జిల్లా వైద్యాధికారి వెంటనే విచారణకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వైద్యాధికారి సూచనల మేరకు వైద్యాధికారి నవీన్‌కుమార్, డిప్యూటీ తహసిల్దార్ మహేష్ సమక్షంలో పోలీసు సిబ్బంది సహాయంతో శనివారం కేంద్రాన్ని తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో ప్రథమ చికిత్స కేంద్రంలో ఇంజక్షన్లు, మందులు, ఇతర వైద్య సామగ్రి లభ్యమైనట్లు అధికారులు గుర్తించారు. ప్రథమ చికిత్స కేంద్రం పరిమితులను దాటి వైద్య సేవలు అందిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో కేంద్రాన్ని వెంటనే సీజ్ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నవీన్‌కుమార్ మాట్లాడుతూ, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు కేంద్రాన్ని సీజ్ చేసి పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఆర్ఎంపీ వైద్యులు కేవలం ప్రథమ చికిత్సలు మాత్రమే అందించాల్సి ఉంటుందని, నిబంధనలు అతిక్రమించి వైద్య సేవలు అందిస్తే కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్‌లు, ప్రథమ చికిత్స కేంద్రాలపై జిల్లావ్యాప్తంగా తనిఖీలు కొనసాగనున్నట్లు వైద్యశాఖ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యర్థాలతో సరికొత్త సుందరీకరణ

## -పర్యావరణ దినోత్సవం నాటికి ఉద్యానవనం సిద్ధం

## -వాల్ ఆర్ట్ కోసం ప్రజలు ముందుకు రావాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పర్యావరణ పరిరక్షణకు సందేశంగా, ఉపయోగం లేని వ్యర్థ వస్తువులకు సరికొత్త రూపం ఇస్తూ హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో అభివృద్ధి చేస్తున్న ప్రత్యేక థీమ్ పార్క్‌ను శనివారం హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, వీరయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జూన్ 5న జరగనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి పార్కును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. వ్యర్థ పదార్థాలతో రూపొందిస్తున్న కళాత్మక నమూనాలు, పర్యావరణహిత అలంకరణలు, సందేశాత్మక నిర్మాణాలు ప్రజలను ఆకట్టుకునేలా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున మాట్లాడుతూ పార్కు ప్రహరీ గోడలపై ప్రత్యేక వాల్ ఆర్ట్ పెయింటింగ్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలోని పిల్లలు, విద్యార్థులు, మహిళలు, యువత, కళాభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగం, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ఈ పార్కును రూపొందిస్తున్నట్లు తెలిపారు. చెత్తగా భావించే వస్తువులతో అందమైన కళాఖండాలు సృష్టించడం ద్వారా "వేస్ట్ టు బెస్ట్" సందేశాన్ని సమాజానికి చేరవేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కమిషనర్ అవినీతిపై విచారణ జరిపించాలి -సిఐటియూ జిల్లా కార్యదర్శి జిఎల్ నరసింహులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపాలిటీలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన, మృతి చెందిన కుటుంబాల కు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో అన్యాయం చేసిన మున్సిపల్ కమిషనర్ అవినీతిపై విచారణ జరిపించాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి నరసింహులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం గత ఐదు రోజులుగా చేపడుతున్న నిరసన శిబిరాన్ని జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి నరసింహులు సందర్శించి మాట్లాడారు. హిందూపురం మున్సిపాలిటీలో అదనపు కార్మికులను నెల రోజుల క్రి క్రితం పనుల్లోకి తీసుకున్న కార్మికుల నుండి ఒక్కొక్కరు రూ.80 వేలు నుండి రూ. లక్ష వరకు అధికారులు లంచాలు తీసుకొని పని కల్పించడం సిఐటియుగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో కమిషనర్ పాత్ర ఉందని కార్మికుల ఆరోపిస్తున్నారని, దీనిపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ జరిపించి కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూపురం మున్సిపాలిటీలో 220 మంది ఆప్కాస్ కార్మికులు పనిచేస్తున్నారని, వీరిలో 20 మంది పదవీ విరమణ చేయగా మరి కొంతమంది చనిపోవడం జరిగిందని తెలిపారు. ఆయా కుటుంబాల సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని గత సంవత్సరం నుండి ప్రతి కమిషనర్ కు రాతపూర్వకంగా విన్నవించిన న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుత మల్లికార్జున కమిషనర్ నెల క్రితం ఈ సమస్యపై 25 మంది దాకా పని కల్పిస్తానని, యూనియన్ గా రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని కోరడం జరిగిందని, ఈ మేరకు లిఖితపూర్వకంగా యూనియన్ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. అయితే చెప్పిన మాటలకు చేసిన పనులకు ఏమాత్రం పొంతన లేకుండా కార్మిక కుటుంబ సభ్యులకు సంబంధం లేని వారి దగ్గర డబ్బులు తీసుకొని వారికి ఉద్యోగం కల్పించడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. ఈ విషయంలో కార్మికులు, కార్మిక నాయకులు కమిషనర్ వృద్ధి ప్రస్తావిస్తే పొంతన లేని సమాధానాలు చెప్పారని తెలిపారు. 25 సంవత్సరాలు మున్సిపాలిటీ ప్రజలకు సేవ చేసిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా పెన్షన్ లేకుండా ఆఖరికిఆయా కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. నిరసన కార్యక్రమాలకు కమిషనరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము, లక్ష్మీనారాయణ, మున్సిపల్ అధ్యక్ష , కార్యదర్శులు నరసింహమూర్తి, మురళి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీరాములు, రామాంజనప్ప, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, రంగనాథ, మంజు, చంద్ర, కమిటీ సభ్యులు మూర్తి, అనిల్, మారుతి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నానికే మూతపడుతున్న సత్యవేడు వ్యవసాయ శాఖ కార్యాలయం..!

ప్రజాభూమి ప్రతినిధి సత్యవేడు



సత్యవేడు వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరుకుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయం అని కూడా గుర్తుపట్టలేని పరిస్థితుల్లో... ప్రతిరోజూ మధ్యాహ్నం మూడు గంటలకే కార్యాలయానికి తాళాలు వేసి అధికారులు, సిబ్బంది వెళ్లిపోతున్నారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు.ప్రత్యక్షంగా గమనించిన పలువురు రైతులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... విధి వేళలు పూర్తికాకముందే కార్యాలయం మూసివేయడం సాధారణ విషయంగా మారిపోయిందని అంటున్నారు. ముఖ్యంగా రైతులకు అవసరమైన సలహాలు, సేవలు అందించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. వ్యవసాయ శాఖ ఏడీ అధికారి సుబ్రహ్మణ్యంకు రైతులు ఫోన్ ద్వారా సంప్రదించినా స్పందన లేకపోవడం, కనీసం సమాధానం కూడా ఇవ్వకపోవడం రైతుల్లో అసంతృప్తిని పెంచుతోందని చెబుతున్నారు. పని వేళల్లో కూడా అధికారి పూర్తిస్థాయిలో కార్యాలయానికి రావడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ప్రభుత్వ శాఖలు అండగా నిలవాల్సిన సమయంలో... ఇలాంటి నిర్లక్ష్య వైఖరి సరైంది కాదని రైతు సంఘాలు మండిపడుతున్నాయి. రైతుల సమస్యలు తెలుసుకోవాల్సిన అధికారులు కార్యాలయానికే అందుబాటులో లేకపోతే రైతులు ఎవరిని ఆశ్రయించాలని ప్రశ్నిస్తున్నారు.ఈ వ్యవహారంపై పై అధికారులు వెంటనే స్పందించి... సత్యవేడు వ్యవసాయ శాఖ కార్యాలయంలో జరుగుతున్న నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తమ విధి నిర్వహణలో మార్పు తీసుకురాకపోతే... ఈ విషయాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అన్ని పత్రికలు, మీడియా వేదికల్లో ప్రస్తావిస్తామని కొంతమంది జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలు విజ్ఞానాభివృద్ధికి దోహదం

## - విద్యార్థులు సెలవులను సద్వినియోగం చేసుకోవాలి - ఆర్డీవో చిన్నయ్య

ప్రజాభూమి, వేంపల్లె



వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి దోహదపడతాయని, ప్రతి విద్యార్థి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని కొత్త విషయాలు నేర్చుకోవాలని పులివెందుల ఆర్డీవో చిన్నయ్య పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ, విద్యార్థులు సెలవుల్లో చెడు అలవాట్లకు దూరంగా ఉండి శిక్షణ శిబిరాల ద్వారా అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమని, కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. తహశీల్దార్ మోహన్ కృష్ణ, ఎస్సై తిరుపాల్ నాయక్ లు మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా చదువు, ఆటలకు సమయం కేటాయించాలని కోరారు. అనంతరం శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆర్డీవో చిన్నయ్యతో పాటు ఎస్సై తిరుపాల్ నాయక్, తహశీల్దార్ మోహన్ కృష్ణలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులరెడ్డి, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు బందెల రామాంజనేయులు, శిక్షణ శిబిరం నిర్వాహకులు ఈశ్వరయ్య, పుల్లయ్య, రఘురాముడు, నాగేంద్ర, భరత్, ఓబులేసు, ఉపాధ్యాయులు, అంబేద్కర్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.




# వైయస్ రాజారెడ్డి 28వ వర్ధంతిని సందర్భంగా ప్రజలకు అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి, పులివెందుల

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైయస్ రాజారెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద వైకాపా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ లు హాజరై ఈశ్వరయ్య ఏర్పాటుచేసిన భోజనాన్ని ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోళ్ల భాస్కర్, సోపాల వీర, నగిరిగుట్ట నాగరాజు, శ్రీరాములు, పురుషోత్తం, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం... పుత్తా రామచంద్రయ్య



ప్రజాభూమి, సిద్దవటం: రాష్ట్రంలో గతంలో జరిగిన దుర్మార్గపు, దౌర్జన్య పాలనకు నిరసనగానే నిన్నటి ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షం లేకుండా తీర్పు ఇచ్చారని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య పేర్కొన్నారు. మండలంలోని భాకరాపేట గ్రామంలో తన నివాసంలో శనివారం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో దెబ్బతిన్న వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ శ్రమిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో రామరాజ్యం కొనసాగాలన్నా, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టులు వేగంగా పూర్తి కావాలన్నా మరో పదేళ్లపాటు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలన్నదే ప్రజల ఆకాంక్ష అని రామచంద్రయ్య స్పష్టం చేశారు.

ప్రజాభూమి

జనరల్

ఆదివారం, మే 24, 2026



# మచిలీపట్నంలో ఐపీఎల్ ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

**రూ.36 వేల నగదు, 8 మొబైల్ ఫోన్లు, 3 వాహనాలు స్వాధీనం**

**నలుగురు నిందితులు పోలీసుల అదుపులో... మరో 25 మందిపై నిఘా**

మచిలీపట్నం/ క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి



కృష్ణా జిల్లాలో అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో మొబైల్ యాప్‌ల ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్న ఒక ముఠాను చిలకలపూడి పోలీ సులు రాత్రి వేళల్లో జరిపిన ఆకస్మిక దాడిలో రట్టు చేశారు.కృష్ణా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలు, బందరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీనివాస రావు అను మతితో చిలకలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ నబీ పర్యవేక్షణలో సబ్ ఇన్స్పెక్టర్ యు. చంటి మరియు సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు.దాడి జరిగిన తీరు:విశ్వసనీయ సమాచారం మేరకు నిన్న (22-05-2026) రాత్రి 9 గంటల సమయంలో మచిలీపట్నం ఈడేపల్లి ప్రాంతంలోని ఎస్ కన్వెన్షన్ ఎదురుగా ఉన్న జంగాల జువెలర్స్ పాత ఇంటిపై పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఆ సమ యంలో మొబైల్ యాప్ ద్వారా ఐపీఎల్ మ్యాచ్‌లపై ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసు లు గుర్తించారు. ఈ ముఠాతో కలిసి మరో 25 మంది సామూహికంగా ఆన్‌లైన్ జూద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలింది. అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:చలమలశెట్టి రవీంద్రబాబు (48), తండ్రి: సత్యనారాయణ, నివాసం: కొబ్బరితోట, మచిలీపట్నం.పామర్తి ధరణికుమార్ (42), తండ్రి: వెంకటేశ్వరరావు, నివాసం: గొడుగుపేట, మచిలీపట్నం.పిన్నింటి రవి కుమార్ (50), తండ్రి: సూర్యనారాయణ, నివాసం: బాలరామునిపేట, మచిలీపట్నం.ఇజ్జాడ సత్యం (58), తండ్రి: వరహాల నాయుడు, నివాసం: బాలరామునిపేట, మచిలీపట్నం.స్వాధీనం చేసుకున్న సొత్తు:సంఘటనా స్థలంలో నిందితుల నుంచి కింది వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు:నగదు: రూ.36,865/- మొబైల్స్: 8 సెల్ ఫోన్లువాహనాలు: 3 మోటార్ సైకిళ్లుఏపీ 40 ఈజే 3379 (ఏథర్ స్కూటర్)ఏపీ 39 ఎస్ డబ్ల్యూ 8743 (సుజుకి యాక్సెస్)ఏపీ 07 ఏడీ 4891 (హీరో హోండా ప్యాషన్ ప్రో)పోలీసుల హెచ్చరిక:ఈ ఘటనపై చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్, జూదానికి పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉందని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత, సామాన్య ప్రజలు ఇలాంటి అక్రమ వ్యాపారాలకు దూరంగా ఉండాలని, బెట్టింగుల వైపు వెళ్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కృష్ణా జిల్లా విద్యాశాఖలో కీలక సమీక్ష విద్యా ప్రమాణాల మెరుగుదలకు అధికారులకు ఆదేశాలు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి




కృష్ణాజిల్లా విద్యా శాఖ అధికారి యు. వి. సుబ్బా రావు జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు-1, 2, సెక్టోరియల్ అధికారులు మరియు ఉప విద్యా శాఖ అధికారులతో ఒక కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు.ఇటీవల విద్యాశాఖ మంత్రి ఎన్. లోకేష్ సమీక్షించిన "డాష్ బోర్డు" లోని కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (KPI) ఆధారంగా మండలాల వారీగా ఈ సమావేశంలో సమగ్ర చర్చ జరి గింది. విద్యా వ్యవస్థలో ప్రగతి సాధించేందుకు, లోపాలను సరిదిద్దేందుకు గాను క్రింది ముఖ్య మైన అంశాలపై అధికారులకు కీలక ఆదేశాలు మరియు సూచనలు జారీ చేశారు:ఎన్‌రోల్‌మెంట్ & అడ్మిషన్ స్టేటస్ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, ప్రవేశాల స్థితిగతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.యు డైస్+ పెండింగ్ స్టూడెంట్స్ యుడైస్+ డేటాలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల వివరాలను వెం టనే పూర్తి చేయాలి.డ్రాపౌట్ అనాలసిస్ బడి మానేసిన పిల్లల గుర్తింపు, వారి విశ్లేషణపై దృష్టి సారించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలి.స్కూల్-వైజ్ ఎన్‌రోల్‌మెంట్ డిస్ట్రిబ్యూషన్ పాఠశాలల వారీ గా విద్యార్థుల నమోదు విస్తరణను పర్యవేక్షించాలి.టీచర్ & స్టూడెంట్ అటెండెన్స్ పర్ఫార్మెన్స్ ఉపా ధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత మెరుగుపరచాలి.మిడ్-డే మీల్ పబ్లిక్ పర్సెప్షన్ (మధ్యాహ్న భోజనం) పథకంపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని, భోజన నాణ్యతను నిరంతరం పరిశీలించాలి.లీప్ యాప్ డౌన్‌లోడ్స్ విద్యాబోధనకు సంబంధించిన 'లీప్' యాప్ డౌన్‌లోడ్‌ల ప్రక్రి యను వేగవంతం చేయాలి.జీ-ఎఫ్ఎల్ఎన్ కాంప్లయన్స్ స్టేటస్ ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా జ్ఞా న ప్రమాణాల అమలు తీరును నిరంతరం పర్యవేక్షించాలి.అకడమిక్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టార్ రే టింగ్స్ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, వసతుల ఆధారంగా ఇచ్చే స్టార్ రేటింగ్స్‌ను పెంచేం దుకు కృషి చేయాలి. ఎస్ఎస్‌సి పరీక్షల ఫలితాలు - ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల సరళిపై సమీక్షించారు. ఎస్ఎస్‌సి సప్లిమెంటరీ పరీక్షలు - 2026 త్వరలో జరగబోయే పదో తరగతి సప్లి మెంటరీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసి, ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయా లి.ఈ అంశాలన్నింటిలోనూ ఆయా మండలాలు వంద శాతం పురోగతి సాధించాలని, నిర్ల క్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు అధికారులను హెచ్చ రించారు.

# అధికారులా? ఆక్రమణదారులా?

**ఇళ్ల కూల్చివేతలపై బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి నిప్పులు**

**భరోసా ఇవ్వాల్సిన అధికారులే బుల్డోజర్లు నడపడం దారుణం.. సామాన్యుడిపై ప్రతాపమా?**

**- దిశ సమావేశం అనంతరం ఎంపీ ఆగ్రహం**



మచిలీపట్నం ప్రజాభూమి బ్యూరో

కృష్ణాజిల్లా ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న వివాదాన్ని సాకుగా చూపి, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి నిర్దాక్షిణ్యంగా ఇళ్ల కూల్చివేతలకు పాల్పడటం అత్యంత బాధాకరమని బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలకు అండగా నిలవాల్సిన వారే.. ప్రజల గూడును చెరిపేయడం అమానుషమని ఆయన ధ్వజమెత్తారు.మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన "దిశ" (DISHA) సమావేశంలో శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్లతో కలిసి ఎంపీ బాలశౌరి పాల్గొన్నారు. మున్సిపల్ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆగ్రహానికి కారణం ఇదే..ఘటన: మచిలీపట్నం సర్కార్ తోట ప్రాంతంలో ఓ జనసేన కార్యకర్త నూతనంగా నిర్మిస్తున్న గృహాన్ని ఇటీవల మున్సిపల్ అధికారులు కూల్చివేశారు.ఎంపీ ప్రశ్న: ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత గల అధికారులే ఇలాంటి కఠిన చర్యలకు దిగడం ఎంతవరకు న్యాయం?హెచ్చరిక: సాధారణ ప్రజల ఇళ్లపై బుల్డోజర్లు నడపడం ద్వారా సమాజంలో భయాందోళనలు సృష్టించడం తగదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.ముఖ్య నేతల ముక్తకంఠం:ఈ సమావేశంలో పాల్గొన్న కూటమి ఎమ్మెల్యేలు సైతం అధికారుల ఏకపక్ష వైఖరిని తప్పుపట్టారు. బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, సామాన్యుల పొట్టగొట్టే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు.

# కలెక్టర్ 'సైకిల్' స్ఫూర్తి.. ప్రజాప్రతినిధుల 'కాలి నడక' పయనం

**స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర దిశగా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముందడుగు**

**ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయం**

**కలెక్టరేట్‌కు నడక దారిన వచ్చిన ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు బుద్ధప్రసాద్, కృష్ణప్రసాద్, రాము**





మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

పర్యావరణ పరిరక్షణ, వాయు కాలుష్య నివారణే ధ్యేయంగా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తీసుకుంటున్న నిర్ణయాలు జిల్లాలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్ర మంలో భాగంగా శనివారం కలెక్టరేట్‌లో అరుదై న, స్ఫూర్తిదాయకమైన దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి.స్వయంగా సైకిల్‌పై కలెక్టర్..గత కొన్ని నెలలుగా ప్రతి శనివారం కలెక్టరేట్ లోపలికి ఎటువంటి మోటార్ వాహనాలను అనుమతించకుండా కలెక్టర్ డీకే బాలాజీ కఠిన నిబంధనలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అధికారులు, సిబ్బంది కేవలం కాలినడకన లేదా సైకిల్‌పైనే రావాలని ఆదేశించిన కలెక్టర్.. ఆ నిబంధనను తాను కూడా స్వయంగా పాటిస్తూ అందరికీ ఆదర్శం గా నిలుస్తున్నారు.ఇదే క్రమంలో శని వారం ఉదయం ఆయన నగరంలోని తన క్యాం పు కార్యాలయం నుండి సిబ్బందితో కలిసి సైకిల్‌పైనే బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అక్కడ 'మీకోసం' సమావేశ మం ది రంలో జరిగిన 'దిశ' (DISHA) సమావేశంలో పాల్గొన్నారు. అనం తరం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికా రులు, సిబ్బం ది తో ఏర్పాటు చేసిన సమావేశానికి సైతం ఆయన సైకిల్‌పైనే వెళ్లడం విశేషం. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఇటీవల కాలంలో ఆయన నిత్యం సైకిల్ పైనే విధులకు హాజరవుతూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు.కలెక్టరేట్‌కు నడిచివచ్చిన ఎంపీ, ఎమ్మెల్యేలు..కలెక్టర్ పిలుపునకు ప్రజాప్రతినిధులు సైతం ఘనంగా స్పందించారు. శనివారం జరిగిన 'దిశ' సమావేశానికి హాజరైన మచిలీ పట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌ రి, అవనిగడ్డ, పెడన, గుడివాడ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము తమ వాహనాలను వెలుపలే నిలిపివేశారు. పర్యావరణ పరిరక్షణకు మద్దతుగా జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బం దితో కలిసి వారు కాలినడకన కలెక్టరేట్‌లోకి ప్రవేశించి సమావేశంలో పాల్గొన్నారు.కలెక్టర్ డీకే బాలాజీ చూపిన ఈ సైకిల్ స్ఫూర్తి, ప్రజాప్రతినిధుల కాలి నడక పయనం ఇప్పుడు జిల్లా వ్యా ప్తంగా ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఇ లాంటి చర్యలు చేపట్టాలని పలువురు కొనియాడుతున్నారు.

# బడి వైపు అడుగు.. ప్రగతి వైపు పరుగు..



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో బడి పిలుస్తోంది కార్యక్రమం ఉత్సాహవంతంగా కొనసాగుతోందని.. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది కృషిచేస్తున్నారని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.శనివారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఈవో ఎల్.చంద్రకళ, సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి వత్సవాయి మండలంలోని భీమవరం, మక్కపేట గ్రామాల్లో పర్యటించారు. విద్యాశాఖ, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న బడి పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. భీమవరంలో ఇంటింటి అవగాహన కార్యక్రమంలో పాల్గొని తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేరిన 26 మంది చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మక్కపేటలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రవేశాల తీరుతెన్నులను పరిశీలించారు. బడి బయట ఉన్న పిల్లలను సైతం గుర్తించి పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి చిన్నారి పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించేలా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, డిజిటల్ విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు వంటి సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. చదువుతోనే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని, ప్రతి బాలబాలిక తప్పనిసరిగా బడిలో చేరేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డ్రాప్‌అవుట్ పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించే దిశగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మన బడి మన భవిష్యత్తు కింద జరుగుతున్న పనులను పాఠశాలలు ప్రారంభమయ్యేసరికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో ఉత్సాహంగా బడి పిలుస్తోంది కార్యక్రమం**
**- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విలువల విద్య**
**- సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

# గ్రామీణ రహదారులు.. అభివృద్ధికి జీవనాడులు

**- మెటల్ రహదారిని ప్రారంభించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని.. ఒక గ్రామానికి మంచి రహదారి ఉంటే ఆ గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక, సామాజిక రంగాల్లో కూడా వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ.. శనివారం వత్సవాయి మండలం, లింగాలలో మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), , ప్రాంత నాయకులు తదితరులతో కలిసి రూ. 1.19 కోట్లతో ఏర్పాటు చేసిన డబ్ల్యూబీఎం మెటల్ రహదారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ లింగాల నుంచి వత్సవాయి వెళ్లేందుకు డొంకల మార్గాలను అభివృద్ధి చేసి ఏర్పాటు చేసిన ఈ రహదారి ఉపయోగపడుతుందని.. అదేవిధంగా రైతులకు అధిక ప్రయోజనం కలుగుతుందని వివరించారు. వ్యవసాయ పనులతో పాటు తమ ఉత్పత్తులను మార్కెట్లకు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో తరలించేందుకు గ్రామీణ రహదారులు ఎంతో దోహదపడుతున్నాయి. గ్రామీణ రహదారులు కేవలం ప్రయాణ మార్గాలు మాత్రమే కాకుండా గ్రామాభివృద్ధికి, ప్రజల జీవనోపాధి మెరుగుదలకు, సామాజిక మార్పుకు బలమైన పునాది అని చెప్పవచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, నందిగామ ఆర్‌డీవో అనిల్ కుమార్, స్థానిక అధికారులు, నేతలు పాల్గొన్నారు.

# దిశా సమావేశంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆదేశాలు, కీలక నిర్ణయాలు




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రూ. 500 కోట్ల మహిళా ఉపాధి రుణాలు: పీఎంఈజీపి (PMEGP) పథకం కింద జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో 100 మంది మహిళలకు గొర్రెలు, గేదెలు, నాటుకోళ్ల పెంపకం, పడవల తయారీ, ఓడరేవు ఆధారిత పరిశ్రమల స్థాపనకు రూ. 500 కోట్ల వరకు రుణాలు మంజూరు చేయాలి. ఇందుకోసం తొలి విడతగా 800 మంది లబ్ధిదారులను గుర్తించాలి. వీరికి మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించాలి.

ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ & ఔట్రీచ్: ఈ రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయడానికి GM-DIC, బ్యాంకర్లతో కలిపి ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలి. గ్రామాల్లో పెద్ద ఎత్తున ఔట్రీచ్ కార్యక్రమాలు నిర్వహించాలి.


మహిళా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం: పుట్టగొ డుగులు, ఆభర ణాల చేపలు, పీతల పెంపకంపై మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. డీఆర్‌డీఏ (DRDA) ద్వారా ఆర్థిక సహాయం అందించి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిది ద్దాలి.

ఎంపీ నిధుల కేటాయింపు: జిల్లాలో స్మశాన వాటికల అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయిస్తామని, అధికారులు వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. గ్రామాల్లో డొంక రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మండలానికి కనీసం రెండు చొప్పున సాంకేతిక పరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.దివ్యాంగుల సంక్షేమం: జిల్లాలోని దివ్యాంగుల వివరాలు సేకరించి, వారికి అవసరమైన సహాయక పరికరాల పంపిణీకి నిధులు సిద్ధంగా ఉన్నాయని, నివేదికలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తీర ప్రాంత తాగునీటి సమస్య: వేసవి దృష్ట్యా తీరప్రాంతాల్లో తాగునీటి సమ స్యలు రాకుండా చూడాలి. ప్రతి గ్రామంలో తాగునీటి పథకాలు సజావుగా పనిచేయాలి.రూ. 5,900 కోట్ల ప్రతిష్టాత్మక తాగునీటి ప్రాజెక్ట్: ప్రకాశం బ్యారేజ్ నుండి తాగునీటి ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ. 5,900 కోట్లతో DPR సిద్ధమైంది. ఇందులో కేంద్రం 50%, రాష్ట్రం 50% భరిస్తాయి. దీనిపై ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రిని కలవనున్నట్లు ఎంపీ తెలిపారు.

కౌలు రైతులకు రుణాల పంపిణీ: జిల్లాలో 60 వేల మంది కౌలు రైతులకు గాను 30 వేల మందికే సీసీఆర్‌సీ (CCRC) కార్డులు అందాయి. వారిలో కేవలం 10 వేల మందికే బ్యాంకులు రుణాలు ఇచ్చాయి. మిగిలిన అర్హులైన కౌలు రైతులందరికీ రుణాలు మంజూరు చేయాలని స్పష్టం చేశారు.

రహదారుల అభివృద్ధి: పామర్రు-చల్లపల్లి రహదారి, గుడివాడ-చల్లపల్లి-కొత్తపాలెం రహదారుల నిర్మాణ ప్రతిపాదనలు పంపాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 లేదా 3 రహదారుల నిర్మాణ పనులు చేపట్టాలి. బందరు ఓడరేవు కనెక్టివిటీ రోడ్డు పనులు, మచిలీపట్నం-విజయవాడ 6 లైన్ల జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలి. అమృత్ పథకం నిధులను మున్సిపాలిటీల్లో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు వాడాలి.

పశువులకు 'గోదార్' కార్డ్స్... పర్యావరణ పరిరక్షణే ధ్యేయం: కలెక్టర్ డీకే బాలాజీగేదెల రొటేషన్ నివారణకు గోదార్: మనుషులకు ఆధార్ కార్డు ఉన్నట్లుగానే, పశువులకు కూడా 'గోదార్' ఐడెంటిఫికేషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. దీనివల్ల ఒకే గేదెపై పదే పదే రుణాలు తీసుకునే (రొటేషన్) విధానానికి అడ్డుకట్ట పడుతుందన్నారు.మహిళలకు రూ.1 నుండి రూ.5 లక్షల రుణాలు: పీఎంఈజీపి కింద స్వయం ఉపాధి కోసం ముందుకొచ్చే మహిళలకు రూ. 1 లక్ష నుండి రూ. 5 లక్షల వరకు రుణాలు అందిస్తామన్నారు.ఫ్లెక్సీ బ్యానర్లపై నిషేధం: జిల్లాలో ఇకపై జరిగే ఏ ప్రభుత్వ అధికారిక సమావేశాల్లోనైనా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్/ఫ్లెక్సీ బ్యానర్లను పూర్తిగా నిషేధిస్తున్నట్లు, కేవలం గుడ్డ (క్లాత్) బ్యానర్లను మాత్రమే వాడాలని కలెక్టర్ ఆదేశించారు.



కౌలు రైతుల సమస్యలపై: భూయజమానులు కొందరు సీసీఆర్‌సీ కార్డులపై సంతకాలు పెట్టకపోవడం, కొందరు యజమానులే ముందే రుణాలు తీసు కోవడం వల్ల కౌలు రైతులకు రుణాలు అంద డంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ వివరించారు. నియోజకవర్గాల సమ స్యలపై ఎమ్మెల్యేల గళం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము: గుడివాడ ప్రాంతంలో ఇళ్లకు సరైన రహదారులు, మౌలిక వసతులు కల్పిం చాలి. వడ్లమన్నాడు మురికి కాలువ పూడికను వెంటనే తీయకపోతే పంట పొలాలు మునిగిపోతాయి. రద్దీగా ఉండే గుడివాడ-కంకిపాడు రహదారిని వెంటనే బాగు చేయాలి. గుడివాడ ఫ్లైఓవర్ పనులు, రూ. 34 కోట్ల రహదారి పనుల ను త్వరగా పూర్తి చేయాలి. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్: పెడన నియోజకవర్గానికి ట్రాక్టర్ల కేటా యింపు తక్కువగా ఉంది, కావలసిన రైతు లందరికీ ట్రాక్టర్లు మంజూరు చేయాలి. తుమ్మిడి వద్ద రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగి ప్రాణా లు పోతున్నాయి, అక్కడ తక్షణమే ప్రమాదాల నివారణ చర్యలు (బ్లాక్ స్పాట్ కరెక్షన్) చేపట్టాలి. హాజరైన అధికారులు:ఈ కీలక సమావేశంలో డీఆర్ఓ చంద్రశేఖర రావు, జెడ్పీ సీఈఓ జే. అరుణ, డ్వామా పీడీ శివప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, డీపీఓ ఎం. ధనలక్ష్మి, డీఎంఅండ్‌హెచ్ఓ యుగంధర్, ఎల్‌డీఎం రవీంద్రారెడ్డి, వివిధ శాఖల ఎస్ఈలు, జేడీలు, ఈడీలు మరియు బ్యాంకర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677

# జనగణన పురోగతిపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జనగణన పురోగతిపై శనివారం అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో జనగణన వివరాలు అత్యంత ప్రధానమైనదని, సరైన జనాభా వివరాలు లేకపోతే బడ్జెట్ నిధుల కేటాయింపులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. గణగణన



ప్రాముఖ్యత తెలియజేసి ప్రతీ ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు వివరాలు, తదితర వివరాలను అందించేలా ప్రజలకు అవగాహన కలిగించి, నూరుశాతం గణన జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్లగణనను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రగతి చూపించని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇండ్లగణన సమయంలో చాలా ఇళ్ళు తాళం వేసి ఉంటున్నాయని సమస్యను తెలియజేయగా వాటిపై కలెక్టర్ స్పందిస్తూ ఇళ్లకు తాళం వేసిన ఇళ్ళు, ఖాళీగా ఉన్న ఇళ్ల సంఖ్య 62 వేల వరకు ఉన్నాయని తహసీల్దార్లు తెలియజేస్తున్నారని, తాళం వేసిన ఇళ్ల యజమానులు ఫోన్ నెంబర్లు పక్కవారిని అడిగి ఫోన్ ద్వారా వారి వివరాలు నమోదు చేయాలనీ, శని, ఆదివారాలలో అందరూ ఇంటివద్ద అందుబాటులో ఉంటారని, ఈ రెండురోజుల్లో గణన పూర్తిచేయాలన్నారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో జనగణనలో ఎన్యూమరేటర్లు జాగ్రత్తగా గణన చేయాలన్నారు. ఎట్టిపరిస్థితులలోనూ జనగణన ప్రక్రియను వెంటనే పూర్తిచేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, డిపిఓ అనురాధ, ఆర్డీఓ లు కిషోర్, రమణ, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు పాల్గొన్నారు.

# వేసవి అవసరాల దృష్ట్యా విద్యుత్ నిరంతరం అందించేందుకు కృషి

**ఎస్ఈ, పి. సాల్మన్ రాజు**

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

వేసవి కాలంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో అవసరమైన చోట్ల అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం, లోడ్ బ్యాలెన్సింగ్ చర్యలు చేపట్టడం జరుగుచున్నదని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు ఆపరేషన్ సర్కిల్ సూపెరింటెండెంట్ ఇంజనీర్ పి . సాల్మన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.. వినియోగదారులకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు శాఖ నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి 100 కే వీఏ ట్రాన్స్ ఫార్మర్స్ 6 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జంగారెడ్డిగూడెం గత రెండు రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు మరియు పెరిగిన విద్యుత్ వినియోగం కారణంగా పలు ప్రాంతాలలో ట్రాన్స్ఫార్మర్లు అధిక లోడ్కు గురై దెబ్బతినడం జరిగినదని, దీనివల్ల కొన్ని ప్రాంతాలలో తాత్కాలికంగా విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినదని, . సమస్యలను అత్యవసరంగా పరిగణించి విద్యుత్ శాఖ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారన్నారు. జంగారెడ్డిగూడెంలో ఆర్టీసీ బస్టాండ్, ప్రధాన పోస్టాఫీస్ పేరంపేట రోడ్ ప్రాంతం,



సుబ్బంపేట ఎంపీపీ పాఠశాల రోడ్ ప్రాంతం: పరిధులలో 100 కెవిఎ ట్రాన్స్ఫార్మర్లై, ఎస్ ఎస్-37 / 160 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ లపై అధిక లోడ్ నమోదుకావడంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినదని, 100 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్ స్థానంలో 160 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి, సమీపంలోని మరో ట్రాన్స్ఫార్మర్కు మళ్లించి సరఫరా పునరుద్ధరించబడినదన్నారు. ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే తనకు గానీ (9440812702), ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జంగారెడ్డిగూడెం (9491049797) కు గాని, అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జంగారెడ్డిగూడెం (9440812722) కి గాని, లేదా విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912 కి గాని తెలియచేసినచో వెంటనే సమస్యను పరిష్కరించ బడునని ఎస్ఈ సాల్మన్ రాజు తెలియజేసారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా సీడ్ కిట్ల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి-పెదవేగి.

పెదవేగి మండలం అంకన్నగూడెం గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతు కళా చంద్ర రావు ఫీల్డ్లో పీఎండిఎస్ (నవధాన్యాలు) సీడ్ కిట్ల తయారీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విడతగా 100 పిఎండిఎస్ కిట్లు సిద్ధం చేయగా ప్రతి కిట్లో 22 నుండి 25 రకాలు విత్తనాలు, మొత్తం సుమారు 15 కిలోలు బరువుతో రైతులకు అందుబాటులో ఉంచ రైతులకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజరు బి.వెంకటేష్ హాజరై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజరు



బి.వెంకటేష్ మాట్లాడుతూ నవధాన్యాలు విత్తనం వల్ల రైతులకు అనేక విధాలు లాభాలు చేకూరుతాయని తెలిపారు. నవధాన్యాలు పంటలు వేసుకోవడం ద్వారా నేలఎర్రదనాన్ని తగ్గించి, సంవత్సరం పొడవునా భూమి పచ్చగా కప్పబడి ఉంటుంది. దీంతో కలుపు మొక్కలు నియంత్రణ జరుగుతుంది. అలాగే నేలలో సేంద్రియ కార్బన్ శాతం పెరిగి, భూసారం మెరుగు పడుతుందని వివరించారు. భూమి గుబ్బలా మారి నీటినిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు ఎండల సమయంలో పంటకు తట్టుకునే శక్తి పెరుగుతుందిని అన్నారు. నవధాన్యాలు పంటలు పురుగులు, తెగుళ్లను తగ్గించడంలో ఎంతో ఉపయోగపడతాయి. నేలలో సూక్ష్మజీవులు కార్యకలాపాలు, వానపాములు సంఖ్య పెరిగి జీవవైవిధ్యం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వేర్ల వ్యవస్థ బలపడటంతో లోతైన కండరాలు కాపాడబడి, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంట నిలబడే శక్తి పెరుగుతుందని అన్నారు. అలాగే పంట దిగుబడులు, నాణ్యత పోషక విలువలు పెరిగి రైతుకు అధిక ఆదాయం లభిస్తుందని, నవధాన్యాలు పంటలు పశువులకు పోషక విలువలతో కూడిన పచ్చిమేతగా ఉపయోగ పడటంతో పాటు ఉత్పత్తి మరియు నాణ్యత కూడా మెరుగుపడుతుందని అన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు అవసరం తగ్గి ప్రకృతి వ్యవసాయం మరింత బలోపేతం అవుతుంది అని డీపీఎం బి.వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, మరియు ఏపీ సీ ఎన్ ఎఫ్ కేడరు, స్థానిక ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు మండవ ఫౌండేషన్ ఆర్థిక తోడ్పాటు



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి-4 కార్యక్రమంలో భాగంగా నూజివీడు విత్తన సంస్థ, మండవ ఫౌండేషన్ అధినేత డాక్టర్ మండవ ప్రభాకర్ రావు ఆగిరిపల్లి మండలంతో పాటు తన స్వగ్రామమైన తుక్కులూరు గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి పేద కుటుంబాల్లో ఎవరైనా మృతి చెందినట్లయితే అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల మృతి చెందిన పల్లి పాము సుందర్రావు, గుడ్డియేటి పాప కుటుంబాలకు శనివారం మండవ ఫౌండేషన్ ప్రతినిధి మండవ వెంకటేశ్వరరావు ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు డాక్టర్ మండవ ప్రభాకర్ రావు, ఆశాప్రియ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పంట కాలువ పనులను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలి

- గోదావరి డెల్టాకు మే 31 నుంచే నీరు...
- చివరి ఎకరం వరకు సాగునీరు లక్ష్యం-మంత్రి నిమ్మల

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పంట కాలువలపై కోట్లాది రూపాయితో జరుగుతున్న పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలతో నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జలవనూర్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం జిల్లాలో సాగునీటి పరిస్థితులపై ఇరిగేషన్ అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఓఅండ్ఎం (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలిస్తూ, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మొత్తం 492 పనులకు రూ. 27.34 కోట్లు మంజూరు కాగా, ప్రస్తుతం 241 పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. కాలువల్లో పూడికతీత, అత్యవసర మరమ్మత్తులు, తూడు మరియు గుర్రపుడెక్క



తొలగింపు పనులను వెంటనే పూర్తి చేసి, చివరి ఎకరం వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. గోదావరి డెల్టాకు ఈ నెల 31 నుంచే సాగునీరు విడుదల చేయనున్నట్లు ప్రకటించిన మంత్రి, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో కాలువల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి విమర్శించారు. సకాలంలో సాగునీరు అందక గోదావరి డెల్టా రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గోదావరి డెల్టా ఆధునీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, రూ.14 కోట్లతో లైడార్ సర్వే నిర్వహించి డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆధునీకరణ పనులను త్వరలో ప్రారంభించి, 2028 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. సమావేశంలో ఎస్ఇ దేవ ప్రకాష్, ఈ ఈ రమేష్ , డి ఈ ఈ లు వెంకటనారాయణ, ధర్మజ్యోతి, ఏఈలు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులు పరిశీలన**

పాలకొల్లు పట్టణంలో కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. 27వ వార్డులో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, ఎన్టీఆర్ కళాక్షేత్రం, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సుందరీకరణ పనులను పరిశీలించి అధికారులు ఏజెన్సీలకు పలు సూచనలు ఇచ్చారు.

## రానున్న వారం రోజుల్లో

# తీవ్ర ఉక్కపోత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రామచంద్రపురం ఆర్డీవో సరళావతి.**

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రాబోయే వారం రోజుల పాటు డివిజన్ పరిధిలో ఉష్ణోగ్రతలు మరియు ఉక్కపోత తీవ్రత అధికంగా నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ. సరళవతి సూచించారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన ప్రత్యేక హీట్‌వేవ్ బులెటిన్ ప్రకారం డా. బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లాతో పాటు రాష్ట్రంలోని తీర ప్రాంత జిల్లాల్లో ఉక్కపోత తీవ్రత గణనీయంగా పెరిగే అవకాశముందని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దాహం వేయకపోయినా తరచూ తగినంత నీరు త్రాగాలని, శరీరంలో లవణాల సమతుల్యత కోసం మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ వంటి ద్రవాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా టోపీ ఉపయోగించడం, తడి గుడ్డతో తలను కప్పుకోవడం మంచిదన్నారు. అలాగే గాలి సులభంగా తగిలే పలుచని, లేత రంగు పత్తి దుస్తులు ధరించడం ఉత్తమమన్నారు. కార్మికులు, రైతులు వంటి బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారు ఎండ తీవ్రత అధికంగా ఉండే సమయాల్లో పనుల వేగాన్ని తగ్గించుకోవాలని, మధ్య మధ్యలో నీడ ప్రాంతాల్లో విశ్రాంతి తీసుకుంటూ పనులు



నిర్వహించాలని సూచించారు. తీవ్రమైన తలనొప్పి, నీరసం, తల తిరగడం, వాంతులు, స్పృహ తప్పడం వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటించి, ఎండల బారిన పడకుండా సురక్షితంగా ఉండాలని సరళవతి కోరారు.

## వేగం వద్దు.. ప్రాణం ముద్దు



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముసునూరు ఎస్సై ఎం. చిరంజీవి తన సిబ్బందితో కలిసి శుక్రవారం ముసునూరులో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహనదారులకు రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రాణాపాయానికి దారితీస్తుందని సూచిస్తూ "వేగం వద్దు.. ప్రాణం ముద్దు" నినాదాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## పాలకొల్లు లో బడి పిలుస్తోంది కార్యక్రమం

-పాల్గొన్న డి ఈ ఓ నారాయణ




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

"బడి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ ఆధ్వర్యంలో పాలకొల్లు బీఆర్ఎంవీ హైస్కూల్ ప్రాంతంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదిమంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు అంగీకార పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న ఆధునిక సౌకర్యాలు, పీఎం శ్రీ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న వసతులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల అర్హతలు, బోధనా నైపుణ్యాలు మరియు విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలియజేస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు పాలకొల్లు-1 శ్రీ వీరస్వామి , పాలకొల్లు-2 శ్రీ శర్మ , క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, పాలకొల్లు మున్సిపల్ మండల ఉపాధ్యాయులు, సీఆర్పీలు, పీడీలు పాల్గొన్నారు.

## గడ్డి నివారణ మందు పై 60 రోజులపాటు నిషేధం

-ఏ ఓ డి ముత్యాలరావు

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట



కామవరపుకోట మండలం పరిధిలో వరి, మొక్కజొన్న, వేరుశనగ వంటి వ్యవసాయ పంటలు మరియు ఉద్యానవన పంటలతోపాటు ఖాళీ ప్రదేశాలలో కూడా కలుపు నివారణ చేయుటకు ఉపయోగించే పారక్వాట్ డైక్లోరైడ్ 24% ఎస్ ఎల్ అమ్మకాలు, నిల్వలు మరియు వినియోగంపై సెక్షన్ 3 పురుగుమందుల చట్టం 1968 ప్రకారం కామవరపుకోట మండలంలో 60 రోజులపాటు తాత్కాలిక నిషేధం విధించడం జరుగుతుందని ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని, ప్రజారోగ్యానికి తీవ్రమప్పుగా తయారైన ఈ మందును అన్ని రూపాల్లో నిషేధిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు తెలియజేశారు. రిటైల్ డీలర్లు మరియు వినియోగదారులంతా ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. ఈ మందు అత్యంత ప్రమాదకరమైన గడ్డి సంహారని గ్రామీణ, వ్యవసాయదారిత ప్రాంతాలలో దీన్ని వినియోగం వలన మరణాల రేటు కూడా ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. కాబట్టి రిటైల్ డీలర్లు మరియు వినియోగదారులంతా ఈ కలుపు మందును వినియోగించకూడదని, దీన్ని అతిక్రమించిన రిటైల్ డీలర్స్ పై చట్టపరమైన తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## పద్మ అవార్డులు నామినేషన్స్ కొరకు నామినేషన్లు స్వీకరణ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

భారత ప్రభుత్వ అత్యున్నత పురస్కారమైన "పద్మ" అవార్డును 2027 సంవత్సరము రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకటించుటకు పద్మ విభూషణ్, పద్మ భూషణ్ మరియు పద్మశ్రీ కొరకు నామినేషన్స్ ఆహ్వానిస్తున్నట్లు సెట్ వెల్ సిఇఓ కె.ఎస్. ప్రభాకరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు అవార్డులను పొందగోరు వారు ఈ క్రింద పేర్కొన్న రంగాలలో (అంశాలలో) పాల్గొనుట మరియు సేవలు చేసి ఉండవలెనని, కళలు, సాహిత్యము మరియు విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్ మరియు ఇంజనీరింగ్, ప్రజా సంబంధాలు, సివిల్ సర్వీసస్, వ్యాపారము మరియు పరిశ్రమలు మొదలగు వాటిలో అవార్డులకు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. పైన పేర్కొన్న రంగాలలో ఉత్తమ సేవ కనబరచిన వారు వారి యొక్క ధరఖాస్తును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురస్కారాల వెబ్ సైట్లో (800 పదములకు మించకుండా) 31-05-2026 తేదీలోగా నమోదు చేసుకోనవలసినదిగాను, తదుపరి పద్మ అవార్డులకు ఎంపికకు సంబంధించిన ఇతర వివరములకు భారత ప్రభుత్వ శాంతి భద్రతల మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ నందు లభ్యమగునని తెలిపారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసిన అభ్యర్దులు తమ ప్రతిపాదనలను ఒక ప్రతి హార్డ్ కాఫీ ఈ కార్యాలయమునకు మరియు సాఫ్ట్ కాఫీ మెయిల్ కు పంపవలసినదిగా తెలియపరిచారు.

## భీమేశ్వర స్వామి సేవలో చైర్‌పర్సన్ లంకా దినకర్



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 20 పాయింట్స్ ప్రోగ్రాం చైర్ పర్సన్ లంక దినకర్ ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి , మాణిక్యంబా అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆయనకి పూర్ణకుంభంతో అర్చకులు, ఆలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి ఉన్నారు.

## శ్రీ వృషభాచలేశ్వర స్వామివారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ ఉప కమిషనర్

ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై అధికారులకు సూచనలు

ప్రజాభూమి ప్రతినిధి-వేంపల్లె



వేంపల్లెలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామివారిని కర్నూలు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ పట్టెం గురుప్రసాద్ శనివారం సతీసమేతంగా దర్శించుకున్నారు. పాపాఘ్ని నది ఒడ్డున ఎద్దులకొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఆయనకు ఆల య ఈఓ సుభాష్, చైర్మన్ పీవీ రమణ లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చరిత్రను ఉప కమిషనర్‌కు వివరించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో సమీక్షించిన గురుప్రసాద్ పలు సూచనలు జారీ చేశారు.

# ప్రజాభూమి

జనరల్ 14

ఆదివారం 24, మే 2026


## ఎస్ఎస్సి అడ్వాన్స్ ప్రామెంటరీ పరీక్షలకు 144 సెక్షన్ అమలు.

### రామచంద్రపురం ఆర్డిఓ సరళవతి.

ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం.



రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎస్ఎస్సి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు 25.05.2026 నుండి 04.06.2026 వరకు (రెగ్యులర్ స్ట్రీమ్) ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించబడనున్నట్లు రామచంద్రపురం ఆర్డీవో ఎ.సరళవతి పేర్కొన్నారు .అదేవిధంగా, 25.05.2026 నుండి 01.06.2026 వరకు ఓపెన్ స్కూల్ స్ట్రీమ్ మరియు ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు కూడా నిర్వహించ బడనున్నట్లు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వారి ఆదేశాల మేరకు పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసి తగిన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 163 (పూర్వపు సెక్షన్ 144) అమలులో ఉంచినట్లు వెల్లడించారు.పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్, త్రాగునీటి సదుపాయాలను మున్సిపల్ కమిషనర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఈపీడీసీఎల్ అధికారులు పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు నిరంతరాయంగా పనిచేసే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.వైద్య శాఖ ద్వారా పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ స్టాఫ్‌ను నియమించి, ఫస్ట్ ఎయిడ్ కిట్లు మరియు ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించినట్లు తెలిపారు.రామచంద్రపురం మండల పరిధిలో మున్సిపల్ హై స్కూల్, పిల్లావారి స్ట్రీట్ నందు ఇంటర్మీడియట్ ఏపీఓఎస్ఎస్ పరీక్షలు నిర్వహించబడుతునున్నాయని. ఎస్ కే పి జి గవర్నమెంట్ హై స్కూల్ నందు పదవ తరగతి ఏపీఓఎస్ఎస్ పరీక్షలు మరియు పదవ తరగతి రెగ్యులర్ స్ట్రీమ్ పరీక్షలు నిర్వహించబడనున్నట్లు సరళవతి తెలిపారు.విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు ,ప్రజలు పరీక్షల నిర్వహణకు సహకరించాలని ఈసందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## బాక్సాఫీస్ వద్ద మరోసారి 'పంజా' విసరనున్న పవర్ స్టార్!

### మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా 'పంజా' రీ-రిలీజ్ పోస్టర్ ఆవిష్కరణ!

### సెప్టెంబర్ 2న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రీ రిలీజ్ కు సన్నాహాలు

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం



తెలుగు సినీ చరిత్రలో వన్ ఆఫ్ ది మోస్ట్ స్టైలిష్ అండ్ కల్ట్ క్లాసిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'పంజా' మరోసారి థియేటర్లలో రచ్చ లేపేందు కు సిద్ధమవుతోంది. జనసేన అధినేత, ఆంధ్రప్రదే శ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 2న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున రీ-రిలీజ్ చేసేందుకు సన్నాహాలు ముమ్మరమయ్యా యి.ఈ నేపథ్యంలో, రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ చేతుల మీదుగా 'పంజా' రీ-రిలీజ్ స్పెషల్ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 2న పవర్ స్టార్ ప్రభంజనం థియేటర్లలో మరోసారి పునరావృతం కాబోతోందని, అభిమానుల కోరిక మేరకు రీ-రిలీజ్ అవుతున్న ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు.తమిళ అగ్ర దర్శకుడు విష్ణువర్ధన్ మేకింగ్, పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ లేని అల్ట్రా స్టైలిష్ లుక్, యువన్ శంకర్ రాజా అందించిన మ్యాజికల్ అండ్ మైండ్ బ్లోయింగ్ మ్యూజిక్ 'పంజా' చిత్రాన్ని ఒక ట్రెండ్ సెట్టర్‌గా నిలబెట్టాయి. 'సంఘమిత్ర ఆర్ట్స్', 'ఆర్కా మీడియా వర్క్స్' పతాకాలపై నీలిమ తిరుమలశెట్టి, నగేష్ ముంతల, శోభు యార్లగడ్డ, దేవినేని ప్రసాద్ సంయుక్తంగా నిర్మించిన ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాలో సారా జేన్ డియాస్, అంజలి లవానియా, జాకీ ష్రోఫ్, అడవి శేష్, ఆలీ తదితరులు కీలక పాత్రలు పోషించారు.తమ ప్రియతమ నాయకుడు, డెలిగేట్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బర్త్‌డే వేడుకలను థియేటర్లలో పూనకాలతో జరుపుకునేందుకు అభిమానులు థియేట్రికల్ రైట్స్ సొంతం చేసుకుని మరీ ఈ రీ-రిలీజ్‌ను ప్లాన్ చేశారు. ఇప్పటి నుంచే ఏపీ వ్యాప్తంగా భారీ కటౌట్లు, థియేటర్ల డెకరేషన్స్ కోసం పక్కా స్కెచ్‌తో ముందుకు వెళ్తున్నారు. సెప్టెంబర్ 2న థియేటర్లన్నీ పవర్ స్టార్ నామస్మరణతో మార్మోగడం ఖాయం!

## ఈదురుగాలులతో నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

### ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి-పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలంలో పలు గ్రామాలలో గురువారం రాత్రి వీచిన గాలివానకు అరటి చెట్లు నేలకొరిగాయి. క్షేత్రస్థాయిలో నష్టపోయిన అరటిపంటను కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి శనివారం పరిశీలిం చారు. దాదాపు 2000 ఎకరాలలో అరటి పంట నష్టపోయినట్లు రైతులు ఎంపీ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరటి రైతులకు దెబ్బ మీద దెబ్బ పడుతుందని, ప్రభుత్వ వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించే ఆదుకోవాలని అన్నారు. ఈరోజు ఉన్న అరటి పంట ధరను చూసుకుంటే టన్ను 20 వేల రూపాయలుగా ఉంది అంటే రైతులకు దాదాపు ఎకరాకు ఐదు లక్షల నుండి ఆరు లక్షల రూపాయ లు నష్టపోయారని ఆయన అన్నారు. వెదర్ బెస్ట్ స్టేషన్లో గత ఏడాది పని చేయట్లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. వెదర్ బేస్డ్ స్టేషన్లో పనిచేయకపోవడం వలన రైతులు నష్టపోతున్నార ని వెంటనే క్షేత్రస్థాయిలో నేలకొరిగిన అరటిపంటను పరిగణలోకి తీసుకొని రైతులకు నష్టాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వెదర్ స్టేషన్లో గాలి వేగం రికార్డు కాకపోవడం పంటల బీమా సంస్థలు మాత్రం గాలి వేగాన్ని పరిగణలోకి తీసుకుంటున్నా యి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అరటి రైతులను ఆదుకొని ఇన్పుట్ సబ్సిడీని అందించాల న్నారు. ఇప్పటికే రైతులు అప్పుల ఊబిలో మునిగి పోయారన్నారు. పకృతి రైతులపై చరబట్టిందని ఇది రెండోసారి రైతులను దెబ్బతీయడం జరిగింద న్నారు. గతంలో కూడా దెబ్బతిన్న అరటి రైతులకు ఇంతవరకు నష్టపరిహారం అందలేదన్నారు. ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని వెంటనే నష్టపరిహారాన్ని అందించాలన్నారు. అధికారులు కూడా పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలన్నారు.

## "ప్రస్తుత కార్పొరేటర్‌కు షాక్... 'రాబోయే కార్పొరేటర్' పెత్తనంతో డ్రైనేజ్ పక్కన బోరు!"

### "గెలుపు కలల్లో తేలుతున్న నాయకుల హడావిడి మంత్రి పాలెం కాలనీలో ప్రజల దాహంపై రాజకీయాలా?"

ప్రజాభూమి ప్రతినిధి-అనకాపల్లి



పరవాడ మండలం, 85వ వార్డు మంత్రి పాలెం కాలనీలో పబ్లిక్ హ్యాండిల్ బోరు వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ఇప్పటికే నీటి సౌకర్యం ఉన్న ప్రాంతంలోనే మరో బోరు ఏర్పాటు చేయడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ వ్యవహారంలో ప్రస్తుత కార్పొరేటర్‌ను పూర్తిగా పక్కన పెట్టి, రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేయాలని ఊహల్లో తేలుతున్న కొందరు నాయకులు పెత్తనం చేస్తున్నారని చెబుతున్నారు. "ఇంకా ఎన్నికలు కూడా రాకముందే గెలిచినట్టుగా వ్యవహరిస్తూ కాలనీలో నిర్ణయాలు తీసుకుంటున్నారు" అంటూ ప్రజలు మండిపడుతున్నారు.అంతేకాకుండా, ఈ పనులు మొత్తం పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పేరు చెప్పుకుంటూ జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేకు ఈ విషయం తెలియజేయాలని ప్రజలు ప్రయత్నించినప్పటికీ, పీఏ ద్వారా సమాచారం ఇవ్వాలనుకుంటే "మాకేం సంబంధం లేదు" అన్నట్టుగా స్పందిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ అదే సమయంలో ఎమ్మెల్యే పేరు చెప్పి ఇక్కడ రాజకీయాలు నడుస్తున్నాయని అంటున్నారు."ఎమ్మెల్యే రైట్ హ్యాండ్" అంటూ ఒక వ్యక్తి కాలనీలో తిరుగుతూ ప్రజాభిప్రాయం లేకుండా పనులు నడిపిస్తున్నాడని కూడా ఆరోపిస్తున్నారు.ఇప్పటికే పార్కులు, ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని వదిలేసి డ్రైనేజ్ కాలువ పక్కనే బోరు ఏర్పాటు చేయడంపై ప్రజలు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజ్ సమీపంలో బోరు వేయడం వల్ల భవిష్యత్తులో నీటి కాలుష్య ప్రమాదం ఉంటుందని, వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారవచ్చని చెబుతున్నారు.స్థానికుల ప్రకారం, బోరు వేసిన ప్రాంతంలో ఇప్పటికే కొళాయిల ద్వారా ఫుల్‌గా నీరు వస్తోందని, ఒకవేళ కొళాయిల ద్వారా నీరు రాకపోయినా వాటర్ ట్యాంకర్ కూడా అదే ప్రాంతానికే వస్తుందని చెబుతున్నారు. కానీ కొండపై నివసించే ప్రజలకు మాత్రం కొళాయిలు వదిలిన గంట తర్వాత మాత్రమే నీరు వస్తోందని, అప్పటికే కింద ప్రాంతాల్లో నీటిని అధికంగా వాడి వృథా చేస్తున్నారని వాపోతున్నారు."నీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలను వదిలేసి, ఇప్పటికే నీరు ఉన్న ప్రాంతంలో ప్రభుత్వ డబ్బులతో మరో బోరు ఎందుకు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.సాధారణంగా పబ్లిక్ బోరు ఏర్పాటు చేయాలంటే భూగర్భ జలాల సర్వే, నీటి నాణ్యత పరీక్షలు, ప్రజాభిప్రాయం, స్థల ఎంపికలో పారదర్శకత వంటి అంశాలు తప్పనిసరిగా పరిశీలించాలని స్థానికులు గుర్తు చేస్తున్నారు. అయితే ఈ బోరు విషయంలో అలాంటి ప్రక్రియలు జరిగాయా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి, సర్వే నివేదికలు, అనుమతులు, పనుల వివరాలు ప్రజలకు వెల్లడించాలని మంత్రి పాలెం కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## హిందూపురం మున్సిపాలిటీలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్"

### -పరిగి బస్టాండ్, కొత్త మార్కెట్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధిహిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" లక్ష్య సాధనలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని శనివారం హిందూపురం మున్సిపాలిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్రబాబు, వీరయ్య, బాలాజీ లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి పరిగి బస్టాండ్‌తో పాటు కొత్త కూరగాయల మార్కెట్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించి ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. మున్సిపల్ సిబ్బంది విస్తృతంగా శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహించి మార్కెట్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం ద్వారా ప్రతి పట్టణం, ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగానే శనివారం "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమానికి ప్రభుత్వం పిలుపునిచ్చిందన్నారు.

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.అలాగే మార్కెట్‌లోని వ్యాపారస్తులకు తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు అనే నాలుగు రకాల వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి చెత్త వాహనాలకు అందించాలని సూచించారు. పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు, పురపాలక సంఘ అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, పర్యావరణ ఇంజినీర్లు, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అది రాజకీయ పార్టీ కాదు... ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఫోరం మాత్రమే

### కొత్త పార్టీ ప్రచారంపై క్లారిటీ ఇచ్చిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు

ప్రజా భూమి ప్రతినిధి-అమరావతి

టీడీపీ నేత, ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు తన కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నారనే ప్రచారాన్ని పూర్తిగా ఖండించారు. గత రెండు మూడు రోజులుగా సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో జరుగుతున్న ప్రచారంపై స్పందిస్తూ ఆయన స్పష్టత ఇచ్చారు. తాను రాజకీయ పార్టీ పెట్టబోతున్నానంటూ కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని రఘురామకృష్ణంరాజు మండిపడ్డారు. ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు మాత్రమే 'తెలుగువీర లేవరా' పేరుతో ఒక ఫోరం ఏర్పాటు చేశామని తెలిపారు. కొంతమంది న్యాయవాదులతో కలిసి ఈ ఫోరమ్‌ను ప్రారంభించామని చెప్పారు. ప్రత్యేకంగా తప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి న్యాయ సలహాలు, మార్గదర్శకత్వం అందించడమే ఈ ఫోరమ్ ముఖ్య ఉద్దేశమన్నారు. తాను ఎదుర్కొన్న అనుభవాల దృష్ట్యా ఇతరులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అల్లూరి సీతా రామ రాజు స్ఫూర్తితోనే 'తెలుగువీర లేవరా' అనే పేరును ఎంపిక చేశామని చెప్పారు. ఇది కేవలం సామాజిక, న్యాయ సేవల కోసం పనిచేసే ఫోరమ్ మాత్రమేనని, దీనికి రాజకీయ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.ఒక సొసైటీ లేదా ఫోరమ్ ఏర్పాటు చేస్తే వెంటనే పార్టీ పెడుతున్నారని ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. కొందరు కావాలనే వాస్తవాలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ప్రస్తుతం టీడీపీలో చాలా సంతోషంగా ఉన్నానని రఘురామకృష్ణంరాజు తెలిపారు.



ముఖ్యమంత్రి తో పాటు పార్టీ నాయకత్వంతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పారు. పార్టీలో తనకు పూర్తి గౌరవం లభిస్తోందన్నారు. కొత్త పార్టీ పేరు నమోదు చేశారంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రచారానికి చెక్ పెట్టేందుకే తాను వీడియో విడుదల చేసి వివరణ ఇచ్చినట్లు తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత లక్ష్యంగా వినూత్న పారిశుద్ధ్య కార్యక్రమం

- వినూత్న పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి
- 50 ట్రాక్టర్ల చెత్త తొలగింపు
- పారిశుద్ధ్య సిబ్బందికి కన్వీనర్ ఆధ్వర్యంలో భోజనాల ఏర్పాటు



ప్రజా భూమి ప్రతినిధి-వేంపల్లె

ప్లాస్టిక్ రహిత వేంపల్లె లక్ష్యంగా వినూత్న పారిశుద్ధ్య కార్యక్రమాన్ని వేంపల్లె గ్రామపంచాయతీలో ప్రారంభించారు. గుజరాత్ రాష్ట్రంలో అమలవుతున్న పారిశుద్ధ్య విధానాన్ని ఆదర్శంగా తీసుకుని పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లెలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. పగటిపూట ట్రాఫిక్, జనసంచారం వల్ల పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలగకుండా జిల్లాలోని వివిధ పంచాయతీల నుంచి సుమారు 200 మంది పారిశుద్ధ్య కార్మికులను వేంపల్లెకు రప్పించి రాత్రి వేళల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. కార్మికులకు టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులు, డీపీఓ, ఇతర అధికారుల పర్యవేక్షణలో కార్మికులకు వార్డుల వారీగా పనులు కేటాయించారు. శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు గ్రామమంతా తిరిగి చెత్తను సేకరించి 50 ట్రాక్టర్ల చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వేంపల్లెలో చెత్త లేకుండా చేసి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి ప్రజలకు రోగాలు రాకుండా చూడటమే లక్ష్యమని తెలిపారు. జిల్లా కలెక్టర్ మద్దతుతో చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైతే భవిష్యత్తులో ఇతర గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో కూడా అమలు చేసే అవకాశముందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం పారిశుద్ధ్య నిర్వహణకు ప్రధాన ఆటంకంగా మారిందని, దీనిపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల పశువులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భావితరాల భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. రాత్రి వేళల్లో సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేసిన కన్వీనర్ రామమునిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రానున్న వారం రోజుల పాటు కాకినాడ జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి -కాకినాడ



మే 26 వ తేదీ వరకూ కాకినాడ జిల్లా వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు వేసవి ఎండలు, వడగాడ్పుల నుండి రక్షణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లా ప్రజలను శనివారం ప్రకటన లో కోరారు.జిల్లాలోని దాదాపు అన్ని మండలాల్లో వచ్చే వారం రోజులపాటు 41డి సెంటీగ్రేడ్ మించి ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిందని ఆయన తెలిపారు. కావున అధిక ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల దుష్ప్రభాల నుండి రక్షణకు ప్రజలు అప్రమత్తతో జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. వేడి గాడ్పులు వీచే అవకాశం దృష్ట్యా వడదెబ్బ నుండి రక్షణ పొందేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేళల్లో సాధ్యమైనంత వరకూ ఆరు బయట సంచరించ వద్దని, బయటకి వెళ్లవలసినపుడు వదులుగా ఉండే తేలికపాటి, లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలని, అలాగే టోపీలు, తలపాగలు, చలువ కళ్లజోళ్లు, గొడుగులు వాడాలని సూచించారు. డిహైడ్రేషన్ కు గురికాకుండా నీరు, పండ్ల రసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. వాంతులు, విపరీతమైన అలసట, కండరాల తిమ్మిరి, అధిక హృదయ స్పందన రేటు, ముదురు రంగులో మూత్రం రావడం వంటివడదెబ్బ సూచనలు కలిగితే వెంటనే నీడలో లేదా చల్లటి ప్రదేశంలో పడుకోవాలని, తడి గుడ్డతో శరీరాన్ని తుడుస్తూ, చల్లని నీరు లేదా ఓ.ఆర్.ఎస్ (ఓ ఆర్ ఎస్ ) తాగించాలని, పరిస్థితి విషమిస్తే వెంటనే సమీప ఆసుపత్రికి తరలిచి వైద్యులను సంప్రదించాలని తెలిపారు